గౌతమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక
రిపోర్టర్స్ కావలెను.
GAUTHAM NEWS
9441735522
9849440951
అనతి కాలంలోనే విశేష ప్రజాదరణ పొందుతున్న గౌతమ్ న్యూస్ తెలుగు దినపత్రికకు మరియు Gtv లో పని చేయుటకు స్టాఫ్ రిపోర్టర్లు ,ఆర్ సి ఇంఛార్జీలు, మండల విలేకరులు కావలెను.

# గౌతమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక

ప్రతి క్షణం ప్రజల కోసం...
24 X 7
GAUTHAM NEWS
Voice of Truth...
GAUTHAM NEWS TV

హైదరాబాద్ సంపుటి : 01 సంచిక : 98, ఎడిటర్,భీముడు నాయక్ పేజీలు : 12, వెల రూ. 1 శుక్రవారం - 10 - మే - 2024
PUBLISHED FROM HYDERABAD, CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


2

## ప్రపంచ యుద్ధం జరగబోనివ్వం: పుతిన్

మాస్కో: ప్రపంచ యుద్ధాన్ని నివారించేందుకు రష్యా అన్ని ప్రయత్నాలు చేస్తుందని అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ అన్నారు. విక్టరీ డే మిలిటరీ పరేడ్‌లో పాల్గొన్న ఆయన దేశాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. తమ దేశం ఎటువంటి బెదిరింపులను సహించబోదన్నారు. రష్యా మిలిటరీ అన్ని వేళలా అప్రమత్తంగా ఉంటుందని, దేశ సార్వభౌమత్వాన్ని కాపాడేందుకు రెఢీగా ఉన్నట్లు పుతిన్ పేర్కొన్నారు. రెండో ప్రపంచ యుద్ధ జ్ఞాపకాలను పశ్చిమ దేశాలు మరిచిపోవాలనుకుంటున్నాయని, కానీ మాస్కో, లెనిన్‌గ్రాండ్ వద్ద జరిగిన యుద్ధాలతో ఎదురైన నష్టాన్ని ఎవరూ మరిచిపోలేరన్నారు.


2

## మద్యం పాలసీ కేసు.. కేజ్రీవాల్‌పై తొలి ఛార్జ్‌షీట్ దాఖలు చేయనున్న ఈడీ

ఢిల్లీ: ఢిల్లీ మద్యం పాలసీకి సంబంధించి మనీలాండరింగ్ కేసులో అరెస్టై తీహార్ జైల్లో ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ పై ఛార్జ్‌షీట్ దాఖలు చేసేందుకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు సిద్ధమయ్యారు. ఈ మేరకు కేజ్రీవాల్‌పై తొలి ఛార్జ్‌షీట్ రూపొందిస్తున్నట్లు సంబంధిత వర్గాలు గురువారం వెల్లడించాయి.

## అమిత్ షా నన్ను భయపెట్టాలనుకుంటున్నారు


2

- అమిత్ షా తనను బెదిరించాలని చూస్తున్నారు
- బీజేపీ నేతలు ఈడీ, సీబీఐ వలె ఢిల్లీ పోలీసులను ఉపయోగించుకుంటున్నారు
- వారు చేయాలనుకున్నది చేయవచ్చు... కోర్టులు ఉన్నాయి

# పంద్రాగస్ట్ లోగా రుణమాఫీ చేస్తాం

- కులగణన చేస్తాం... పేదల లిస్ట్ తీసి ఒక్కో మహిళ ఖాతాలో రూ.1 లక్ష జమ చేస్తాం
- కులగణన చేస్తే ఎవరు ఎంతమందో తేలుతుంది
- దేశంలోని పేదలందరి జాబితాను తయారు చేస్తాం
- రాజ్యాంగం వల్లే పేదలకు హక్కులు దక్కాయి



హైదరాబాద్: దేశంలో కులగణన చేస్తే ఎవరు ఎంతమంది ఉన్నారో తేలుతుందని... ఆ తర్వాత పేదలను ఎంపిక చేసి ఒక్కో కుటుంబం నుంచి ఒక్కో మహిళకు ఏడాదికి లక్ష రూపాయలు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. నర్సాపూర్‌లో కాంగ్రెస్ ప్రచార సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... కాంగ్రెస్ అధికారంలోకి వస్తే దేశంలో కులగణన చేస్తుందని హామీ ఇచ్చారు. వివిధ వర్గాలు ఎంతనో తేలితే... అప్పుడు అసలైన రాజకీయం మొదలవుతుందని వ్యాఖ్యానించారు. తాము దేశంలోని పేదలందరి జాబితాను తయారు చేస్తామని... ప్రతి పేద కుటుంబం నుంచి ఓ మహిళను ఎంచుకొని... ఆ మహిళకు ఏడాదికి రూ.1 లక్ష జమ చేస్తామన్నారు. అంటే నెలకు రూ.8500 వస్తాయన్నారు. దీంతో పేదల జీవితాలు మారిపోతాయని పేర్కొన్నారు. ఈ పథకంతో భారతదేశ ఆర్థిక వ్యవస్థ జంప్ అవుతుందని జోస్యం చెప్పారు. ప్రధాని మోదీ ఈ పదేళ్లలో ఎంత అయితే కోటీశ్వరులకు ఇచ్చారో తాము అంతేమొత్తాన్ని పేదలకు పంచుతామని తెలిపారు.

## కాంగ్రెస్, బిఆర్ఎస్, మజ్లిస్ పార్టీలది 'ట్రయాంగిల్' బంధం


వివరాలు 2లో..

ముస్లింలకు రిజర్వేషన్లు తొలగించి ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఇస్తాం

పదేళ్లు పూర్తి మెజార్టీతో ఉన్నా రిజర్వేషన్లు తొలగించలేదు

తెలంగాణలో మతపరమైన రిజర్వేషన్లు కాంగ్రెస్ ఇచ్చి ఎస్సీ, ఎస్టీ, బీసీలకు అన్యాయం చేసింది

## వైఎస్ జగన్ విదేశీ పర్యటనకు అనుమతి ఇవ్వొద్దు: కోర్టుకు సీబీఐ విజ్ఞప్తి



2

- ఏపీలో మే 13న ఎన్నికలు... జూన్ 4న ఫలితాలు
- ఈ వ్యవధిలో యూరప్ ట్రిప్ ప్లాన్ చేసుకున్న సీఎం జగన్
- నిన్న నాంపల్లి సీబీఐ కోర్టులో జగన్ పిటిషన్ పై విచారణ
- నేడు కౌంటర్ దాఖలు చేసిన సీబీఐ
- ఇప్పటికే జగన్ ఓసారి విదేశాలకు వెళ్లొచ్చారన్న సీబీఐ

## ఫ్యాన్ నుంచి గాలి కూడా రావడంలేదు

జనవరిలో బటన్ నొక్కి ఇప్పటిదాకా ఎక్కడ గాడిదలు కాస్తున్నావు జగన్ రెడ్డీ: చంద్రబాబు

ఎండలు మండిపోతున్నా ప్రజల ఉద్ధృతి తగ్గడంలేదు

జగన్ ఉత్తుత్తి బటన్లు నొక్కి ప్రజలను మోసం చేస్తున్నాడు


2లో

పార్వతీపురం మన్యం జిల్లా : టీడీపీ అధినేత చంద్రబాబు పార్వతీపురం మన్యం జిల్లా కురుపాం నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన ప్రజాగళం బహిరంగ సభకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ, కురుపాం సభకు హాజరైన ప్రజానీకాన్ని చూస్తుంటే గెలుపు ఖాయంగా అనిపిస్తోందని పేర్కొన్నారు. కురుపాం అసెంబ్లీ స్థానం నుంచి టీడీపీ అభ్యర్థిగా తోయక జగదీశ్వరి పోటీ చేస్తున్నారని, ఆమె ఆదివాసీ బిడ్డ అని వెల్లడించారు. మీ ఇంటిలో ఒక బిడ్డ ఎమ్మెల్యేగా పోటీ చేస్తోందని, జగదీశ్వరిని ఆదరించాలని పిలుపునిచ్చారు.

# చంద్రబాబుది ఊసరవెల్లి రాజకీయం

- ఎన్డీఏ కూటమితో పేదలకు నష్టం
- సంక్షేమ పథకాలకు డబ్బులు చెల్లించనివ్వకుండా ఈసీపై ఎన్డీఏ ఒత్తిడి చేసింది
- ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్లు ఉండాల్సిందే


వివరాలు 2లో..

అనంతపురం జిల్లా : ముస్లిం రిజర్వేషన్లను రద్దు చేస్తామన్న బీజేపీతో చంద్రబాబు, పవన్ కల్యాణ్ ఎలా జతకడతారని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రశ్నించారు. చంద్రబాబుది ఉసరవెల్లి రాజకీయమని, మైనార్టీల ఓట్ల కోసం వారిపై కపట ప్రేమ కురిపిస్తున్నాడని జగన్ ధ్వజమెత్తారు. ముస్లింలకు ఎట్టిపరిస్థితుల్లోనూ నాలుగు శాతం రిజర్వేషన్లు కొనసాగాల్సిందేనని తేల్చి చెప్పారు. అనంతపురం జిల్లా కల్యాణదుర్గం లో గురువారం నిర్వహించిన ఎన్నికల బహిరంగ సభలో వైఎస్ జగన్ పాల్గొని మాట్లాడారు. రైతులు, మహిళలు, విద్యార్థులకు డబ్బులు చెల్లించనివ్వకుండా తెలుగుదేశం, జనసేన, బీజేపీలు కుట్ర పన్నాయని ఆరోపించారు. సుమారు రూ.14,165 కోట్ల చెల్లింపులకు ఎన్నికల కమిషన్ అనుమతినివ్వలేదని జగన్ చెప్పారు. ఓ వైపు తెలంగాణలో రైతులకు డబ్బులు చెల్లించేందుకు అనుమతులిచ్చిన

## ట్రాఫిక్ రూల్స్ పై ఈ పిల్లల అవగాహన అభినందనీయం


2

- 'ఎక్స్' వేదికగా ఓ ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల వీడియోను షేర్ చేసిన టీఎస్ ఆర్టీసీ ఎండీ
- పిల్లల్లో తల్లిదండ్రులు, టీచర్లు సామాజిక స్పృహ నింపాలని సూచన
- యువత ర్యాష్ డ్రైవింగ్ కు పరోక్షంగా వారి తల్లిదండ్రులే కారణం అవుతున్నారని కామెంట్

## వారిద్దరూ పొలిటికల్ టూరిస్టులు..

# 13 తర్వాత కనబడరు



- మల్కాజ్‌గిరిలో పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి సునీతా మహేందర్ రెడ్డిది ఈ ఊరు కాదు
- ఆమెది తాండూరు. వాస్తవానికి చేవెళ్ల సీటు అడిగితే బలవంతంగా రేవంత్ రెడ్డి మల్కాజ్‌గిరి సీటు కట్టబెట్టారు.
- ఆమె కూడా బలవంతంగానే ప్రచారం చేస్తోంది
- ఈటల రాజేందర్‌ది కూడా మల్కాజ్‌గిరి కాదు


## వచ్చే ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వాన్ని

# ఇంటిముఖం పట్టించాలి

జగన్ సర్కార్ ప్రజల జీవితాలతో చెలగాటమాడిందన్న బాబు

ఉత్తరాంధ్ర ఆత్మగౌరవాన్ని బొత్స తాకట్టు పెట్టారని మండిపాటు

జగన్ పాలనలో నిత్యావసరాల ధరలు భారీగా పెరిగాయని వెల్లడి



అమరావతి: రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వం మట్టికరవబోతుందని తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ప్రజల జీవితాలతో వైఎస్సార్ పార్టీ చెలగాటమాడిందని ఆరోపించారు.

## ప్రపంచ యుద్ధం జరగబోనివ్వం: పుతిన్

మొదటి పేజి తరువాయి

రష్యా ఓ క్లిష్టమైన దశను ఎదుర్కొంటోందని, ప్రతి పౌరుడి మీద దేశ భవిష్యత్తు ఆధారపడి ఉంటుందన్నారు. ప్రత్యేక మిలిటరీ ఆపరేషన్ సందర్భంగా విక్టరీ డే సంబరాలు జరుపుకుంటున్నామని, ఫ్రంట్‌లైన్‌లో ఉన్న ప్రతి ఒక్కరూ హీరోలే అని, వాళ్ల పట్టుదల, త్యాగం ముందు తలవంచుతామని, రష్యా మొత్తం మీతోనే ఉందని పుతిన్ అన్నారు. నాజీలకు వ్యతిరేకంగా, ఉక్రెయిన్‌పై పోరాడి ప్రాణాలు కోల్పోయిన వారిని ఆయన గుర్తు చేశారు. వారి స్మారకంగా ఓ నిమిషం మౌనం పాటించారు.

## మద్యం పాలసీ కేసు.. కేజ్రీవాల్‌పై తొలి ఛార్జ్‌షీట్ దాఖలు చేయనున్న ఈడీ

మొదటి పేజి తరువాయి

ఈ కేసులో కేజ్రీవాల్‌ను తొలిసారి నిందితుడిగా పేర్కొననున్నట్లు తెలిపాయి. ఈ కుంభకోణంలో కేజ్రీ 'కీలక సూత్రదారు' గా పేర్కొంటూ రూపొందించిన ఛార్జ్‌షీట్‌ను ఈడీ అధికారులు శుక్రవారం కోర్టులో సమర్పించనున్నట్లు సదరు వర్గాలు వెల్లడించాయి. మరోవైపు ఈ కేసులో సీఎం అరవింద్ కేజ్రీవాల్ దాఖలు చేసిన మధ్యంతర బెయిల్ పిటిషన్‌పై సుప్రీంకోర్టు శుక్రవారం తీర్పు వెలువరించనుంది. లోక్‌సభ ఎన్నికల్లో ప్రచారం చేసేందుకు వీలుగా ఢిల్లీ సీఎం మధ్యంతర బెయిల్‌ను కోరారు. దీనిపై మే 7న విచారణ జరిపిన జస్టిస్ దీపాంకర్ దత్తా ధర్మాసనం కేజ్రీవాల్ మధ్యంతర బెయిల్‌పై తీర్పును రిజర్వ్ చేసింది. ఆయన తరపున సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ, ఈడీ తరపున అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్‌వీ రాజు వాదనలు వినిపించారు. ఇరువర్గాల వాదనలు విన్న కోర్టు తీర్పును రిజర్వ్‌లో పెట్టింది. ఇక సుప్రీం తీర్పురోజే కేజ్రీవాల్‌పై ఈడీ తొలి ఛార్జ్‌షీట్ దాఖలు చేసేందుకు సిద్ధమవడం గమనార్హం. కాగా, ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో అరవింద్ కేజ్రీవాల్‌ను ఈడీ అధికారులు ఈ ఏడాది మార్చి 21న అదుపులోకి తీసుకున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం ఆయన తీహార్ జైల్లో ఉన్నారు.

## వైఎస్ జగన్ విదేశీ పర్యటనకు అనుమతి ఇవ్వొద్దు: కోర్టుకు సీబీఐ విజ్ఞప్తి

అమరావతి: బ్రిటన్, స్విట్జర్లాండ్, ఫ్రాన్స్ లో పర్యటించేందుకు అనుమతి ఇవ్వాలని, ఆ మేరకు విదేశాలకు వెళ్లేందుకు బెయిల్ షరతు సడలించాలని ఏపీ సీఎం జగన్ నాంపల్లి సీబీఐ కోర్టులో దరఖాస్తు చేసుకున్న సంగతి తెలిసిందే. దీనిపై నిన్న విచారణ జరిపిన సీబీఐ న్యాయస్థానం... కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయాలని సీబీఐని ఆదేశించింది. ఈ నేపథ్యంలో, సీబీఐ నేడు కోర్టులో తమ వాదనలు వినిపించింది. జగన్ విదేశీ పర్యటనకు వెళ్లేందుకు అనుమతి ఇవ్వొద్దని కోర్టును సీబీఐ కోరింది. అక్రమాస్తుల కేసులో విచారణ కొనసాగుతున్న దశలో విదేశీ పర్యటనకు అనుమతి ఇవ్వొద్దని విజ్ఞప్తి చేసింది. ఇప్పటికే ఓసారి ఆయన విదేశాలకు వెళ్లొచ్చారని గుర్తుచేసింది. వాదనలు విన్న అనంతరం సీబీఐ న్యాయస్థానం విచారణను వాయిదా వేసింది. తదుపరి విచారణ మే 14న ఉంటుందని పేర్కొంది. కాగా, సీఎం జగన్ కోర్టు అనుమతి వస్తే ఈ నెల 17 నుంచి జూన్ 1 వరకు విదేశీ పర్యటన చేయాలని భావిస్తున్నారు. ఏపీలో మే 13న పోలింగ్ జరగనుండగా, ఫలితాలు జూన్ 4న వెల్లడి కానున్నాయి. ఈ వ్యవధిలో ఆయన కుటుంబ సమేతంగా విదేశీ పర్యటనకు ప్లాన్ చేసినట్టు తెలుస్తోంది.

## ఏపీలో సంక్షేమ పథకాల నగదు జమపై ఈసీ ఆంక్షలు

అమరావతి: ఏపీలో సంక్షేమ పథకాల నగదు బదిలీపై ఎన్నికల సంఘం ఆంక్షలు విధించింది. పోలింగ్ తర్వాతే నగదు జమ చేయాలని ఆదేశించింది. ఇప్పటికే బటన్ నొక్కిన పథకాల డబ్బు జమను ఎన్నికలయ్యే వరకు వాయిదా వేసింది. మే 13వ తేదీన పోలింగ్ ముగిసిన తర్వాత డబ్బు జమ చేసేలా మార్గదర్శకాలు జారీ చేస్తామని ఈసీ పేర్కొంది. కాగా, ఎలక్షన్ కోడ్ కంటే ముందే వివిధ పథకాల కోసం జగన్ బటన్ నొక్కారు. అయితే, ఎన్నికలు ముగిసిన తర్వాతే లబ్ధిదారులకు నగదు జమ చేయాలని ఈసీ ఆదేశించడం జరిగింది.

## ట్రాఫిక్ రూల్స్ పై ఈ పిల్లల అవగాహన అభినందనీయం: సజ్జనార్

హైదరాబాద్: టీఎస్ ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటారు. ట్రాఫిక్ నిబంధనలను పాటించాల్సిన అవసరాన్ని తెలియజేస్తూ తరచూ తన 'ఎక్స్' ఖాతాలో వీడియోలు పోస్ట్ చేస్తుంటారు. తాజాగా ఆయన గురువారం తన 'ఎక్స్' ఖాతాలో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించేలా ఓ ప్రభుత్వ పాఠశాల పిల్లలు రూపొందించిన వీడియోను నెటిజన్లతో పంచుకున్నారు. 'చిన్నతనంలో ట్రాఫిక్ రూల్స్ పై ఈ పిల్లలు అవగాహన కల్పిస్తోన్న తీరు అభినందనీయం. ట్రాఫిక్ రూల్స్ పాటించకపోవడం వల్ల జరిగే అనర్థాల గురించి ఒక్కొక్కటిగా పిల్లలకు అవగాహన కల్పించాలి. తల్లిదండ్రులు, టీచర్స్ వారిలో సామాజిక స్పృహను నింపాలి' అని ఆ వీడియో కింద సజ్జనార్ కామెంట్ పోస్ట్ చేశారు. ఈ వీడియోను కేంద్ర రోడ్డు రహదారుల మంత్రిత్వ శాఖకు ట్యాగ్ చేశారు. అలాగే రోడ్, రోడ్ సేఫ్టీ, ట్రాఫిక్ రూల్స్ అనే పదాలతో హ్యాష్ ట్యాగ్ లను జత చేశారు. ఈ వీడియోలో ముందుగా ఫోన్ చూస్తూ రోడ్డు దాటడం, జీబ్రా క్రాసింగ్ పైన కాకుండా దానికి కొంచెం ముందు నుంచే రోడ్డు దాటడం వల్ల ఎదురయ్యే ప్రమాదాలను పిల్లలు కళ్లకు కట్టినట్లు చూపారు. అదే ఒకవేళ రోడ్డు దాటేందుకు జీబ్రా క్రాసింగ్ మీద నడుస్తూ వాహనదారుడికి చేయి చూపిస్తే ప్రమాదాలు జరగకుండా ఎలా ఉంటాయో ప్రయోగాత్మకంగా చేసి చూపించారు. ఆ తర్వాత రెడ్ సిగ్నల్ పడినప్పుడు ఓవైపు పాదచారులు రోడ్డు దాటుతున్నా ఆగకుండా వాహనాన్ని పోనివ్వడం ఎంత ప్రమాదానికి దారితీస్తుందో విద్యార్థులు తెలియజేశారు. రెడ్ సిగ్నల్ పడ్డప్పుడు ఆగి గ్రీన్ సిగ్నల్ వచ్చాక వాహనదారులు ముందుకు కదిలితే ఎంత సురక్షితంగా గమ్యం చేరొచ్చో విద్యార్థులు నటించి చూపారు. అలాగే హెల్మెట్ ధరించకుండా ప్రమాదానికి గురైతే లేదా హెల్మెట్ ధరించినప్పుడు ప్రమాదం జరిగితే ఎలా క్షేమంగా బయటపడొచ్చో స్టూడెంట్స్ చూపారు. వీడియోలో చివరగా సెల్ ఫోన్ డ్రైవింగ్ ఎంత ప్రమాదకరమో విద్యార్థులు చూపించారు. రోడ్లపై యువత చేస్తున్న స్టంట్ల గురించి బుధవారం పోస్ట్ చేసిన ఓ వీడియోలో సజ్జనార్ తెలియజేశారు. 'యూత్ కి సోషల్ మీడియా పైత్యం పతాకస్థాయికి చేరుతోంది. ఫేమస్ కోసం తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ఇలాంటి చిత్రవిచిత్ర పిచ్చి పనులు చేస్తున్నారు. కొందరు పిల్లలు ఇలా మారడానికి పరోక్ష కారణం తల్లిదండ్రులే. వారి పర్యవేక్షణ లోపం వల్లే రోడ్లపై ఇలాంటి వెర్రి వేషాలు వేస్తున్నారు' అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## అమిత్ షా నన్ను భయపెట్టాలనుకుంటున్నారు

హైదరాబాద్: కేంద్ర హోంమంత్రి అమిత్ షా తనను భయపెట్టాలని చూస్తున్నారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మండిపడ్డారు. సీబీఐ, ఈడీ, ఐటీలను ప్రయోగించినట్లు తనపై ఢిల్లీ పోలీసులను ప్రయోగిస్తున్నారని ఆరోపించారు. చేతిలో అధికారం ఉందని వేధింపులకు గురి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏదైనా చేయాలనుకుంటే కోర్టులు ఉన్నాయన్నారు. ఈ మేరకు ఆయన ఏఎన్ఐతో మాట్లాడారు. 'అమిత్ భాయ్ నన్ను బెదిరించాలని చూస్తున్నారు. ఏదైనా రాజకీయ పార్టీకి వ్యతిరేకంగా లేదా ఆ పార్టీ నాయకుడికి వ్యతిరేకంగా మార్ఫింగ్ వీడియోను విడుదల చేస్తే వారు ఫిర్యాదు చేయాలి. కానీ ఇక్కడ ఎంహెచ్ఏ ఫిర్యాదు చేసింది. అంటే బీజేపీ నేతలు ఈడీ, సీబీఐ వలె ఢిల్లీ పోలీసులను ఉపయోగించుకుంటున్నారు. ఇప్పుడు వారు ఏం చేస్తారో చేయనీయండి. కోర్టులు ఉన్నాయి. నేను నా ట్విట్టర్ అకౌంట్ వివరాలు ఇచ్చాను' అని రేవంత్ రెడ్డి ఏఎన్ఐతో అన్నారు.

## కాంగ్రెస్, బిఆర్ఎస్, మజ్లిస్ పార్టీలది 'ట్రయాంగిల్' బంధం



హైదరాబాద్: అంబేద్కర్ రాసిన రాజ్యాంగం చెప్పినట్లుగా మతపరమైన రాజకీయాకు తాము వ్యతిరేకమని, ముస్లింలకు రిజర్వేషన్లను తొలగించి... వాటిని ఎస్సీ, ఎస్టీ, బీసీకు ఇస్తామని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. భువనగిరిలో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ... తెలంగాణలో డబుల్ డిజిట్ సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీకి కనీసం అభ్యర్థులు దొరకని పరిస్థితి నెలకొందన్నారు. అందుకే అబద్దాలు చెప్పి గెలవాలనుకుంటున్నారని ఆరోపించారు. తాము పదేళ్లుగా పూర్తి మెజార్టీలో ఉన్నా రిజర్వేషన్లు తీసివేయలేదని గుర్తించాలన్నారు. తెలంగాణలో మతపరమైన రిజర్వేషన్లు ఇచ్చింది కాంగ్రెస్ అని... ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్లు ఇచ్చి ఎస్సీ, ఎస్టీ, బీసీలకు అన్యాయం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మేం వాటిని తొలగించి ఎస్సీ, ఎస్టీ, బీసీలకే ఇస్తామని హామీ ఇచ్చారు.రాహుల్ గాంధీ గ్యారెంటీ ఇస్తే సాయంత్రానికి అంతా అయిపోతుందని ఎద్దేవా చేశారు. రూ.2 లక్షల రుణమాఫీ, రూ.12 వేల రైతు కూలీ, విద్యార్థినులకు స్కూటీ వంటి హామీలు నెరవేరలేదన్నారు. కాంగ్రెస్ అయోధ్య రామమందిర నిర్మాణాన్ని ఏళ్ల పాటు అడ్డుకుందని ఆరోపించారు. మోదీ హయాంలో రామాలయం పూర్తి చేశామన్నారు. రాజస్థాన్, తెలంగాణ ప్రజలకు కశ్మీర్‌తో ఏం పని అని మల్లికార్జున ఖర్గే అడుగుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కశ్మీర్ కోసం భువనగిరి వాసులు ప్రాణాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. కానీ ఆర్టికల్ 370ని రద్దు చేసి మోదీ కశ్మీర్ మనదేనని చాటారన్నారు. కేంద్రంలో బీజేపీ వచ్చాక ఉగ్రవాదాన్ని, నక్సలిజాన్ని రూపుమాపామన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు మజ్లిస్‌ను నిలువరించగలవా? అని ప్రశ్నించారు. ఎ అంటే అక్బరుద్దీన్, బీ అంటే బీఆర్ఎస్, సీ అంటే కాంగ్రెస్... ఇవన్నీ ఒక్కటేనని విమర్శించారు. ఈ మూడు పార్టీలు బుజ్జగింపు రాజకీయాలకు పాల్పడుతున్నాయని ఆరోపించారు. తెలంగాణను కాంగ్రెస్ ఏటీఎంలా వాడుకుంటోందని మండిపడ్డారు. అయోధ్య బాలరాముడి ప్రాణప్రతిష్ఠను కాంగ్రెస్ బహిష్కరించిందని గుర్తు చేశారు. మోదీ జాతీయ టెక్స్ టైల్ విధానాన్ని తీసుకు వచ్చారని, రూ.14వేల కోట్లతో పోచంపల్లి టెక్స్ టైల్ పార్క్ ఏర్పాటు చేశారన్నారు. బీబీ నగర్‌లో ఎయిమ్స్‌ను ఏర్పాటు చేశామన్నారు.

# పంద్రాగస్ట్ లోగా రుణమాఫీ చేస్తాం

మొదటి పేజి తరువాయి



రాజ్యాంగం వల్లే పేదలకు హక్కులు దక్కాయి

రాజ్యాంగం వల్లే పేదలకు హక్కులు దక్కాయన్నారు. స్వాతంత్ర్యం, రాజ్యాంగం కోసం ఎంతో మంది ప్రాణత్యాగం చేశారని పేర్కొన్నారు. బీజేపీ నేతలు రాజ్యాంగాన్ని రద్దు చేస్తామని, బయటపారేస్తామని అంటున్నారని మండిపడ్డారు. రాజ్యాంగానికి ముందు దేశంలో పేదలకు ఎలాంటి హక్కులు లేకుండా ఉండేదన్నారు. దేశంలో వెనుకబడిన వర్గాలు, దళితుల హక్కులను రాజ్యాంగం రక్షిస్తోందని పేర్కొన్నారు. రెండు సిద్ధాంతాల మధ్య ప్రస్తుత ఎన్నికలు జరుగుతున్నట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగాన్ని రక్షిస్తుందని... మరెవరినీ రాజ్యాంగాన్ని రద్దు చేయనీయదని హామీ ఇచ్చారు. మీకు దక్కిన హక్కు రాజ్యాంగం వల్ల వచ్చిందనని సభకు వచ్చినవారిని ఉద్దేశించి అన్నారు. విద్య, ఉద్యోగాలు, ఓటు హక్కు అన్నీ రాజ్యాంగం ద్వారా వచ్చినవే అన్నారు.

ప్రభుత్వరంగ సంస్థలను ప్రధాని మోదీ ప్రైవేటుపరం చేస్తున్నారని ఆరోపించారు. దేశంలో పెట్టుబడిదారి వ్యవస్థను పెంచి పోషిస్తున్నారన్నారు. రిజర్వేషన్లను తొలగించేందుకు మోదీ ప్రైవేటైజేషన్ చేస్తున్నారని ఆరోపించారు. దేశంలో కేవలం 2 శాతం ఉన్న వాళ్ల చేతిలో సంపద ఉందన్నారు. ప్రధాని మోదీ దేశంలోని విమానాశ్రయాలను, పోర్టులను అదానీపరం చేస్తున్నారని ఆరోపించారు. బీజేపీ నేతలు రాజ్యాంగాన్ని రద్దు చేస్తామంటే మేం 50 శాతానికి పైగా పెంచుతామని చెబుతున్నామన్నారు. తన పదేళ్ల కాలంలో మోదీ 25 మందిని ట్రిలియనీర్లుగా తయారు చేశారన్నారు.

### పంద్రాగస్ట్ లోగా రుణమాఫీ చేస్తాం

మోదీ దేశంలోని యువతను నిరుద్యోగులుగా మార్చారని ఆరోపించారు. అదానీ కోసం పెద్ద నోట్ల రద్దు చేశారన్నారు. నరేంద్ర మోదీ రైతులను వేధించారని ఆరోపించారు. తాము అధికారంలోకి రాగానే మొదట చేసే పని రైతు రుణమాఫీ అని హామీ ఇచ్చారు. తెలంగాణలో పంద్రాగస్ట్‌లోగా రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చారు. ఇక్కడ మీ కోసం ప్రభుత్వం పని చేస్తోందని... ఢిల్లీలో తాను సైనికుడిలా పని చేస్తానన్నారు. ద్వేషపు బజారులో ప్రేమ దుకాణాన్ని తెరవడానికే తాము వచ్చామన్నారు.

# ఫ్యాన్ నుంచి గాలి కూడా రావడంలేదు

మొదటి పేజి తరువాయి

ఎంపీగా బీజేపీ అభ్యర్థి గీత పోటీ చేస్తున్నారని, కమలం పువ్వుపై ఓటేసి ఆమెను గెలిపించాలని అన్నారు. గిరిజన మహిళను రాష్ట్రపతిగా చేసిన పార్టీ బీజేపీ అని కొనియాడారు. ఎండలు మండిపోతున్నా ప్రజల ఉద్ధృతి తగ్గడం లేదని, ఈ దెబ్బకు ఫ్యాన్ ముక్కలైపోవడం ఖాయమని, ఫ్యాన్ నుంచి గాలి కూడా రావడంలేదని, ఎన్నికలయ్యాక చెత్త బుట్టలో పడేయాలని అన్నారు. "ఈ జలగ జగన్ దళిత, గిరిజన ద్రోహి. అందరినీ మోసం చేశాడు. గిరిజన ప్రాంతాల్లోనూ జగన్ కు సీట్లొచ్చాయి. మొదట కొంచెం బాధపడినా, ఓట్లేశారు కాబట్టి జగన్ గిరిజన ప్రాంతాల్లో ఏవైనా పనులు చేస్తాడనుకున్నా. కానీ, ఓట్లేసే వాళ్లను కాటేసే రకం ఈ జలగ జగన్. అభివృద్ధి జరిగిందా... ఒక్క రోడ్డయినా వేశాడా? ఒక స్కూలు కట్టాడా... ఒక్కటంటే ఒక్క మేలు జరిగిందా? .ఎంతో పేదలైన గిరిజనులు ఉండే నియోజకవర్గం ఇది. అలాంటి పేదల కోసం నేను 16 పథకాలు తీసుకువచ్చాను. ఇవాళ ఆ పథకాలు ఉన్నాయా? మిమ్మల్ని కాటేయడానికి మళ్లీ మోసగాడు వస్తున్నాడు. మీకు ఓటేయం అని గట్టిగా చెప్పండి. గతంలో అధికారంలో ఉన్నప్పుడు గిరిజన పిల్లల నైపుణ్యాభివృద్ధికి పాటుపడ్డాను. ఇప్పుడు ఉన్నాయా ఆ కార్యక్రమాలు? గిరిజన పిల్లలు మంచి పాఠశాలల్లో చదవాలని బెస్ట్ అవైలబుల్ స్కూళ్లలో అవకాశం కల్పించాం. కానీ ఇప్పుడా అవకాశాలు లభిస్తున్నాయా?. గిరిజనులు బాగుంటే అతడు చూడలేడు. ఎందుకు గిరిజనులంటే అంత కక్ష? వీళ్లు పైకొస్తే ఓర్వలేరా మీరు? ఈసారి ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమికి ఓటేయండి. పేదవాళ్లందరికీ పింఛన్లు ఇస్తాను. రూ.200 పింఛను రూ.2 వేలు చేసింది నేనే. పింఛన్లు ప్రారంభించింది ఎన్టీఆర్. ఈ గిరిజనుల కోసం ఐటీడీఏ పెట్టిన నాయకుడు ఎన్టీఆర్. క్వాలిఫికేషన్ లేకపోయినా గిరిజనులకు ఉపాధ్యాయ ఉద్యోగాలు ఇచ్చిన నాయకుడు ఎన్టీఆర్. ఇవాళ హామీ ఇస్తున్నా... ఇంటివద్దనే రూ.4 వేల పెన్షన్ ఇస్తాను. ఏప్రిల్ 1 నుంచి వర్తించేలా పెన్షన్ ఇస్తాం. వికలాంగులకు జులైలో రూ.12 వేలు వస్తాయి. ఎప్పుడైనా జలగ జగన్ ఇలాంటి ఆలోచనలు చేశాడా? జగన్ వచ్చాక బాదుడే బాదుడు, గుద్దుడే గుద్దుడు! అన్నీ ధరలు పెరిగిపోయాయి. కరెంటు చార్జీలు, ఆర్టీసీ చార్జీలు పెరిగిపోయాయి. నిత్యావసర ధరలు పెరిగిపోయాయి. మేం అధికారంలోకి వచ్చాక ధరలు తగ్గిస్తాం. యువతకు ఉద్యోగాలు వచ్చాయా? నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానన్నాడు... చేశాడా? మరి జాబ్ రావాలంటే కూటమి అధికారంలోకి రావాలి. నా మొదటి సంతకం మెగా డీఎస్సీ పైనే. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం. కురుపాంలో ఉండే యువత కూడా ఎక్కడికీ పోవాల్సిన అవసరం లేకుండా వర్క్ ఫ్రమ్ హోమ్ అవకాశం కల్పిస్తాం. కురుపాం యువత ఇంటి వద్ద నుంచే అమెరికాలో ఉండే కంపెనీల్లో పనిచేసేలా అవకాశాలు కల్పిస్తా. మీ నైపుణ్యాన్ని పెంచేందుకు ప్రత్యేకంగా నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు ఏర్పాటు చేస్తాం. అందరూ జనగణన, కులగణన చేస్తారు... మేం అధికారంలోకి రాగానే యువతలో నైపుణ్య గణన చేపడతాం. ప్రతి ఒక్కరి నైపుణ్యాన్ని పెంచడానికి కృషి చేస్తాం. యువతకు ఉద్యోగం వచ్చే వరకు తల్లిదండ్రులపై ఆధారపడకుండా రూ.3 వేల నిరుద్యోగ భృతి ఇస్తాం. మహాశక్తి పథకం కింద ఆడబిడ్డలకు నెలకు.1,500 ఇస్తాం. సంవత్సరానికి రూ.18,000 చొప్పున ఐదేళ్లలో రూ.90,000 ఇస్తాం. ఇంట్లో ముగ్గురుంటే ఐదేళ్లలో రూ.2.70 లక్షలు ఇస్తాం. తల్లికి వందనం కింద చదువుకునే పిల్లలకు ఆర్థిక సాయం అందిస్తాం. ఒక బిడ్డ ఉంటే రూ.15 వేలు, ఇద్దరుంటే రూ.30 వేలు, ముగ్గురుంటే రూ.45 వేలు, నలుగురు ఉంటే రూ.60 వేలు ఇస్తాం. దీపం పథకం కింద ఏడాదికి ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్లు ఇస్తాం. ఆర్టీసీ బస్సుల్లో ఆడబిడ్డలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తాం. అన్నదాత రైతన్నకు ఏడాదికి రూ.20 వేలు ఇస్తాం. భవిష్యత్ లో ఆడబిడ్డలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ వస్తుంది. జగన్ బటన్ నొక్కుతా బటన్ నొక్కుతా అంటున్నాడు... బటన్ నొక్కడం చాలా కష్టమంట? ఉత్తుత్తి బటన్ నొక్కడం కూడా కష్టమేనా? నాయకుడు అంటే యువతకు ఉద్యోగాలు ఇవ్వాలి, ఆడబిడ్డలకు రక్షణగా ఉండాలి, ప్రజల ఆదాయాన్ని పెంచాలి, రైతులకు అండగా ఉండాలి, వ్యవసాయాన్ని లాభసాటిగా చేసినవాడు నాయకుడు. నేను బటన్ నొక్కా, నేను బటన్ నొక్కా అనేవాడు నాయకుడా? ఇంట్లో ఉండే బొమ్మకు నేర్పిస్తే ఆమె కూడా బటన్ నొక్కుతుంది. బటన్ నొక్కడానికి పెద్ద చదువు, తెలివి కావాలా? నరేంద్ర మోదీ కూడా బటన్ నొక్కుతున్నారు... ఆయన ఎప్పుడైనా చెప్పుకున్నారా? కానీ ఇక్కడ ఏమీ తెలియని సోమరిపోతు బటన్లు నొక్కేసి... బటన్ నొక్కా, బటన్ నొక్కా అని చెప్పుకుంటున్నాడు. బటన్ నొక్కి నువ్వు ఎంత బొక్కావు, బటన్ నొక్కి ఎంత భారం మోపావు? నువ్వు బటన్ నొక్కి ఇచ్చింది రూ.10... నువ్వు బొక్కేసింది రూ.1000. నువ్వు మోపిన భారం రూ.100. నిన్న అంటున్నాడు... నేను బటన్ నొక్కాను, ఎన్నికల కమిషన్ డబ్బులు ఇవ్వడంలేదు అంటున్నాడు. జనవరిలో నువ్వు బటన్ నొక్కావు... డీబీటీ అంటే 24 గంటల్లో అకౌంట్లోకి డబ్బులు రావాలా, లేదా? ఫోన్ లో ఒక అకౌంట్ నుంచి మరో అకౌంట్ లోకి ఒక గంటలో డబ్బులు బదిలీ అయిపోతాయి. ఇప్పుడు నేను అడుగుతున్నా... జనవరిలో బటన్ నొక్కి ఎక్కడ గాడిదలు కాస్తున్నావు జగన్ రెడ్డీ? పేదవాళ్ల అకౌంట్లో ఎందుకు డబ్బులు పడలేదు? ఉత్తుత్తి బటన్ల రాజకీయం వద్దు. ఇంటికిపోయే రోజు వచ్చిన తర్వాత... నేను బటన్ నొక్కాను, డబ్బులు పడలేదు అంటున్నాడు. నువ్వు నొక్కింది ఉత్తుత్తి బటన్... ఖజానా ఖాళీగా ఉంది. నువ్వు నొక్కిన బటన్ పేదలకు కాదు, దళారీలకు కాదు. నేను సవాల్ విసురుతున్నా... జనవరి నుంచి కాంట్రాక్టర్లకు రూ.16 వేల కోట్లు దోచిపెట్టిన దుర్మార్గుడు జగన్ మోహన్ రెడ్డి!" అంటూ నిప్పులు చెరిగాడు.

# చంద్రబాబుది ఊసరవెల్లి రాజకీయం

మొదటి పేజి తరువాయి

ఎన్నికల కమిషన్ ఆంధ్రప్రదేశ్ లో మాత్రం పర్మిషన్ ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్డీఏ కూటమి కుట్రలు చేసి ఒత్తిడి చేయడంతోనే ఎన్నికల కమిషన్ తమకు అనుమతినివ్వలేదని జగన్ విమర్శించారు. రాష్ట్రంలో ఐదేళ్ల నుంచి అమలులో ఉన్న సంక్షేమ పథకాల చెల్లింపునకు ఎన్నికల కమిషన్ అనుమతినివ్వకపోవడానికి ఎన్డీఏ కూటమిలోని టీడీపీ, జనసేన, బీజేపీలే కారణమని ఆరోపించారు. ఈ ఎన్నికల్లో జగన్ కు ఓటు వేస్తే మరో ఐదేళ్ల పాటు సంక్షేమ పథకాలు కొనసాగుతాయని, ఓటు వేయకుంటే నవరత్నాల పేరుతో ఉన్న సంక్షేమ పథకాలను చంద్రబాబు ఆపేస్తారని జగన్ చెప్పారు. మేనిఫెస్టో విశ్వసనీయతకు అర్థం చెప్పింది వైసీపీ ప్రభుత్వమేనని జగన్ స్పష్టం చేశారు. ప్రభుత్వ బడుల్లో నాడు నేడు ద్వారా మౌలిక వసతుల కల్పించామని, ఇంగ్లిషు మీడియంలో బోధన తీసుకొచ్చామని తెలిపారు. మూడో తరగతి నుంచే టోఫెల్ క్లాసులు నిర్వహిస్తున్నట్లు ఈ సందర్భంగా జగన్ గుర్తు చేశారు. ఇంటివద్దకే పౌర సేవలు అందించేలా ఈ ఐదేళ్ల కాలం పాలించామని చెప్పారు. చంద్రబాబు తను ముఖ్యమంత్రిగా చేసిన కాలంలో చెప్పుకోదగ్గ పనులు లేకే ఇతర పార్టీలతో కలసి ఎన్నికలకు వెళ్తున్నారని జగన్ విమర్శించారు. 2014లో రైతు రుణమాఫీ, పొదుపు సంఘాల రుణమాఫీ చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాక మేనిఫెస్టోను చెత్త బుట్టలో పడేసిన చరిత్ర చంద్రబాబుదని తెలిపారు. ఏనాడు పేదవారికి సెంటు స్థలం కూడా ఇవ్వని చంద్రబాబు...ఇప్పుడు పేదలకు జగన్ భూములు, ఇళ్లు ఇస్తుంటే ఏడుస్తున్నాడని ఎద్దేవా చేశారు.

చంద్రబాబును నమ్మడమంటే కొండచిలువ నోట్లో తలకాయ పెట్టడమేనని ఏపీ సీఎం, వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. చంద్రబాబు గత చరిత్ర చెప్పిన సత్యం ఇదేనని, అందరూ ఈ విషయాన్ని గుర్తుంచుకోవాలని వ్యాఖ్యానించారు. సాధ్యం కాని హామీలతో చంద్రబాబు ఇచ్చిన మేనిఫెస్టోకు ఇదే అర్థమని, మోసపోవద్దని ఓటర్లను ఆయన అభ్యర్థించారు. ఏపీ అసెంబ్లీ ఎన్నికలు-2024 ప్రచారంలో భాగంగా రాజంపేట బహిరంగ సభలో ఆయన మాట్లాడారు.

### విమర్శించిన నోటితోనే పొగిడిపోయారు.. ప్రధానిపై జగన్ విమర్శలు

ప్రధానమంత్రి మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాలతో చంద్రబాబు ఉమ్మడి సభలు పెట్టిస్తున్నారని, ఏమైనా ప్రకటన చేస్తారేమోనని ప్రజలు ఎదురుచూశారని, కానీ ప్రత్యేక హోదా ప్రకటన కూడా చేయలేదని వైఎస్ జగన్ విమర్శించారు. పెత్తందారుల సభలతో ప్రజలకు నిరాశే మిగిలిందని, రాష్ట్ర ప్రజలకు కావాల్సిన ఒక్క మాట కూడా మాట్లాడలేదని మండిపడ్డారు. "చంద్రబాబుకు ఏం కావాలి, దత్తపుత్రుడికి ఏం కావాలి, వదినమ్మకు ఏం కావాలి, దుష్టచతుష్టయానికి ఏం కావాలి. అన్నీ వీళ్లకు సంబంధించిన మాటలు మాత్రమే మాట్లాడారు. మన మీద నాలుగు రాళ్లు వేశారు. మొన్నటి దాకా చంద్రబాబు అంత అవినీతిపరుడు దేశంలో ఎవరూ ఉండరన్న మోదీ... ఇప్పుడు వాళ్ల కూటమిలో చేరారని అదే నోటితో పొగిడారు" అంటూ జగన్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.

### డబుల్ ఇంజన్ సర్కార్ అని ఎందుకు పిలుస్తున్నారు?

"ఎన్డీయే ఏపీ అజెండాతో రాష్ట్రానికి, రాష్ట్ర ప్రజలకు ఏలాంటి లాభం జరిగింది?. ఇదే నాయకులు 2014లో ఇచ్చిన హామీలను నెరవేర్చామని ఎందుకు చెప్పుకోలేకపోతున్నారు. కూటమి, డబుల్ ఇంజిన్ సర్కారు అంటూ మాటలు చెబుతున్నారు. మరి 2014లో ప్రకటించిన హామీలు ఎందుకు నెరవేర్చలేదు. డబుల్ ఇంజిన్ సర్కార్ అని ఎందుకు పిలుస్తున్నారు" అని సీఎం జగన్ ప్రశ్నించారు. మరోవైపు ఐదేళ్లక్రితం ఇచ్చిన మేనిఫెస్టోలోని 99 శాతం హామీలను అమలు చేసిన తాను ఉన్నానని, ఇంటింటికీ పథకాలు ఇచ్చి తాను ఆశీర్వాదం కోరుతున్నానని అన్నారు.

సంక్షేమ పథకాలన్నింటినీ కొనసాగించాలా? లేదా? అనేది నిర్ణయించబోయే ఎన్నికలు ఇవి అన్ని సీఎం జగన్ అన్నారు. ఈ ఎన్నికల్లో జగన్‌కు ఓటు వేస్తే పథకాలన్నీ కొనసాగుతాయని, ప్రతి ఇల్లూ అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు. అదే పొరపాటున చంద్రబాబుకు ఓటు వేస్తే పథకాలన్నింటికీ ముగింపు అని జగన్ అన్నారు. ఏపీ ప్రజలందరూ మళ్లీ మోసపోతారని అన్నారు.


## వారిద్దరూ పొలిటికల్ టూరిస్టులు.. 13 తర్వాత కనబడరు : కేటీఆర్



హైదరాబాద్ : మల్కాజ్‌గిరి పార్లమెంట్ స్థానానికి పోటీ చేస్తున్న ఈటల రాజేందర్, సునీతా మహేందర్ రెడ్డి ఇద్దరూ పొలిటికల్ టూరిస్టులు అని, మే 13 తర్వాత మళ్లీ వారు కనబడరు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన యూత్ మీటింగ్‌లో కేటీఆర్ పాల్గొని రాగిడి లక్ష్మారెడ్డికి మద్దతుగా మాట్లాడారు. మల్కాజ్‌గిరిలో పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి సునీతా మహేందర్ రెడ్డిది ఈ ఊరు కాదు. ఆమెది తాండూరు. వాస్తవానికి చేవెళ్ల సీటు అడిగితే బలవంతంగా రేవంత్ రెడ్డి మల్కాజ్‌గిరి సీటు కట్టబెట్టారు. ఆమె కూడా బలవంతంగానే ప్రచారం చేస్తోంది. ఆమె ఓడిపోతే మళ్లీ తాండూరు వెళ్లాల్సిందే. ఇక ఈటల రాజేందర్‌ది కూడా మల్కాజ్‌గిరి కాదు. ఆయన హుజురాబాద్ వెళ్లిపోవాల్సిందే. బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి మాత్రం లోకల్. ఉప్పల్‌లోనే ఉంటాడు. మీ మధ్యలోనే ఉండే వ్యక్తి. కాబట్టి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కేటీఆర్ కోరారు. ఐదు నెలల కింద మస్తు మాటలు చెప్పిండు రేవంత్ రెడ్డి. ఆడబిడ్డలకు స్కూటీలు, తులం బంగారం ఇస్తా అన్నాడు. రూ. 4 వేల నిరుద్యోగ భృతి ఇస్తా అన్నాడు. మహిళలకు రూ. 2500 ఇస్తా అన్నాడు. కానీ ఏ ఒక్కటీ కూడా అమలు కాలేదు. ఐదు నెలల నుంచి చిల్లర మాటలు ఉద్దెర మాటలు మాట్లాడుతున్నాడు. తెలంగాణ పిచ్చోడి చేతిలో రాయిలా తయారైంది. సినిమాలో విలన్ డైలాగులు తప్ప ఒక్క మంచి పని చేయలేదు. కొత్త ఇండస్ట్రీలు వచ్చుడేమో కానీ.. ఉన్న ఇండస్ట్రీలు వెళ్లిపోతున్నాయి.ఫార్మా సిటీని రద్దు చేశారు. ఇలా తెలివి తక్కువోళ్లకు అవకాశం ఇస్తే కరెంట్, ఉద్యోగాలు రావు. రియల్ ఎస్టేట్ ఢమాల్.. ఇచ్చిన గ్యారెంటీ నిలుపుకోలేని పరిస్థితి కాంగ్రెస్ పార్టీది అని కేటీఆర్ ధ్వజమెత్తారు.


## వచ్చే ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వాన్ని ఇంటిముఖం పట్టించాలి

**జగన్ సర్కార్ ప్రజల జీవితాలతో చెలగాటమాడిందన్న బాబు**
**ఉత్తరాంధ్ర ఆత్మగౌరవాన్ని బొత్స తాకట్టు పెట్టారని మండిపాటు**
**జగన్ పాలనలో నిత్యావసరాల ధరలు భారీగా పెరిగాయని వెల్లడి**



అమరావతి: రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వం మట్టికరవబోతుందని తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ప్రజల జీవితాలతో వైఎస్సార్ పార్టీ చెలగాటమాడిందని ఆరోపించారు. ఈనెల 13న జరిగే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి వైసీపీ సర్కార్ ను ఇంటిముఖం పట్టించాలని ఓటర్లను కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం విజయనగరం జిల్లా చీపురుపల్లిలో నిర్వహించిన రోడ్ షోలో చంద్రబాబు పాల్గొని మాట్లాడారు. విశాఖపట్టణం ఇన్ చార్జ్ గా ఉన్న విజయసాయిరెడ్డి విశాఖ ప్రజలను దోచుకుతింటుంటే ఇదే నియోజకవర్గంలో ఉన్న బొత్స సత్యనారాయణ కిక్కురుమనకుండా ఉన్నారని మండిపడ్డారు. ఉత్తరాంధ్ర తెలుగు దేశం పార్టీకి కంచుకోటని, ఉత్తరాంధ్ర ప్రజలెప్పుడూ టీడీపీ వైపే ఉన్నారని చంద్రబాబు తెలిపారు. ఉత్తరాంధ్ర ప్రజల ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టిన వ్యక్తి బొత్స సత్యనారాయణ అని చంద్రబాబు ధ్వజమెత్తారు. ఇక్కడి పదవులన్నీ బొత్స సత్యనారాయణ కుటుంబానివేనని, ఉత్తరాంధ్రలో పదవులు నిర్వహించేందుకు వెనుకబడిన వర్గాల్లో సమర్థులెవరూ లేరా అని ప్రశ్నించారు. బొత్స సత్యనారాయణలాంటి స్థాయి వ్యక్తులు ప్రధాని నరేంద్ర మోదీని పట్టుకుని అవినీతిపరుడని మాట్లాడుతున్నారని మండిపడ్డారు. జగన్ కు దమ్ము ధైర్యం ఉంటే మోదీ అవినీతిపరుడని మాట్లాడాలని చంద్రబాబు సవాల్ చేశారు. తెలుగు దేశం పార్టీ వంద సంక్షేమ పథకాలిచ్చిందని తెలిపారు. జగన్ ఇచ్చిన సంక్షేమ పథకాలతో ప్రజల జీవన ప్రమాణాలేమీ పెరగలేదని విమర్శించారు. జగన్ మోహన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో రోడ్లు వేయలేదని, రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడిందని చంద్రబాబు చెప్పారు. ఈ ఐదేళ్ల కాలంలో తొమ్మిదిసార్లు కరెంట్ చార్జీలు పెంచారని, తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మద్యం క్వార్టర్ బాటిల్ 60 రూపాయలైతే జగన్ పాలనలో అది 200రూపాయలకు పెరిగిందని విమర్శించారు. జగన్ పాలనలో బాదుడే బాదుడు కార్యక్రమంతో నిత్యావసరాల ధరలు భారీగా పెరిగిపోయాయని, పేదలు తీవ్రంగా ఇబ్బంది పడ్డారని చంద్రబాబు పేర్కొన్నారు.

## ఐఎఫ్ఎస్ తుది ఫలితాల్లో భూపాలపల్లి జిల్లా యువకుడి సత్తా



హైదరాబాద్ (గౌతమ్ న్యూస్ ) : ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్ ఐఎఫ్ఎస్, తుది ఫలితాల్లో తెలుగు రాష్ట్రాల అభ్యర్థు లు ఉత్తమ ర్యాంకులు సాధించి మరోసారి సత్తా చాటారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం గుంటూరుపల్లికి చెందిన మన్నెం అజయ్‌కుమార్ తొలి ప్రయత్నంలోనే ఐఎఫ్ఎస్‌లో 44వ ర్యాంకు సాధించారు. ఐఐటీ ధన్ బాద్‌లో ఎంటెక్ పూర్తిచేసిన అజయ్‌కు మార్.. సొంతంగా సివిల్స్‌కు సన్నద్ధం అవుతున్నారు. సివిల్స్ ప్రధాన పరీక్షలో రెండు మార్కులు తగ్గడంతో ముఖాముఖికి అర్హత సాధించలేకపోయారు. తొలి ప్రయత్నంలోనే ఐఎఫ్ఎస్‌లో మంచి ఫలితం రావడం సంతోషంగా ఉంద ని, ఐఏఎస్ సాధించడమే తన లక్ష్యమని తెలిపారు. ఏపీ సచివాలయంలో అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న తుమ్మల కృష్ణ చైతన్య ఐఎఫ్ఎస్‌లో 74వ ర్యాంకు సాధించారు. కృష్ణా జిల్లా బాపులపాడుకు చెందిన ఆయన నాలుగో ప్రయత్నంలో ఈ విజయం సాధించినట్లు తెలిపారు. చిన్న చిన్న తప్పులతో సివిల్స్ 4 మార్కులతో చేజారినట్లు చెప్పారు. తనకు ఫారెస్ట్ సర్వీస్‌పైనే మక్కువని వివరించారు...

## లంబాడా హక్కుల పోరాట సంఘం హన్మకొండ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా భానోతు గోవింద్ నాయక్



హన్మకొండ(**గౌతమ్ న్యూస్** ): లంబాడా హక్కుల పోరాట సంఘం హన్మకొండ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా భానోతు గోవింద్ నాయక్ ఏకగ్రీవంగా ఎన్నికున్నట్లు రాష్ట్ర అధ్యక్షులు భీమ నాయక్ తెలిపారు. ఈసందర్భంగా గోవింద్ నాయక్ మాట్లాడుతూ లంబాడా గిరిజనులకు ఎక్కడ అన్యాయం జరిగితే అక్కడ ముందుండి పోరడం నడిపిస్తన్నని అదేవిధంగా రోజు రోజుకు గిరిజనులపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా పోరాటం చేయవలసిన అవసరం ఉందన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న గిరిజనలకు అందరికీ పోడు భూముల పట్టాలు సకాలంలో అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హనుమకొండ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎన్నికచేసిన రాష్ట్ర అధ్యక్షులు భీమ నాయక్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మీర వెంకట్ నాయక్ కు నా ఎన్నికలకు సహకరించిన రాష్ట్ర కమిటీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు.

## శివకాశి బాణాసంచా తయారీ కేంద్రంలో భారీ అగ్ని ప్రమాదం



తమిళనాడు (గౌతమ్ న్యూస్ ) : తమిళనాడు రాష్ట్రంలోని టపాకాయల తయారీకి ప్రసిద్ధి చెందిన శివకాశిలో గురువారం భారీ పేలుడు సంభవించింది. వివరాల్లోకి వెళితే.. బాణ సంచా తయారీ కేంద్రంలో ముడి సరుకును లోడ్ చేస్తుండగా ప్రమాదవశాత్తు భారీ విస్ఫోటనం జరిగింది. ఈ ప్రమాదంలో పేలుడు ధాటికి మొత్తం ఏడుగురు స్పాట్‌లోనే ప్రాణాలు విడిచారు. అందులో ఐదుగురు మహిళలలే ఉన్నట్లుగా తెలుస్తోంది. గమనించి స్థానికులు ఫైర్ సిబ్బందికి సమాచారం అందజేయగా ఫైరింజన్లు అక్కడి వెళ్లి మంటలను ఆర్పేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నాయి. అయితే, మంటలు అదుపు చేస్తున్నప్పటికీ కార్మాగారం లో మందుగుండు సామగ్రి ఎక్కువ ఉండటంతో మంట లు ఎగసిపడుతున్నాయి. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

## టీచర్లకు కొత్త రూల్

హైదరాబాద్ ,(గౌతమ్ న్యూస్ ) : తెలంగాణలో కొత్త విద్యా సంవత్సరం నుంచి టీచర్లకు ఫేషియల్ రికగ్నిషన్ అటెండెన్స్ ( ఎఫ్ ఆర్ సీ)ను అమలు చేయాలని పాఠశాల విద్యాశాఖ నిర్ణయించింది. స్కూళ్లకు అందజేసిన ట్యాబ్/ స్మార్ట్ ఫోన్లలో జూన్ 12లోపు %ఖీ=ూ% యాప్ ద్వారా రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవాలని సూచించింది. ఉపాధ్యాయుల ఫొటోల ద్వారా ఆ రోజు ఎంత మంది పాఠశాలకు వచ్చారో ఆ యాప్ రిజిస్టర్ చేసుకుంటుంది.

## ఈ నెల 10న తెరుచుకోనున్న కేదార్నాథ్ ధామ్



ఉత్తరాఖండ్ (**గౌతమ్ న్యూస్** ): ఉత్తరాఖండ్లోని కేదార్నాథ్ ధామ్ కేదరనాథునికి ఆదివారం నుంచి ప్రత్యేక పూజలు ప్రారంభమయ్యాయి. భక్తులకు ఈ నెల 10 నుంచి దర్శనానికి అనుమతి ఇస్తారు. ఉఖిమఠ్ లోని ఓంకారేశ్వర దేవాలయంలో భైరవనాథునికి ఆదివారం సాయంత్రం అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. పంచముఖి భోగమూర్తి పల్లకి యాత్ర సోమవారం ఉఖిమఠ్లోని ఓంకారేశ్వర దేవాలయం నుంచి ప్రారంభమైంది. ఈ నెల 9న కేదార్నాథ్ ధాము చేరుకుంటుంది.

## ప్రమాదవశాత్తు మంటలో పడి రైతు మృతి

చెన్నారావుపేట (గౌతమ్ న్యూస్ ) : వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం పాపయ్యపేటలో విషాదం చోటు చేసుకుంది. గురువారం పాపయ్యపేట గ్రామంలో వ్యవసాయ బావి వద్ద మొక్కజొన్న చొప్ప కాలపెడుతుండగా ప్రమాదవశాత్తు అందులో పడి అల్లంనేని పాపారావు అనే రైతు మృతి చెందారు. మంటలో పడిన సమయంలో ఎవరు గమనించకపోవడం, మృతుడికి బీపీ ఎక్కువై మంటలో పడి చనిపోయారని స్థానికులు తెలిపారు.

## బిజెపి ప్రభంజనాన్ని ఎవరు ఆపలేరు!!

### బిజెపి రాష్ట్ర నాయకులు మున్నూరు రవీందర్!!



నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(**గౌతమ్ న్యూస్** ): కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ప్రభంజనాన్ని ఎవరు ఆపలేరని బిజెపి రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ సీనియర్ న్యాయవాది మున్నూరు రవీందర్ అన్నారు, గురువారం ఆయన గౌతమ్ న్యూస్ ఛానల్ తో మాట్లాడుతూ భారతదేశాన్ని 10 సంవత్సరాల పరిపాలనలో నరేంద్ర మోడీ చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరు గుర్తు పెట్టుకోవాలని ఆయన ఈ సందర్భంగా చెప్పారు, బిజెపి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను గత టిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో పేద ప్రజలకు దరిచేరకుండా గత ప్రభుత్వం నిలువున దోపిడీ చేసిందని అందుకే గత అసెంబ్లీ ఎన్నికల్లో టిఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు గుణపాఠం చెప్పారని ఆయన అన్నారు, రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావడం ఖాయం తెలంగాణ అసెంబ్లీ భవన పైన బీజేపీ జెండా ఎగరడం ఖాయం అన్నారు, కాంగ్రెస్ పార్టీ ఈ రాష్ట్రంలో దేశంలో ఏనాడో కనుమరుగైపోయిందని ఆ పార్టీ రాష్ట్రంలో దేశంలో అధికారంలో ఉండే హక్కు లేదని తెలంగాణ రాష్ట్రంలో 17 పార్లమెంటు నియోజక వర్గాల్లో 15 స్థానాలు బిజెపి పార్టీ గెలవడం ఖాయమని అన్నారు, కేంద్రంలో మూడోసారి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పట్టాభిషేకం కోసం ప్రజలు బ్రహ్మరథ పడుతున్నారని ఎక్కడ చూసినా నిరుద్యోగ యువతి యువకులతో పాటు రైతులు మహిళలు పెద్ద సంఖ్యలో భారతీయ జనతా పార్టీని పార్లమెంట్ ఎన్నికల్లో గెలిపించడం తథ్యం అన్నారు, ఇప్పటికైనా టిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కేంద్ర ప్రభుత్వంలో ఉన్న బిజెపి ప్రభుత్వాన్ని చూసి బుద్ధి తెచ్చుకోవాలని ఆయన హితావ్ పలికారు, తప్పుడు ఆరోపణలు చేయడం నరేంద్ర మోడీ సంక్షేమ పథకాలను ప్రజలకు అందకుండా చేసిన ప్రభుత్వానికి ప్రభుత్వాలకు గుణపాఠం తప్పదు అన్నారు.

# కాంగ్రెస్ వల్లే అభివృద్ధి సాధ్యం

## ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి



వరంగల్ (**గౌతమ్ న్యూస్** ): కాంగ్రెస్ వల్లే అభివృద్ధి సాధ్యమని బీఆర్ఎస్, బిజెపిలకు ఓటు వేస్తే భవిష్యత్తు అంధకారమవుతుందని కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య ని గెలిపించి కేంద్రంలో రాహుల్ గాంధీని ప్రధానిగా చేయాలని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి కోరారు. గురువారం సంగెం మండలంలోని, ఎల్గూర్ రంగంపేట,సంగెం, చింతలపల్లి ఎంపీటీసీ పరిధిలోని గ్రామాల కాంగ్రెస్ పార్టీ వరంగల్ పార్లమెంట్ బూత్ స్థాయి సన్నాహక సమావేశాలు నిర్వహించారు. ఈ సమావేశాలలో ముఖ్యఅతిథిలుగా, పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ,కూడా ఛైర్మన్ శ్రీ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ,మాజీ ఎమ్మెల్యే మోలుగురి బిక్షపతి గారు,రాష్ట్ర నాయకులు గన్నోజు శ్రీనివాసా చారి , రమణా నాయాక్ పాల్గొని ప్రసంగించారు. ఈ సమావేశాలలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్



రెడ్డి మాట్లాడుతూ పది సంవత్సరాల పాలనలో బిజెపి, బీ ఆర్ ఎస్ పార్టీలు ప్రజలుకు ఇచ్చిన వాగ్దానాలను మరిచి గత పది సంవత్సరాల కాలంలో ప్రజలను మోసం చేశారని ఆ పార్టీలను గత శాసన సభ ఎన్నికలలో బుద్ధి చెప్పారని అన్నారు. తెలంగాణ ద్రోహుల పార్టీ బీఆర్ఎస్ అని సమైక్యాంధ్రలో జరిగిన దోపిడి కంటే తెలంగాణ రాష్ట్రంలో అన్ని వనరులను బీఆర్ఎస్ నాయకులు దోచుకున్నారని అందుకే గత శాసనసభ ఎన్నికలలో ఆ పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెప్పారని అన్నారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణా రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కేసీఆర్ గత పది సంవత్సరాలు పాలనలో 16వేల కోట్ల మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని ఏడు లక్షల కోట్ల అప్పుల రాష్ట్రంగా మార్చారని బీఆర్ఎస్, బిజెపిలకు ఓటు వేస్తే మన భవిష్యత్తు మన పిల్లల భవిష్యత్తు మనమే నాశనం చేసుకున్న వారు అవుతామని ఏ పార్టీ అయితే ప్రజలకు మేలు జరుగుతుందో వాస్తవాలను తెలుసుకొని ఆలోచించి ఓటు వేయాలని కోరారు కార్యకర్తల కష్టంతో ప్రజల ఆశీర్వాదంతో తాను ఎమ్మెల్యే గా గెలిచాననీ పరకాల ప్రజల రుణం తీర్చుకుంటానని కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా నిస్వార్ధంగా పని చేసి నియోజక వర్గ అభివృద్ధికి అంకితమై పనిచేస్తానని అన్నారు. కాంగ్రెస్ అంటే సంక్షేమ ఫలాలను ప్రజలకు అందించే పార్టీ అని, గతంలో పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, భూ పంపిణీ, ఉపాదిహామీ, తదితర అనేక ఫలాలను అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీదని చెప్పారు. గత పది సంవత్సరాలుగా ఎన్నో ఒడుదొడుకులను ఓర్చుకొని పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలకు తగిన ప్రాధాన్యత ఉంటుందని పార్టీకి సేవలు చేసిన కార్యకర్తకు పార్టీలో తగిన గుర్తింపు ఉంటుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి ప్రజలకు వివరించాలని సూచించారు. బీజేపీ పార్టీ రైతుల సంక్షేమాన్ని మరిచి కార్పొరేట్ సంస్థల కోసం పనిచేస్తున్న పార్టీ అని కాంగ్రెస్ పార్టీ పేద ప్రజల కోసం పనిచేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలో ఉన్నప్పుడు రైతులకు రుణమాఫీ చేసి పేద బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలు అందించింది కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. ఎన్నికల్లో కార్యకర్త పనితీరును బట్టే భవిష్యత్‌లో ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలకు నా అండ ఉంటుందని వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటానని అన్నారు.

# భీమిరెడ్డి పోరాట చరిత్ర మరువలేనిది : ఎంసీపీఐయూ



సూర్యపేట(**గౌతమ్ న్యూస్** ): తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు ఎంసీపీఐయూ పొలిట్ బ్యూరో సభ్యులు భీమిరెడ్డి నర్సింహ రెడ్డి చేసిన సాయుధ పోరాట చరిత్ర మరువ లేనిదని ఎంసీపీఐయూ కేంద్ర కమిటీ సభ్యులు వరికుప్పల వెంకన్న అన్నారు. గురువారం భీమిరెడ్డి నర్సింహారెడ్డి 16వ వర్ధంతిని పురస్కరించుకొని,జిల్లా కేంద్రంలోనీ 60 ఫీట్ల రోడ్డు నందు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమానికి ఎం సి పి ఐ యు సూర్యాపేట జిల్లా కార్యదర్శి షేక్ నజీర్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ భీమిరెడ్డి నరసింహారెడ్డి భూమి,భుక్తి, పేద ప్రజల విముక్తి కోసం జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో కీలక పాత్ర పోషించారనీ కొనియాడారు. వేలాది ఎకరాల భూములను పేద ప్రజలకు పంచిన చరిత్ర ఆయనకే దక్కిందన్నారు. ప్రజాక్షేత్రంలో మూడు సార్లు ఎంపీగా, రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొంది ప్రజా సమస్యలపై చట్టసభల్లో గొంతెత్తిన ధీశాలి అని గుర్తు చేశారు. ఆనాడు చాకలి ఐలమ్మ కు అండగా నిలిచి ఆమెను తెలంగాణ సాయుధ పోరాటానికి సన్నద్ధం చేసిన నాయకుడు అని చెప్పుకొచ్చారు. నేటి తరం యువత భీమిరెడ్డి నర్సింహారెడ్డి ని ఆదర్శంగా తీసుకుని రాజకీయాల్లో రాణించాలని సూచించారు. నాటి నల్లగొండ జిల్లా కరివిరాల కొత్తగూడెం లో పుట్టిన కమ్యూనిస్టు యోధుడు భీమిరెడ్డి నరసింహారెడ్డి ప్రపంచ చరిత్రలో నిలిచిపోయారని గుర్తు చేశారు శ్రీరాంసాగర్ రెండవ దశకు భీమిరెడ్డి నరసింహారెడ్డి గారి పేరు నామకరణం చేయాలని హైదరాబాదులోని ట్యాంక్ బండ్ మీద భీమిరెడ్డి విగ్రహాన్ని నెలకొల్పాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో ఎం సి పి ఐ యు జిల్లా నాయకులు మోరపాక ఉగ్రయ్య లింగంపల్లి రాజు ఓంకార్ బుల్లె ఎల్లమ్మ ఏపూరి సోమన్న, మీసాల సైదులు కార్యకర్తలు నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

# అఖిలపక్షం సతీష్ యాదవ్ సొంతం!!

## వనపర్తి లో అఖిలపక్ష సేవలు అద్భుతం!!



నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(**గౌతమ్ న్యూస్** ): వనపర్తి జిల్లాల్లో గత ప్రభుత్వంలో జరిగిన అక్రమాలతో ఇప్పటివరకు మార్పు రాని పేద విద్యార్థులు, రైతులు, మహిళలు, సామాన్య కార్మికులతో



సహా ఎదుర్కొంటున్న సమస్యల పైన వనపర్తి జిల్లా కేంద్రంలో చెందిన అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు మాజీ కౌన్సిలర్ సతీష్ యాదవ్ ప్రజల పక్షాన ప్రజా పోరాటాలు చేస్తూ పేద బడుగు బలహీన వర్గాల ప్రజల గుండెల్లో గూడు కట్టుకున్నారు, ఉన్నది ఉన్నట్లు లేనిది లేనట్లు ముక్క సూటిగా ప్రశ్నించే వ్యక్తిగా సతీష్ యాదవ్ కు పేరు ఉంది, వనపర్తి జిల్లాలో ప్రధాన సమస్యల పైన ఆయన పోరాటలు రాజీలేని ఉద్యమాలు అద్భుతం, తెలంగాణ రాష్ట్రంలోని మొట్టమొదటి పాలిటెక్నిక్ కళాశాల నూతన భవనం కోసం ప్రభుత్వం వెంటనే నిధులు మంజూరు చేయాలని ఆయన చేసిన పోరాటాల ఫలితంగా ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించింది, అంతేకాక వనపర్తి జిల్లాలో ఒకనాటి పాత బస్టాండ్ చరిత్ర తిరగరాసిన వనపర్తి డిపో తో పాటు పాత బస్టాండ్ కున్న విలువ సతీష్ యాదవ్ ప్రజలకు వివరిస్తూ పాత బస్టాండ్ ను వెంటనే పునర్ ప్రారంభించాలని డిమాండ్ చేశారు, అంతేకాక ప్రభుత్వ గురుకుల పాఠశాలలు , జూనియర్ కళాశాల తో పాటు డిగ్రీ కళాశాలలు రేకుల షెడ్లలో జిల్లా కేంద్రానికి దూరంలో చిట్టడవుల్లో పేద విద్యార్థులు అరకుర వసతుల మధ్యన రేకుల షెడ్లలో చదువుకుంటున్న విషయాన్ని కూడా ఆయన బయటపెట్టారు, కోట్ల రూపాయల నిధులు ఖర్చు చేసి అనవసరమైన ప్రభుత్వ భవనాలను నిర్మించి పేద విద్యార్థులకు చదువుకోవడానికి కనీసం సొంత భవనాలను ఎందుకు నిర్మించలేదని ఆయన ప్రశ్నించారు, విష సర్పాల మధ్యన పేద విద్యార్థుల ప్రాణాలు కోల్పోతున్నారని ఎలాంటి వసతులు లేని గురుకుల పాఠశాలను కళాశాలలను తక్షణమే సొంత భవనాలు నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు, వనపర్తి జిల్లా కేంద్రంలో ప్రధాన సమస్యగా ఉన్న రోడ్ల విస్తరణ కూడా వెంటనే చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు, ప్రజల కోసం ప్రజల పక్షాన నిరంతరం నిలువ నీడ లేకుండా పనిచేస్తున్న సతీష్ యాదవ్ పక్షాన ప్రజలు జై కొదుతున్నారు, ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని ప్రజా సమస్యల పైన పేద ప్రజలను సమస్యల పైన వనపర్తిలో పెండింగ్లో ఉన్న సమస్యల పైన దృష్టి పెట్టి యుద్ధ ప్రాతిపదికన పని చేయాలని ఆయన డిమాండ్ చేశారు,

# టిఆర్ఎస్ పార్టీ ముమ్మర ప్రచారం!!

## కాంగ్రెస్ పార్టీ ఓటమి ఖాయం!!

### టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ వెల్లడి!!

నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(**గౌతమ్ న్యూస్** ): పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓటమి ఖాయమని టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మాజీ మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్ అన్నారు, వనపర్తి



మండలంలోని అంకూర్ చిట్యాల, తదితర గ్రామాల్లో టిఆర్ఎస్ పార్టీ



అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గెలుపు కోసం ప్రజలు కంకణం కట్టుకున్నారని వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ నుంచి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పార్లమెంటులో ఎంపీ అభ్యర్థిగా తెలంగాణ రాష్ట్ర ప్రజల కష్టాలు నష్టాలను ముఖ్యంగా నాగర్కర్నూల్ జిల్లా పార్లమెంట్ నియోజకవర్గంలోని వనపర్తి, అల్లంపూర్ ,గద్వాల, కల్వకుర్తి, అచ్చంపేట ,నాగర్ కర్నూల్ నియోజకవర్గాలలోని ప్రజా సమస్యలను రైతు సమస్యలను నిరుద్యోగ సమస్యలను గళం విప్పి ప్రశ్నించే గొంతుగా టిఆర్ఎస్ పార్టీ నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పని చేస్తారని ఆయన అన్నారు, వనపర్తి నియోజకవర్గం లో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థికి భారీ మెజార్టీ వస్తుందని కాంగ్రెస్ పార్టీ బిజెపి పార్టీలను బొంద పెట్టక తప్పదని ఆయన అన్నారు, తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయలేక రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు చరమగీతం పాడక తప్పదని ఆయన హెచ్చరించారు, రాష్ట్ర మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి హయాంలో వనపర్తి నియోజకవర్గం ఎంతో అభివృద్ధి సాధించిందని గట్టు యాదవ్ అన్నారు, చేతగాని హామీ ఇచ్చి కాంగ్రెస్ పార్టీ సతమతమవుతుందని ఆయన ఎద్దేవా చేశారు, వనపర్తి నియోజకవర్గంలో పాటు వనపర్తి జిల్లా కేంద్రంలో కూడా ప్రతి వార్డుల్లో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం కార్యకర్తలు ప్రజలు విస్తృత ప్రచారం చేస్తున్నారని ఆయన అన్నారు,

## కాంగ్రెస్ పార్టీని గెలిపించండి జీవన్ రెడ్డి గారిని ఆశీర్వదించండి



మల్లపూర్ (**గౌతమ్ న్యూస్** ): నిజామాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీ జీవన్ రెడ్డి గారిని గెలిపించాలని మల్లపూర్ మండల్ పాత ధామ్ రాజ్ పల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీల దగ్గరికి వెళ్లి ప్రచారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో బీసీ సెల్ జిల్లా జనరల్ సెక్రెటరీ బోయిని హన్మాండ్లు పలుగొన్నారు వారు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకాన్ని తెచ్చింది కాంగ్రెస్ పార్టీ అని ఉపాది హామీ కూలీలకు త్వరలోనే 400 రూపాయలు ఇస్తుందని మహిళలకు ఆర్టీసీ బస్సు ఫ్రీగా ఇస్తున్నామని కరెంటు ఫ్రీగా ఇస్తున్నమని ప్రజలకు ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ సబ్బండ వర్గాల కోసం ఆలోచించే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని కులమాతాలకు అతీతంగా పాలించే సత్తా ఉన్న పార్టీ కాంగ్రెస్ పార్టీ అని రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే లక్ష్యమని జీవన్ రెడ్డి గారిని బారి మెజారిటీతో గెలిపించాలని తెలిపారు

## పాత ధామ్ రాజ్ పల్లి పందుకున్న ప్రచారం



మల్లపూర్ (**గౌతమ్ న్యూస్** ): మల్లపూర్ మండల్ పాత ధామ్ రాజ్ పల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అద్వర్యం లో ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి కి చేతి గుర్తు కు ఓటు వేయాలని ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు

## పోరిక బలరాం నాయక్ గెలుపు తథ్యం

### సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు గుగులోత్ రాంచందర్.



టేకులపల్లి (**గౌతమ్ న్యూస్** ): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలంలోని సిపిఐ పార్టీ గ్రామ శాఖలలో మహబూబాబాద్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థిగా పో రిక బలరాం నాయక్ గెలుపును ఏ శక్తి అడ్డుకోలేరు. సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కౌన్సిల్ సభ్యుడు గుగులోత్ రామ్ చందర్. గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పని పనిచేయాలి. మోడీ నిరంకుశ పాలనకు చరమగీతం పాడి ఇండియా కుటుమిని గెలిపిద్దాం. ఎంపీ అభ్యర్థి బలరాం నాయక్ గారి విజయం కోసం సిపిఐ విస్తృత ప్రచారం చేయాలి. సిపిఐ. సిపిఎం. టీజేఎస్ బలపరిచిన ఇండియా కూటమి కాంగ్రెస్ అభ్యర్థిగా పోరిక బలరాం నాయక్ గారి గెలుపును మతతత్వ శక్తులకు దానికి పరోక్షంగా సహకరించే శక్తులు అడ్డుకోలేవని జి రామ్ చందర్ అన్నారు. దేశ ప్రజలను మోసం చేసిన మోడీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు. అని పదేళ్ల మోడీ పాలన ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు అప్పనంగా కట్టబెట్టడంతోనే సాగిందని అన్నారు. కులాలు మతాల మధ్య చిచ్చు పెడుతూ అబ్బం గడుపుతున్నారని అన్నారు. రైతు కార్మిక వ్యతిరేక చట్టాలను పార్లమెంట్ సాక్షిగా బిజెపి ప్రభుత్వం మోసం పరోక్షంగా సహకరించిన టిఆర్ఎస్ కు ఓటేస్తే బిజెపికి వేసినట్టేనని ప్రజలు అప్రమత్తంగా ఈ దేశ ప్రయోజనాల కోసం అభివృద్ధి కోసం పాటుపడే ఇండియా కూటమి అభ్యర్థులకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కేంద్రంలోని బిజెపి సర్కార్ అనేక పోరాటాలతో సాధించిన కార్మిక చట్టాలను సవరించి యజమాన్య లకు కార్పొరేట్ సంస్థలకు పెట్టుబడిదారులకు అనుకూలంగా మార్చేందుకు కుట్ర చేస్తుందని ఆరోపించారు. బలరాం నాయక్ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని ప్రతి బూతులలో ప్రతి ఓటర్లు కలిసి మోడీ నిరంకాషా పాలనపై చైతన్య పరచాలని పిలుపునిచ్చారు.

## కామ్రేడ్ మోకాళ్ళ మురళీకృష్ణ కుండ గుర్తుపై ఓట్లేసి గెలిపించాలని ప్రచారం



టేకులపల్లి (**గౌతమ్ న్యూస్** ): పార్లమెంటు ఎన్నికల్లో మహబూబాబాద్ పార్లమెంటు స్థానానికి పోటీచేస్తున్న సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ పార్టీల అభ్యర్థి కామ్రేడ్ మోకాళ్ళ మురళీకృష్ణ కుండ గుర్తుపై ఓట్లేసి గెలిపించాలని సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఇల్లందు డివిజన్ నాయకులు ఎట్టి నరసింహారావు పిలుపునిచ్చారు.గురువారం టేకులపల్లి మండలం బోడు పంచాయతీ ఒడ్డుగూడెంలో ఉపాధి హామీ కూలీల వద్ద నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.కేంద్రంలో మతోన్మాద బిజెపి ప్రభుత్వం కార్మిక, రైతాంగ,ప్రజావ్యతిరేక చట్టాలను తీసుకొచ్చి అన్నీ రంగాలని నిర్వీర్యం చేసే కుట్ర చేస్తున్నదని,ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించి దేశ సంపదను బహుళ జాతి కంపెనీలకు అప్పనంగా దోచిపెడుతుందని విమర్శించారు. పార్లమెంటు ఎన్నికల్లో ఫాసిస్ట్ ఆర్ఎస్ఎస్- బిజెపిలను ఓడించాలని కోరారు. గత ఐదు దశాబ్దాలుగాభూమి భుక్తి విముక్తి కై ప్రజల తరపున నిస్వార్ధంగా అనేక ప్రజా సమస్యలపై పోరాడి ఎందరో విప్లవ వీరులు తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించారని వారి త్యాగాల బాటలో పోరాడుతున్న సిపిఐ (ఎం-ఎల్)న్యూ డెమోక్రసీఅభ్యర్థి కామ్రేడ్ మోకాళ్ళ మురళి కృష్ణ కుండ గుర్తు పై ఓట్లేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో చింత మంగమ్మ, చింత పాపారావు, చింత కృష్ణ, కుంజ నాగేశ్వరరావు, చింత బాలకృష్ణ,పూనెం మనుమంతరావు, పూనెం కృష్ణ, పూనెం సామ్రాట్, కల్తీ లక్ష్మీనారాయణ,పూనెం బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## బలరాం నాయక్ గెలుపును కాంక్షిస్తూ ప్రచారం నిర్వహించిన మండల నాయకులు



టేకులపల్లి (**గౌతమ్ న్యూస్** ): ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య,జిల్లా కాంగ్రెస్ నాయకుడు కోరం సురేందర్ ఆదేశానుసారం మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ గెలుపును కాంక్షిస్తూ నేడు మండల కాంగ్రెస్ నేతలుప్రచారంనిర్వహించారు.ఈసందర్భంగా ఈనెల 13వ తేదీన జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో బ్యాలెట్ పేపర్ వరుస సంఖ్య 4లో గల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చేతి గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి భారీమెజారిటీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు బండ్ల రజినీ,నియోజకవర్గ మైనారిటీ నాయకులు అఫ్రోజ్,మాజీ సర్పంచ్ ఇస్లావత్ రెడ్యా నాయక్,మాజీ మండలాధ్యక్షులు బండ్ల శ్రీనివాస్,నాయకులు నర్సింగ్ లక్షయ్య,మూడ్ సంజయ్,రావూరి సతీష్,ధర్మ,రజియా,గాంధీ, పాల్గొన్నారు...

# నైతిక విలువ లేని నాయకులు!!

## మాట వినని ఓటర్లు!!

## విలువ పోగొట్టుకున్న చోటా నాయకులు!!



నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(**గౌతమ్ న్యూస్** ): పార్లమెంటు ఎన్నికలు సమీపిస్తున్నప్పటికీ ప్రచారంలో పాల్గొంటున్న టిఆర్ఎస్ కాంగ్రెస్ బిజెపి పార్టీల నాయకులను చోటా నాయకులుగా మాట తప్పుతున్న నాయకులుగా ప్రజలు విస్మరిస్తున్నారు, గత నెల రోజుల నుంచి ప్రచారం చేస్తున్నప్పటికీ కేవలం మొక్కుబడిగా వంతుకు గంతేస్తున్నారు నాయకులు, ఎక్కడ చూసినా అదే తంతు కొనసాగుతుందని ప్రజలు విమర్శిస్తున్నారు, ఎవరో చెప్తే ఓటు వేసే పరిస్థితిలో మేము లేమని ప్రజలు నాయకులను నిలదీస్తున్నారు, పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా టిఆర్ఎస్, బిజెపి కాంగ్రెస్ ,పార్టీలకు చెందిన అభ్యర్థులు ఆయా నియోజకవర్గాల్లోని ఎమ్మెల్యేలతో పాటు తెలిసి తెలవక సెకండ్ క్యాడర్ నాయకులుగా చలామణి అవుతున్న మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు, మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లతో సహా గ్రామీణ ప్రాంతాలలో మాజీ సర్పంచులు ఎంపీటీసీలు, ఉపసర్పంచులు వార్డ్ నెంబర్లు ప్రచారంలో ఓటు వేయమని ప్రజలను అడగడానికి మొఖం లేక వెనకంజ వేస్తూ మొక్కుబడిగా పేరు ప్రతిష్టలు పోగొట్టుకోకుండా పబ్బం గడుపుకుంటున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు, గద్దర్ చొక్కా ధరించినంత మాత్రాన వాళ్ల ఇంట్లో సొంత భార్య కూడా ఓటు వేయడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు, ఎక్కడ చూసినా ప్రజలు మధ్య వర్తులను నమ్మే పరిస్థితుల్లో లేరు ఎన్నికలు వస్తే చాలు పగటి వేషగాల లాగా బిచ్చగాళ్ళ లాగా ప్రజల ముందుకు వచ్చి నాటకాలు ఆడుతున్న సెకండ్ క్యాడర్ నాయకులను ప్రజలు విస్మరిస్తూ తరిమికొడుతున్నారు, ఎన్నికల కోసం కోట్ల రూపాయల ఖర్చు చేస్తున్నప్పటికీ ఆ డబ్బు దండుకొని వాళ్ళ కుటుంబాలు వాళ్ళ జీవితాలు గడుపుకోవడానికి కిందిస్థాయి నాయకులు పనిచేస్తున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు, చిత్తశుద్ధి లేని నాయకులు మాటకు విలువ లేని మానవత్వం లేని నాయకులు ఈ ప్రజలకు ఏమాత్రం పనికిరారని ఎప్పుడూ కూడా రాబోయే రోజుల్లో కూడా ప్రజలు విస్మరించడానికి



సిద్ధంగా ఉన్నారు, రోజురోజుకు ప్రజల్లో చైతన్యం పెరిగింది సోషల్ మీడియా రంగంలోకి దిగింది అయినా కూడా గ్రామీణ ప్రాంతాలతో సహితం పట్టణ ప్రాంతాల్లో కూడా కింది స్థాయి నాయకులు ఖద్దరు చొక్కా ధరించి నేనే ఎమ్మెల్యేను నేను చెప్పిందే వేదం మీ పనులు చేస్తాను రకరకాల డొంకతిరుడు మాటలు చెప్పినా కూడా ప్రజలు తిరగబడి కొడుతున్నారు, ఈ సంఘటనలు ప్రతిరోజు జరుగుతున్నప్పటికీ గోప్యంగా ఉంచుతున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు, రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో ఈ చోటామోటా నాయకుల భరతం పట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నట్లు హెచ్చరించారు, పలుకుబడి లేదు పది రూపాయలు జోబులో ఉండవు కానీ రాజకీయంలో మాత్రం ముందర ముందర ఉంటూ మంత్రులకు ఎమ్మెల్యేలకు చెక్కభజన చేస్తున్న నాయకులను ప్రజలు ఎప్పటికీ నమ్మరు ప్రజలు అమాయకులు కారు అందుకే పది సంవత్సరాలు ఈ రాష్ట్రాన్ని పరిపాలించిన కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దింపి కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టడం కారణమదే కాంగ్రెస్ పార్టీ కూడా నీటి మాలిన పనులు చేస్తే రాబోయే ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీకి పట్టిన గతి పట్టక తప్పదని ప్రజలు హెచ్చరిస్తున్నారు, ఏది ఏమైనప్పటికీ పార్లమెంటు ఎన్నికల్లో ఎక్కడ చూసినా గ్రామాలలో యువతీ యువకులు దేశ ప్రధానిగా నరేంద్ర మోడీ మూడోసారి కొనసాగాలని కంకణం కట్టుకొని దేశ భవిష్యత్తు కోసం విజ్ఞానవంతులైన మేధావులు విద్యార్థులు బిజెపి పార్టీ వైపు మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తుంది, ఏది ఏమైనప్పటికీ పార్లమెంట్ ఎన్నికల తర్వాత ఎవరి భవిష్యత్తు ఎలా ఉంటుందో ప్రజలు తమ ఓటుతో బుద్ధి చెప్పే రోజులు సమీపిస్తున్నాయి,

# గ్రామాలకు చేరుకున్న మద్యం!!

## ఖాళీ అయిన వైన్ షాపులు!!

నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(**గౌతమ్ న్యూస్** ): పార్లమెంట్ ఎన్నికలు దేశ రాజకీయాల జీవిత చరిత్రను మార్చే ఈ ఎన్నికల కీలకం ఈనెల 13 జరిగే ఎన్నికల కొరకు ఇప్పటినుంచే వైన్ షాపులో బార్ అండ్ రెస్టారెంట్ లో మందు బాబుల కోసం ఓటర్లను గాలం వెయ్యడానికి మద్యమానికి తరలిస్తున్నారు, రాత్రి 8 గంటల



సమయంలో వైన్ షాపుల నుంచి మధ్యమాని అక్రమంగా తరలిస్తున్నప్పటికీ సంబంధిత డిపార్ట్మెంట్ ఎక్సైజ్ శాఖ పోలీస్ శాఖ నిద్రమత్తులో చూసి చూడనట్టు వదిలిపెడుతున్నారని విమర్శలు




వస్తున్నాయి, ఉన్నది ఉన్నట్లు లేని లేనట్లు మాట్లాడే వ్యక్తుల పట్ల జీర్ణించుకోలేక కొంతమంది తప్పుడు ఆరోపణలు పక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ప్రజలు అంటున్నారు, వాళ్ల జీవితాల కోసం ప్రజల జీవితాలు నాశనం చేస్తున్నారని విమర్శలు కూడా వస్తున్నాయి, ఎన్నికల ముందు అక్రమం మద్యం, తరలిపోతున్న కోట్ల రూపాయల ధనాన్ని మరో పక్క మద్యమాన్ని పోలీసులు పట్టుకున్నప్పటికీ ఇంకా ఈ అక్రమ మద్యం అక్రమ డబ్బులు ఏరులై పారుతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు, అన్ని పార్టీలు రాజకీయ నాయకులు ఈ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు, ఇప్పటికైనా ఎన్నికలు సమంపిస్తున్న తరుణంలో దేశ భవిష్యత్తు కోసం ప్రజల ఓట్లను ప్రలోభాలకు గురి చేయకుండా ప్రతి రాజకీయ పార్టీల నాయకులు చిత్తశుద్ధితో పనిచేయాలని ప్రజలు అంటున్నారు, ముడుపులు తీసుకొని రాజకీయాలు చేస్తున్నాను రాజకీయ నాయకుల మాటలు చేష్టలు ప్రజలు విన్నే పరిస్థితుల్లో లేరని సంగతి కూడా తెలుసు, అయినా గెలుపు కోసం పోటా పోటీగా ఒకరి నుంచి మరొకరు మద్యంతో పాటు డబ్బులను కూడా సరఫరా చేస్తున్నారని ఈ విషయం పైన ఎక్సైజ్ డిపార్ట్మెంట్ నిర్లక్ష్యం ప్రధాన కారణమని తక్షణమే ఎక్సైజ్ డిపార్ట్మెంట్ అధికారులను జీవితకాలం సస్పెండ్ చేయాలని ప్రజలు కోరుతున్నారు, మోసాలకు పాల్పడే ప్రతి ప్రభుత్వ ఉద్యోగస్తుని బర్తరఫ్ చేయాలని ప్రజెంట్ డిమాండ్ చేస్తున్నారు, నీతి మాటలు మాట్లాడే నాయకులు ప్రజలకు సమాధానం చెప్పాలని ప్రజలు కోరుతున్నారు, దొంగలు దొంగలు కలిసి గట్లు పంచుకున్నట్లు తెలంగాణ రాష్ట్రంలో అదే తంతుగా పని జరుగుతుంది,

## షార్ట్ సర్క్యూట్ తో గ్యాస్ వాహనం దగ్ధం



టేకులపల్లి(**గౌతమ్ న్యూస్** ): టేకులపల్లి మండలం బిల్లుడు తండా వంతెనపై గురువారం ఇల్లందు తేజస్విని గ్యాస్ ఏజెన్సీ వారి సిలిండర్లు తరలిస్తున్న వాహనంలో మంటలు ఒక్కసారిగా చెలరేగాయి.దీంతో వాహనం పూర్తిగా కాలిపోయింది ఆ సమయంలో వాహనంలో మిగతా సిలిండర్లు ఖాళీవి కావడంతో పెను ప్రమాదం తప్పింది. వెంటనే అప్రమత్తమైన డ్రైవర్ వాహనంలో నుంచి సిలిండర్లను దించేశాడు.అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి హుటాహుటిన చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## అలుపే లేదు గెలుపే మా లక్ష్యం బిఆర్ఎస్ నాయకుల నినాదం



టేకులపల్లి(**గౌతమ్ న్యూస్** ): మాలోత్ కవిత గెలుపే ధ్యేయంగా ప్రచారంలో దూసుకుపోతున్న సులానగర్ బిఆర్ఎస్ నాయకులు. సులానగర్ గ్రామ శాఖ అధ్యక్షులు బల్లెం బిక్షం అధ్యక్షతన ఉపాధి హామీ కూలీలను కలిసిన సులానగర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు,ముఖ్య కార్యకర్తలు. బిఆర్ఎస్ పార్టీ మహబూబాబాద్ నియోజకవర్గ పార్లమెంటు అభ్యర్థి మాలోత్ కవిత గెలుపుని ఆకాంక్షిస్తూ ఈ రోజు సులానగర్ గ్రామ పంచాయితీలో ఉపాధి హామి కూలీలను కలిసి టిఆర్ఎస్అభ్యర్థి మాలోత్ కవిత కారు గుర్తుపై ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఉపాధి కూలీల నుంచి విశేష స్పందన లభించింది. పరిస్థితుల దృష్ట్యా తప్పక కారు



గుర్తుకు ఓటు వేసి కవిత గెలుపులో మేము సైతం భాగమౌతామని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టేకులపల్లి మండల నాయకులు కుమ్మరి కిరణ్,సులానగర్ గ్రామ ఉపాధ్యక్షులు బొడ్డు రాము,సులానగర్ యూత్ ప్రెసిడెంట్ గ్యార పృథ్వి,నాయకులు కొట్టే సురేష్,మాలాప్రోలు రవి,రామ్ కుమార్,కాలే వంశీ,బల్లెం సురేష్,జంగం ఏలేష్,ఉబ్బని శేఖర్ మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఓటుతో కాంగ్రెస్ కు బుద్ధి చెప్పాలి....!!

### బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి మాలోతు కవిత ను గెలిపించండి...

### మాజీ ఎమ్మెల్యే రెడ్యా నాయక్...



మహబూబాబాద్ బ్యూరో (**గౌతమ్ న్యూస్** ): ఎన్నికల్లో కాంగ్రెస్కు బుద్ధి చెప్పాలి పార్లమెంట్ ఎన్నికల్లో ఓటు ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని మాజీ ఎమ్మెల్యే రెడ్యా నాయక్ అన్నారు. గురువారం మరిపెడ మండలంలోని ఎడ్జెర్ల, గుర్రపు తండా, తండా ధర్మారం గ్రామాల్లో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి మాలోతు కవిత మద్దతుగా కారు గుర్తుకు ఓటు వేయాలని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే రెడ్యా నాయక్ మాట్లాడుతూ అమలుకాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు నెలలు గడుస్తున్నా ఏ ఒక్క హామీ అమలు చేయలేదని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం సాధ్యం కానీ హామీలు ఇచ్చి రైతులను మోసం చేసింది. ఈ ఎన్నికలలో కవితను భారీ మెజారిటీతో గెలిపించి .,ఆశీర్వదించండి అని ప్రజలను కోరారు. అనంతరం బారాస నాయకులు కోబల్ సింగ్ మాట్లాడుతూ: బారస ప్రభుత్వం హయాంలోనే తెలంగాణ అన్ని విధాలుగా అభివృద్ధి చెందిందని ,బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన మంచి పనులను ప్రజలు గుర్తుంచుకొని పార్లమెంట్ అభ్యర్థి మాలోత్ కవితను భారీ మెజారిటీతో గెలిపించాలని , ప్రజలను కోరారు ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ చైర్మన్ గుడిపూడి నవీన్, మాజీ ఎంపీపీ వెంకన్న ఎంపీపీ అరుణ రాంబాబు, సర్పంచ్ లక్ష్మీ లక్పతి, ఉప సర్పంచ్ సేల ,బారాస నాయకులు, ప్రజలు పాల్గొని సభను విజయవంతం చేశారు.





## శ్రీగుంజేడు ముసలమ్మ ఆటో యూనియన్ ఆర్థిక సహాయం



ఖానాపురం (గౌతమ్ న్యూస్ ) : శ్రీగుంజేడు ముసలమ్మ ఆటో యూనియన్ సభ్యుడు కప్పల శ్రీనివాస్ గౌడ్ ఇటీవల ఆకస్మికంగా మృతి చెందిన విషయం తెలిసిందే. శ్రీగుంజేడు ముసలమ్మ ఆటో యూనియన్ కప్పల శ్రీనివాస్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళీలు అర్పించారు. కాగా ఆయన దిశదినకర్మ కార్యక్రమంలో శ్రీ గుంజేడు ముసలమ్మ ఆటో యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు అజ్మీర శ్రీనివాస్ ,నీరటి సుధాకర్ ఆధ్వర్యంలో పదివేల రూపాయలు బాధిత కుటుంబానికి అందించారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు..

## ఓటు హక్కు వినియోగించుకున్న వరంగల్ ఆర్మీ జవాన్ సాయి రాజేంద్రప్రసాద్..



గీసుగొండ (గౌతమ్ న్యూస్) : యువత మేలుకో ప్రజాస్వామ్యం లో అత్యంత విలువైనది ఓటు..ఓటు హక్కు ఉన్న వారందరు తమ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సాయిలి రాజేంద్రప్రసాద్ పిలుపు నివ్వడం జరిగింది..నేను నా యొక్క పోస్టల్ బ్యాలెట్ ఓటు వినియోగించడం జరిగింది. ఓటు హక్కు ఉన్న ప్రతీ ఒక్కరు మీ యొక్క అమూల్యమైన ఓటు హక్కును వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను.. యువత మీ మీ ఓటు హక్కును వినియోగించుకొని 100% వోటింగ్ జరిగేలా కృషి చేయాలనీ కోరుకుంటున్నాను.

## ఎంపీ ఎన్నికల్లో కవితని భారీ మెజారిటీతో గెలిపించాలి



నర్సంపేట (గౌతమ్ న్యూస్ ): నర్సంపేట మాజి ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని మహేశ్వరం గ్రామంలో మహేశ్వరం గ్రామ బిఆర్ఎస్ కమిటీ ఆధ్వర్యంలో ఎంపీ కవితకి మద్దతుగా ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ దొంగ హామీలతో గద్దెనెక్కి ప్రజలని మోసం చేసిందని అన్నారు. ఎంపీ ఎన్నికల్లో బి ఆర్ ఎస్ కి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు చేరాల గోవర్ధన్, మండల నాయకులు మోతె పద్మనాభ రెడ్డి,మాజి వార్డ్ సభ్యులు బుస రాజు,గ్రామ నాయకులు మిరియాల రాజ్ కుమార్,ఎర్రబెల్లి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ నినాదంతో దద్దరిల్లిన దేవరాపల్లి వేలాది వైసిపి నేతలతో భారీ బైక్ ర్యాలీ



అనకాపల్లి **(గౌతమ్ న్యూస్ ):** దేవరాపల్లి, మే,09. మండల కేంద్రంలో అనకాపల్లి ఎంపీ అభ్యర్థి డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు, ఎమ్మెల్యే అభ్యర్థి అనురాధ ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించారు. వందలాది ద్విచక్రవాహనాలపై వైసీపీ శ్రేణులు వైసీపీ నినాదాలతో పలు కల్లాలలో పర్యటించిన అయన వైసిపి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం దేవారపల్లికి జరిగిన మంచిని, అభివృద్ధిని గుర్తు చేసుకుని ఓటు వేయాలని ప్రజలను కోరి రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపై వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ క్రరీ సత్యం, మండల అధ్యక్షులు బూరె బాబురావు, ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శిక్షణ పొందుతున్న ట్రైనీ ఐపీఎస్ అధికారులు సార్వత్రిక ఎన్నికల బందోబస్తు విధులు, భద్రత ఏర్పాట్లు, ఎన్నికల నియమావళి తదితర అంశాలపై అవగాహన ఉండేందుకు జిల్లాకు విచ్చేశారు



అనకాపల్లి,**(గౌతమ్ న్యూస్ ):** అనకాపల్లి జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ ఐపీఎస్ మరియు అదనపు ఎస్పీ బి.విజయభాస్కర్ లు నేషనల్ పోలీస్ అకాడమీ చెందిన 9 మంది ట్రైనీ ఐపీఎస్ ఇతర అధికారులైన అర్జున్ గుప్తా, అర్పిత్ ఆర్ పారేక్, శుభాన్సు కత్యార్, హర్షిత్ గోయల్, హుస్సేన్ లిరార్, జతిన్ జైన్, గౌతమ్ వివేకానందన్, పెమ తిన్లే మరియు వైభవ్ రావత్ లకు జిల్లాలో జరుగుతున్న ఎలక్షన్ ప్రక్రియ గూర్చి అవగాహన కల్పించారు. వీరు తేదీ.08.05.2024 నుండి 13.05.2024 వరకు అనకాపల్లి జిల్లా పరిధిలో జరిగే ఎన్నికల ప్రక్రియ గురించి తెలుసుకుంటారు. ఈ సందర్భంగా ఎలక్షన్ సెల్ మరియు పోలీస్ కంట్రోల్ రూమ్ సందర్శించడం జరిగింది. సార్వత్రిక ఎన్నికల బందోబస్తు విధులు, భద్రత ఏర్పాట్లు, ఎన్నికల నియమావళి తదితర అంశాలపై అవగాహన, శిక్షణ పొందేందుకు ట్రైనీ ఐపీఎస్ అధికారులు అనకాపల్లి జిల్లాకు వచ్చారు. జిల్లాలో సార్వత్రిక ఎన్నికల్లో బందోబస్తు విధులలో భాగంగా నియోజకవర్గంలోని స్థానిక పోలీసులు, పారా మిలటరీ దళాలతో కవాతు నిర్వహించడం, సెక్టర్ మొబైల్, ఫ్లయింగ్ స్క్వాడ్ మరియు నిఘా బృందాలతో పని చేయడం, కంట్రోల్ రూమ్, చెక్ పోస్ట్ లను, పోలింగ్ బూత్, కౌంటింగ్ సెంటర్, ఈవీఎం నిల్వ కేంద్రాలను సందర్శించడం మరియు ఎన్నికల అబ్జర్వర్, వ్యయపరిశీలక అధికారులతో సమావేశం అవుతారు. మొత్తం ఎన్నికల ప్రక్రియలో పోలింగ్ రోజు జరిగే వివిధ బందోబస్తు ఏర్పాట్లను గమనించి, నేర్చుకునేలా చేయడం, బలగాల సమీకరణ మరియు మొహరింపు, భద్రత సమస్యలను పరిష్కరించడం మరియు సివిల్ మరియు పోలీస్ పరిపాలన సమర్థవంతంగా నిర్వహించడం వంటి విషయాల్లో శిక్షణలో ట్రైనీ ఐపిఎస్ అధికారులు పాల్గొంటారు.

# తెలంగాణకు మళ్లీ వర్ష సూచన

హైదరాబాద్ (గౌతమ్ న్యూస్ ): హైదరాబాద్ వాతావరణ కేంద్రం రాగల మూడు రోజు లకు ప్రత్యేక వాతావరణ బలిటిన్‌ను విడుదల చేసింది. ఎల్లుండి వరకూ తెలంగాణలో తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు అక్కడక్కడా కురిసే అవకా శాలు ఉన్నట్టు తెలిపింది. కొన్ని జిల్లాల్లో ఉరుములు మెరుపులతో పాటుగా గంటకు 40నుండి 50కిలో మీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని వెల్లడిం చింది.ఈ నెల 14వరకూ ఇదే విధమైన వాతావరణ నెలకొంటుందని తెలిపింది. రాగల 24గంటలకు సంబం ధించి ఏడు జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరిక జారీ చేసింది. రాజన్న సిరిసిల్ల, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, వికారబాద్ ,సంగారెడ్డి,మెదక్ , నాగర్‌కర్నూలు జిల్లాల్లో ఉరుములు మెరుపులు ఈదురు గాలులతో కూడి వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నట్టు హెచ్చరించింది. మరో పది జిల్లాలకు ఎల్లో హెచ్చరిక జారీ చేసింది. మారిన వాతావరణ పరిస్థి తులను దృష్టిలో ఉంచుకుని హైదరాబాద్ వాతావరణ కేంద్రం గ్రేటర్ హైదరాబా ద్‌తోపాటు పరిసర జిల్లా లకు ప్రత్యేక వెదర్ బిలిటిన్ విడుదల చేసింది. రాగల 24గంటల పాటు సాధార ణంగా ఆకాశం మేఘావృత మై ఉంటుంది. నగరంలోని కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుండి ఒక మోస్త రు వర్షాలు ఉరుములు , మెరుపులతో కూడి జల్లులు కురిసే అవాకాశాలు ఉన్నాయి. ఉష్ణోగ్రతలు గరిష్టంగా 37డిగ్రీలు , కనిష్టంగా 24డిగ్రీలు ,గాలి వేగం గంటకు 10నుండి 40కిలోమీటర్ల వరకూ వీచే అవకాశం ఉందని వాతవ రణ కేంద్రం వెల్లడించింది. ఆ తర్వాత రాగల 48 గంటల్లో కూడా సాధార ణంగా ఆకాశం మేఘావృ తమై వుంటుంది. నగరంలో కొన్ని ప్రాంతాల్లో తేలిక పాటి నుంచి మోస్తరు వర్షం , ఉరు ములతో కూడిన జల్లులు కురిఏ అవకాశం ఉంటుం దని వెల్లడించింది. బికనూర్‌లో 32.5మి.మి వర్షం.. రాష్ట్రంలో నిన్న బుధవారం పలు ప్రాంతాల్లో తేలిక పాటి నుంచి ఒక మోస్తరు వర్షం కురిసింది. అత్యధికంగా కామారెడ్డి జిల్లా బికనూర్‌లో 32.5 మి.మి , దోమకొండలో 21మి.మి వర్షం కురిసింది. సంగారెడ్డి జిల్లా జరాసంధలో 26.5, సిద్దిపేట జిల్లా కట్కూర్‌లో 12.8 మి.మి వర్షం కురిసింది. వికారబాద్, నిజామాబాద్, పెద్దపల్లి, ములుగు తదితర జిల్లాల్లో కూడ అక్కడక్కడా తేలికపాటి వర్షాలు కురిశాయి.



## అనకాపల్లి జివిఎంసి 82వ వార్డు ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న కార్పొరేటర్ మందపాటి సునీతా జానకిరామరాజు




అనకాపల్లి**(గౌతమ్ న్యూస్ ):** జీవీఎంసీ 82 వార్డు లో కార్పొరేటర్ మందపాటి సునీత జానకిరామరాజు ఆధ్వర్యంలో వైఎస్సార్ సిపి పార్టీ కే ఓటు వేయాలని ఇంటింటికి ఎన్నికల ప్రచారం గురువారం నర్సింగ రావు పేటలో దుర్గాదేవి లాడ్జి వీధి, చవితిల వీధిలో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్ కుమార్, పార్లమెంట్ అభ్యర్థి బూడి ముత్యాల నాయుడు కు మద్దతుగా ప్రచారం చేశారు. ఈ కార్యక్రమం ముఖ్య అతిథిగా పార్లమెంటు సభ్యురాలు బి శెట్టి వెంకట సత్యవతి, ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్ కుమార్ పాల్గొని వాణిజ్యసమదాలకు, ఇంటింటికి వెళ్లి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఆమె ప్రజలను కోరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. కార్పొరేట్ విద్య మెరుగైన వైద్యం పేదలకు అందాలంటే మరల జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రావాలని ఆయన ప్రజలను కోరారు. రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో.వైఎస్ఆర్సిపి నాయకులు. డాక్టర్ రామ్మూర్తి గైపురి రాజు,, కోంద్రం సత్తిబాబు, పలకా రాము, పలకా సత్యనారాయణ, కోన ఉమా, ప్రభాస్ శ్రీనివాస్, పాలికి కొండబాబు, ఎస్ జె మోహన్, చిం తా అంజి, సాలపు రమణ, కోటపాటి శివ, ఈతలపాక శివ, పేరూరు కళ్యాణ్, మొల్లేటి మూర్తి, కడిపి శెట్టి సతీష్, మొగులపల్లి సుబ్బారావు, గుండా రమేష్ గుప్తా, ఈతలపాక సత్యనారాయణ సోమోదుల హేమ, డొంక సత్తిబాబు, పార్టీ నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు

## మొక్కజొన్న చేను వద్ద ప్రమాదవశాత్తు మరణించిన "అల్లంనేని పాపారావు" రైతు...



నర్సంపేట **(గౌతమ్ న్యూస్ ):** సంఘటన స్థలానికి చేరుకుని మృతున్ని సందర్శించి, అతని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి చెన్నారావుపేట మండలం పాపయ్యపేట గ్రామంలోని "అల్లంనేని పాపారావు" రైతు తన మొక్కజొన్న పొలం వద్ద పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదం జరిగి అతను మరణించడం జరిగింది.. విషయం తెలిసిన వెంటనే గౌరవ మాజీ శాసనసభ్యులు, బిఆర్ఎస్ నేత పెద్ది సుదర్శన్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని మరణించిన రైతు భౌతికకాయాన్ని సందర్శించి అతని కుటుంబాన్ని ఓదార్చడం జరిగింది. మండల కన్వీనర్ బుర్రి తిరుపతి, మాజీ ఎంపీపీ జక్క అశోక్ యాదవ్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు బాల్నే వెంకన్న, క్లస్టర్ బాధ్యులు బద్దు నాయక్, గ్రామ పార్టీ అధ్యక్షులు, ఎంపిటిసి తదితరులు ఉన్నారు.



## జగన్ మోహన్ రెడ్డికి మరొక అవకాశం ఇస్తే ఉత్తరాంధ్రను ఏడారిగా చేసేస్తాడు ...

టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి అధికారంలోకి రాగానే నిత్యావసర వస్తువుల ధరలు నియంత్రిస్తాం ...

భావితరాల భవిష్యత్తు కోసమే కూటమి పార్టీలను ప్రజలు గెలిపించండి ...

డబుల్ ఇంజిన్ సర్కారును గెలిపిస్తే రాష్ట్రం సమగ్ర అభివృద్ధి చెందుతుంది - మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి పీలా గోవింద సత్యనారాయణ ....



అనకాపల్లి **(గౌతమ్ న్యూస్ ):** అనకాపల్లి మండలంలోని భట్లపూడి, మారేడుపూడి, శంకరం గ్రామాలలో ఉపాధి హామీ కూలీలతో జరిగిన ఎన్నికల ప్రచార కార్యక్రమంలోలి మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి లిపీలా గోవింద సత్యనారాయణ లి పాల్గొన్నారు.ఈ సంధర్భంగా గాజు గ్లాసు గుర్తుపై ఓటు వేసి ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి కొణతాల రామకృష్ణ నీ, కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి ఉమ్మడి పార్లమెంటు అభ్యర్థి సీఎం రమేష్ నీ అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.కూటమి అధికారంలోకి వస్తే సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు అందిస్తామని అన్నారు.

## బిఆర్ఎస్ కు రోజులు దగ్గర పడ్డాయి




నల్లబెల్లి **(గౌతమ్ న్యూస్ ):** తెలంగాణలో టిఆర్ఎస్ పార్టీకి రోజులు దగ్గర పడ్డాయని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు నర్సంపేట నియోజకవర్గం లోని నల్లబెల్లి నెక్కొండ మండలాల్లోని పలు గ్రామాలకు చెందిన బి.ఆర్.ఎస్ కార్యకర్తలు బుధవారం ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. నల్లబెల్లి మండలం గుండ్లపహాడ్ , బజ్జు తండా ,రంగాపురం, గొల్లపల్లి , లెంకపల్లి, గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ కి చెందిన 40 కుటుంబాలు రాజీనామా చేసి మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. నెక్కొండ మండలం మడిపల్లి కి చెందిన పలువురు నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇచ్చిన హామీలను అమలు చేస్తున్న పార్టీ కాంగ్రెస్ అని మహబూబాబాద్ ఎంపీ అభ్యర్థి బలరాం నాయక్ ను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యుడు సోమిరెడ్డి రంజిత్ రెడ్డి ,మండల ప్రెసిడెంట్ అశోక్, నాయకులు తిరుపతిరెడ్డి ,జీవుల ,సంతోష్, తదితరులు పాల్గొన్నారు.


## అమావాస్య సందర్భంగా బగలాముఖి శక్తిపీఠం లో హెూమం ప్రత్యేక పూజలు !

స్వర్గీయ రంగ రాములు చంద్రకళ గుప్తా జ్ఞాపకార్థం!!

రంగ సురేష్, రంగ శ్రీకాంత్ గుప్తా ఆధ్వర్యంలో అన్నదానం!!!




నర్సాపూర్ **(గౌతమ్ న్యూస్ ):** శివంపేట మండల కేంద్రంలో నూతనంగా నిర్మితమైన అత్యంగ శక్తి వంతమైన పీఠంలో ఒకటైన బగలాముఖి శక్తిపీఠంలో అమావాస్య సందర్భంగా శ్రీ భగలాముఖి అమ్మవారి ఉపాసకులు వెంకటేశ్వర శర్మ ఆదేశానుసారం మేరకు సంతోష్ శర్మ ఆధ్వర్యంలో బగలాముఖి ట్రస్ట్ సభ్యుల సహకారంతో భగలాముఖి అమ్మవారికి అభిషేకం విశేష పూజలు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం నుండి అమావాస్య కావడంతో భక్తులతో భగలాముఖి శక్తిపీఠం ప్రాంగణమంతా భక్తులతో కిటకిటలు ఆడింది. భగలాముఖి శక్తిపీఠం దేవాలయంవచ్చిన భక్తులకు జోగిపేట వాస్తవ్యులు రంగ రాములు,రంగ చంద్రకళ జ్ఞాపకార్థం రంగ సురేష్, గుప్తా ( జోగిపేట కౌన్సిలర్) గీతమ్మ, రంగ శ్రీకాంత్ గుప్తా జయశ్రీ చిరంజీవులు సాయిరాం గుప్తా,నవీన్ గుప్తా శ్రీపాద గుప్తా, రజిత గుప్తా, సహకారంతో అన్నదానం వచ్చిన భక్తులకు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు పబ్బ మహేష్ గుప్తా పత్రాల శ్రీనివాస్ గౌడ్ పగలాముఖి శక్తిపీఠం స్థల దాత పబ్బ రమేష్ గుప్తా పద్మా వెంకటేష్ ముద్దగాళ్ల లక్ష్మీ నరసయ్య భగలాముఖి శక్తిపీఠం భక్తులు పీఎంజి యువసేన సభ్యులు వివిధ గ్రామాల నుంచి వచ్చిన భక్తులు మరియు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు




## అకాల వర్షానికి ఇల్లు కూలిపోయిన బాధితురాలికి మరియు వడదెబ్బతో మృతి చెందిన బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందచేసిన ప్రముఖ సంఘ సేవకులు

జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా



నర్సాపూర్ **(గౌతమ్ న్యూస్ ):** శివంపేట మండలం పంబండ గ్రామానికి చెందిన మెట్టు యాదమ్మ, నిన్న రాత్రి, ఈదురుగాలి వర్షానికి, రేకుల ఇల్లు, కూలిపోవడం జరిగింది, ఆ బాధితురాలికి పరామర్శించిన, ప్రముఖ సంఘ సేవకులు, మెదక్ జిల్లా ఆర్థిక ప్రణాళిక సభ్యులు, జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా, ఆర్థిక సాయం, నగదు,5000 వేల రూపాయలు అందజేశారు అదే గ్రామానికి చెందిన,కొత్త రమేష్,ఉపాధి హామీ కూలి , ఇటీవల వడదెబ్బతో మృతి చెందిన విషయం గ్రామస్తుల ద్వారా తెలుసుకొని ఆ బాధిత కుటుంబానికి పరామర్శించిన,ప్రముఖ సంఘ సేవకులు,మెదక్ జిల్లా ఆర్థిక ప్రణాళిక సభ్యులు, జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా, ఆ కుటుంబానికి, ఆర్థిక సాయం నగదు ,5000 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు అదే గ్రామానికి చెందిన నీరుడి శ్రీకాంత్, రాత్రి సమయంలో నిద్రిస్తున్న సమయంలో, సీలింగ్ ఫ్యాన్ ఊడిపోయి, నిరుడు శ్రీకాంత్ తలకు బలమైన గాయం కావడంతో, అతనికి పరామర్శించడం జరిగింది ఈ కార్యక్రమంలో, తాటికొండ రాజశేఖర్ గౌడ్, మాజీ సర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి, డీలర్ శేఖర్, భాస్కర్ నాగరాజు, యాదగిరి అనిల్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## భారీగా రాహుల్ గాంధీ సభకు
# తరలిన మండల కాంగ్రెస్ శ్రేణులు.!!

**మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పి ,నవీన్ కుమార్ గుప్తా ఆధ్వర్యంలో!!**



నర్సాపూర్ **(గౌతమ్ న్యూస్ ):** నర్సాపూర్ లో జరిగే రాహుల్ గాంధీ సభకు శివంపేట మండలకాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడినవీన్ కుమార్ గుప్తాఆధ్వర్యంలో భారీగా శివంపేట కాంగ్రెస్ శ్రేణులు మెదక్ కాంగ్రెస్ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ కు మద్దతు తెలపడానికి బయలుదేరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు వారాల గణేష్, బి సుకుంది అంజయ్య, ఇసు గారి అరుణ, లస్కర్ ఆంజనేయులు, అంబదాస్ నాగేష్, వర్రె మల్లేష్ , ఈసారపు శ్రీనివాస్ గౌడ్, ఇసరపు రాజు,మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయకులు, కార్యకర్తలు తదితరులు సభకు బయలుదేరారు.

## భారీగా రాహుల్ గాంధీ సభకు
# తరలిన మండల కాంగ్రెస్ శ్రేణులు.!!

మండల అధ్యక్షులు కే ,సుదర్శన్ గౌడ్ ఆధ్వర్యంలో!!



నర్సాపూర్ **(గౌతమ్ న్యూస్ ):** నర్సాపూర్ లో జరిగే రాహుల్ గాంధీ సభకు శివంపేట మండలకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొడకంచిసుదర్శన్ గౌడ్ ఆధ్వర్యంలో భారీగా శివంపేట కాంగ్రెస్ శ్రేణులు మెదక్ కాంగ్రెస్ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ కు మద్దతు తెలపడానికి బయలుదేరారు. ఈ కార్యక్రమంలో బాసంపల్లి శ్రీనివాస్ గౌడ్, మంతూరి రమేష్ గౌడ్, కొడకంచి శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపిటిసి జంగం వెంకటేశం, కొడకంచి గణేష్ గౌడ్, మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయకులు, కార్యకర్తలు తదితరులు సభకు బయలుదేరారు.

# బయ్యారం మండలంలో
# కాంగ్రెస్ నేతల విస్తృత ప్రచారం

**బాలాజిపేటలో ఉపాధి హామీ కూలీలను బలరాం నాయక్ కు ఓటు వెయ్యాలని ప్రచారం.**





బయ్యారం**(గౌతమ్ న్యూస్ ):** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం బాలాజీపేట గ్రామపంచాయతీ లో బయ్యారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉపాధి హామీ కూలీలతో ముచ్చటిస్తూ మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చేతి గుర్తుకు ఓటు వేసి అభివృద్ధికి పాటుపడాలని కోరారు. ఈ ప్రచారంలో సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల ఆకాంక్ష మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు హామీలు నెరవేర్చబోతున్నామన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి కారణం అయిన కాంగ్రెస్ పార్టీ నీ ప్రజలు ఆశీర్వదించాలన్నారు.కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకురావాలన్నది మా లక్ష్యం అన్నారు.మీరందరూ కాంగ్రెస్ పార్టీ కి ఓటు వేసి మద్దతు ఇవ్వాల్సిందిగా కోరుతున్నామన్నారు. బయ్యారం గ్రామ పంచాయతీ పరిధిలో మహిళా కాంగ్రెస్ నేతలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.



ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కంబాల ముసలయ్య, మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం కోఆర్డినేటర్ (లీగల్ సెల్ ) గుగులోత్ కిషన్ నాయక్,మాజీ వైస్ ఎంపీపీ వేల్పుల శ్రీనివాస్,ఎస్ టి సెల్ జిల్లా ఉపాధ్యక్షులు బానోత్ రాము నాయక్,బత్తిని రామ్మూర్తి,బయ్యారం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి, బాలజీపేట గ్రామశాఖ అధ్యక్షులు కోడి శ్రీనివాస్,కిషన్ నాయక్,బండి యాదగిరి, గుండా రామనాదం, వేల్పుల యాలాద్రి, గండు సత్యం, రామారావ్,బీముడు నాయక్,తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్, బిజెపి పార్టీల కంటే ఎక్కువ ఓట్లు రావాలి

**కాంగ్రెస్ పార్టీకి మెజార్టీ రాకపోతే మనం రాజకీయంగా మనం వేస్ట్.**

**టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి.**

కొండాపూర్ **(గౌతమ్ న్యూస్ ):** మండలంలోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కుసుమ కుమార్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు.



ఈ సమావేశంలో జగ్గారెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈసారి పార్లమెంట్ ఎన్నికలలో సంగారెడ్డి నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీకి మెజార్టీ రాకపోతే మనం రాజకీయంగా వేస్ట్ అని మెదక్ పార్లమెంటు పరిధిలో సంగారెడ్డి అసెంబ్లీలో కాంగ్రెస్ కు బిఆర్ఎస్ కు మధ్యనే పోటీ ఉంటుందని, గత అసెంబ్లీ ఎన్నికలలో సంగారెడ్డిలో మనం డబ్బులు లేకనే ఓడిపోయాం అని, ఈ పార్లమెంట్ ఎన్నికలలో బిఆర్ఎస్ కంటే తక్కువ ఓట్లు వస్తే మనం రాజకీయంగా వేస్ట్ అని,ఒకరి మొఖం ఒకరం, చూసుకుంటే లాభము లేదు.ఇంకోసారి ఓడిపోయినా నేను తట్టుకుంట, పార్లమెంట్ ఎన్నికల్లో సంగారెడ్డి లో బిఆర్ఎస్ పై ఈసారి 10 వేల ఓట్ల మెజార్టీ రావాలి అని తెలిపారు.మొన్న సంగారెడ్డిలో నేను ఓడిపోతే మీరు నాదగ్గరకు రావడానికి ఎలా ఇబ్బంది పడ్డారో మీకు తెలుసు.ఈ సారి ఓట్లు తక్కువ వస్తే నా దగ్గరకు అంత ధైర్యంగా రాలేరు అని అన్నారు. అభ్యర్థి నుంచి డబ్బుల కోసం ఎదురు చూడకండి. ఎవరి స్వంత డబ్బులు వాళ్లే వ్యయం చేసి ప్రచారం చేయండి. మనమే ఒకరికొకరం మద్దతు ఇచ్చుకోవాలని నాయకులకు జగ్గారెడ్డి పిలుపును ఇచ్చారు. మన కోసం మనం రాజకీయాలు చేసుకోవాలి అని ,ఎట్టి పరిస్థితుల్లోనూ సంగారెడ్డి లో ఈసారి మనకు 10 వేల కంటే ఎక్కువ మెజారిటీ రావాలి అని జగ్గారెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు.



# నిందితులకు జైలు శిక్ష!!

## పోలీసులను అభినందించిన ఎస్పీ



నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో**(గౌతమ్ న్యూస్ ):** నలుగురు ముఠా గా కలసి ఒకే రోజు రెండు వేరు పోలీస్ స్టేషన్ ల పరిధిలో బాధితులను కత్తులతో బెదిరించి వెండి ,బంగారం ఆభరణాలు మరియు నగదు దొంగలించిన కేసులో గతం లో ఎ 2 ఏ3 కు. శిక్షలు పడగ ఏ1 నేరం ఒప్పుకున్నందున రెండు కేసులలో ఏ1 కు ఒక సంవత్సరం 5 నెలల 6 రోజుల జైలు శిక్ష మరియు 200/- రూపాయాల జరిమానా విధిస్తూ గౌరవ ఆలంపూర్ జూనియర్ మున్సిపల్ కోర్టు జడ్జి శ్రీ మతి కె. కవిత గారులి నిన్న సాయంత్రం తీర్పును వెల్లడించారు. పూర్తి వివరాలు మనోపాడ్ స్టేజి లోని శ్రీ చక్ర కోల్డ్ స్టోరేజ్ నందు తేది మార్చి 25 2018 సంవత్సరంలో రాత్రి నలుగురి తో వచ్చిన ముఠా స్టోరేజ్ లో వాచ్ మెన్ గా పని చేస్తున్న శంకర్ రెడ్డి కుటుంబాన్ని కత్తులతో బెదిరించి అతడి భార్య మెడలోని పుస్తేల గొలుసు, చైన్, కమ్మలు, కూతురు మెడలోని బంగారు గోలుసు, చెవి కమ్మలు దొంగలించుకపోగ పిర్యాదు శంకర్ రెడ్డి తండ్రి కొండారెడ్డి సొంత గ్రామం కులుమాల, కర్నూల్ జిల్లా వారి పిర్యాదు మేరకు మనోపాడ్ పోలీస్ స్టేషన్ లో క్రైం నం 52/2018 యు/ఎస్ 392,342, 452 ఐపీసీ గా కేసు నమోదు అయినది. అదే రోజు రాత్రి ఉండవల్లి పోలీస్ స్టేషన్ పరిదిలో ఆలంపూర్ ఎక్స్ రోడ్డు వద్ద ప్రకాశం జిల్లా కు చెందిన 7 మంది తాపీ మేస్త్రీ కూలీలు విశ్వశాంతి జూనియర్ కళాశాల. నుతన బిల్డింగ్ నిర్మాణమునకు వచ్చి ప్రక్కనే ఒక ఇంట్లో అద్దె కు ఉండగా అదే ముఠా అక్కడకు వచ్చి కత్తులతో బెదిరించి చేతులు కట్టేసి ఒక అమ్మాయి కాళ్ళ పట్టీలు, 42000/- రూపాయాల నగదు ,మరియు మొబైల్ తిసుకొని వెళ్ళగా పిర్యాది చిన్న వీరయ్య తండ్రి పోలయ్య, తిమ్మన పాలెం గ్రామం, కుర్చపాడు మండలం ప్రకాశం జిల్లా కు చెందిన పిర్యాదు మేరకు ఉండవల్లి పోలీస్ స్టేషన్ లో క్రైమ్ నం 65/2018 యు/ఎస్ 392,342,452 %ఖ్రూజ% క్రింద కేసు నమోదు అయినది. ఈ రెండు కేసులలో అప్పటి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు విచారణ చేపట్టిన అప్పటి సి. ఐ లు శ్రీ జె.వేంకటేశ్వర్లు, ఏ రజిత, ఎస్సై లు పర్వతాలు- మనోపాడ్, చంద్రమోహన్ - ఉండవల్లి లు విచారణ చేపట్టారు. అందులో భాగంగా %జజ% కెమేరాలు , ఇతర సాంకేతిక ఆధారాలతో మనోపాడ్ ఎస్సై పర్వతాలు నిందితులు వచ్చిన కారును, నెం ప్లేట్ ను గుర్తించి వారు మహారాష్ట్ర కు చెందిన వారిగా నిర్ధారించుకొని తన సిబ్బంది తో మహారాష్ట్ర వెళ్లి 10 రోజుల పాటు నాందేడ్ చుట్టు ప్రాంతంలో నిఘా ఉంచి నలుగురు నిందితులను గుర్తించి అరెస్ట్ చేసి మేజిస్ట్రేట్ ముందు హాజరు పరచి రిమాండ్ కు తరలించడం జరిగింది.తదుపరి విచారణ పూర్తి చేసి ఆలంపూర్ కోర్టులో చార్జ్ షీట్ దాఖలు చేయడం జరిగింది. తరవాత ఈ కేసులలో ఏ-2(బీమా నర్సింగ్ వాగ్మోర్ బీమా రాజ, వయసు -30, వడ్డెర కాలని, నాందేడ్ జిల్లా మహారాష్ట్ర), ఏ-3( దాండ్ల బాబు బాబు బాలాజీ గైక్వాడ్, వయసు -35, మాణిక్ బండార్ శివార్, మక్లూరు మండలము, నిజామాబాద్ జిల్లా(స్వస్థలం - కాన్పూర్ పేట, దేగ్లూర్ తాలూకా, నాందేడ్ జిల్లా,మహారాష్ట్ర.) లు కోర్టు వాయిదాలకు హాజరు అవుతున్న క్రమం లో నేరం రుజువు కాగా వారికి డిసెంబర్ 2019. నాడు రెండు కేసులలో 4 నెలలు జైలు శిక్ష మరియు 100/- రూపాయాల జరిమాన విధిస్తూ ఆలంపూర్ జె ఎఫ్ సి ఎం మేజిస్ట్రేట్ గారు తీర్పును వెల్లడించారు. ఏ-1(మెత్కర్ లకన్ పిరాజీ ఏ లక్ష్మణ్, వయసు -35, స్వగ్రామం నందుషా గ్రామం, అర్ధాపూర్ తాలూకా, నాందేడ్ జిల్లా,మహారాష్ట్ర.), ఏ-4 లు వాయిదాలకు హాజరు కాకపోవడం తో నాన్ బెయిలు వారెంట్ ఇష్యూ కాగా అప్పటి మనోపాడ్ ఎస్సై సంతోష్ 3 రోజుల పాటు మహారాష్ట్ర లో ఉండి నాన్ బైయిలబుల్ వారెంట్ జారీ చేసి జైలు లో ఏ 1ఫై పి టివారెంట్ ఇష్యూ చేసి ఆలంపూర్ కోర్టు లో ప్రొడ్యూస్ చేసి జైలుకు పంపగా నేడు నేరం ఓప్పుకున్నందున ఆలంపూర్ జె ఎఫ్ సి ఎం కోర్టు గౌరవ మేజిస్ట్రేట్ శ్రీమతి కె. కవిత గారు ఒక సంవత్సరం 5 నెలల 6 రోజుల జైలు శిక్ష మరియు 200/- రూపాయాల జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించారు. ఈ కేసులో నేరస్థులకు జైలు శిక్ష పడడానికి కృషి చేసిన అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కార్తీక్ రాజు గారు, అప్పటి ఎస్సై లు పర్వతాలు, సంతోష్ ,చంద్ర మోహన్, అప్పటి సి.ఐ లు జె .వేంకటేశ్వర్లు, రజిత ఇప్పటి ఎస్సై లు శ్రీనివాస్, చంద్రకాంత్ లు, కోర్టు కానిస్టేబుల్స్ గిరి, శ్రీనివాస్ ల ను గద్వాల జిల్లా ఎస్పీ రితిరాజ్, గారు అభినందించారు

## లంబాడా హక్కుల పోరాట సంఘం హన్మకొండ జిల్లా
## వర్కింగ్ ప్రెసిడెంట్ గా భానోతు గోవింద్ నాయక్ ఏకగ్రీవం



హన్మకొండ**(గౌతమ్ న్యూస్ ):** లంబాడ హక్కుల పోరాట సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా బానోత్ గోవింద్ నాయక్ ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. ఈ సందర్భంగా గోవింద్ నాయక్ మాట్లాడుతూ... లంబాడా గిరిజనులకు ఎక్కడ అన్యాయం జరిగితే అక్కడ ముందుండి పోరాటం చేస్తానని,అదేవిధంగా రోజు రోజుకు గిరిజనులపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా పోరాటం చేయవలసిన అవసరముందన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న గిరిజనలకు అందరికీ పోడు భూముల పట్టాలు సకాలంలో అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హనుమకొండ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా తన ఎన్నికలో సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు భీమ నాయక్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మీర వెంకట్ నాయక్,రాష్ట్ర కమిటీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## బిజెపిని ఓడించాలి. రాజ్యాంగాన్ని కాపాడుకోవాలి

**బిజెపి హటావో.. దేశ్ బచావో**

**బిజెపి పదేండ్ల మోసాలపై బులిటెన్ విడుదల.**



కొండాపూర్ **(గౌతమ్ న్యూస్ ):** కేంద్రంలోని బిజెపి పార్టీని ఓడిస్తేనే రాజ్యాంగాన్ని కాపాడుకోగలమని మతోన్మాదుల చెర నుండి దేశాన్ని విముక్తి చేసుకోగలమని సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం నరసింహులు అన్నారు నేడు పదేళ్ల బిజెపి మోసాలపై సిపిఎం రాష్ట్ర కమిటీ ప్రచురించిన బులిటెన్ను గంగారం గ్రామంలో విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా నరసింహులు మాట్లాడుతూ.... బిజెపి కబంధహస్తాల్లో బందీగా ఉన్నటువంటి దేశాన్ని కాపాడుకోవాలంటే ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ ని ఓడించాలని పిలుపునిచ్చారు. మోడీ 10 సంవత్సరాల పాలనలో ప్రజాస్వామ్యం రాజ్యాంగం లౌకికవాదం సమాఖ్య వ్యవస్థలకు ప్రమాదం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపి నియంతృత్వ పాలనకు వ్యతిరేకంగా ఇండియా కూటమి భాగస్వాములైన కాంగ్రెస్ అభ్యర్థులకు ఓటేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ కొండాపూర్ మండల కార్యదర్శి కే రాజయ్య బాబురావు అనిల్ నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

## నర్సాపూర్ కాంగ్రెస్ సభకు హాజరైన
## దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు....




మెదక్ ,**(గౌతమ్ న్యూస్ ):** మెదక్ జిల్లా నర్సాపూర్ లో జరిగే కాంగ్రెస్ పార్టీ రాహుల్ గాంధీ సభకు దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు భాగ్యరాజ్ మాట్లాడుతూ మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు భారీ మెజార్టీతో గెలవడం ఖాయమన్నారు. రాహుల్ గాంధీ సభను చూసి బిఆర్ఎస్ పార్టీ నాయకులకు దడ పుట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక నియోజకవర్గం ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి, సిద్దిపేట ఇంచార్జి పూజల హరికృష్ణ, చేయకుండా ఎంపీపీ మాసుల శ్రీనివాస్ , చేగుంట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రవీణ్ కుమార్, తాజా మాజీ సర్పంచ్ భాస్కర్, చందాయిపేట తాజా మాజీ సర్పంచ్ బుడ్డ గడ్డ స్వర్ణలత భాగ్యరాజ్, రాజు గౌడ్, మధు యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మంగళవారిపేట గౌడ సంఘం కమిటి ఎన్నిక

**గౌడ సంఘం అధ్యక్షులుగా కొయ్యటి మల్లేశంగౌడ్**

ఖానాపురం ,(గౌతమ్ న్యూస్ ) : ఖానాపురం మండలం మంగళవారిపేట గ్రామ గౌడ సంఘం నూతన కమిటీని గౌడ కులస్థుల ఆరాధ్య దైవం కంఠమహేశ్వర స్వామి గుడి ప్రాంగణములో గురువారం ఎన్నుకున్నారు.



మంగళావారిపేట గౌడ సంఘం నూతన అధ్యక్షుడిగా కొయ్యటీ మల్లేష్ గౌడ్ , ఉపాధ్యక్షులుగా మక్కా పెద్ద వెంకన్న గౌడ్ , ప్రధాన కార్యధర్శిగా తొట్ల హరి ప్రసాద్ గౌడ్ , ,కోశాధికారిగా రేఖ శ్రీనివాస్ గౌడ్, కమిటి సభ్యులుగా మక్కా లింగయ్య గౌడ్ ,,పల్ల యాకస్వామి గౌడ్ ,రేఖ రాజు గౌడ్ ,మాచర్ల సంపత్ గౌడ్ ,తొండల రమేశ్ గౌడ్ లను ఎన్నుకున్నారు. ఇట్టి నూతన కమిటి ఎన్నిక కార్యక్రమంలో కుల పెద్దలు తాళ్ళపెల్లి పెద్ద కమలాకర్ గౌడ్,బొమ్మగాని నవీన్ గౌడ్ తో పాటు కుల సభ్యులు తాళ్ళపెల్లి లచ్చయ్య గౌడ్,కట్ల లింగయ్య గౌడ్,తాళ్ళపెల్లి చిన్న కమలాకర్ గౌడ్,తొట్ల వెంకన్న గౌడ్,మక్కా రాములు గౌడ్,మాచర్ల యాకన్న గౌడ్,పిల్లల కుమారస్వామి గౌడ్,మోడెం కొమ్ములు గౌడ్,పొన్నం రాజేశ్ గౌడ్,తొండల విజ్ఞేష్ గౌడ్ తో పాటు జవాన్ ఎర్ర కల్యాణి తదితరులు పాల్గొన్నారు.

## 24 గంటల్లో ల్యాండ్ టైటిలింగ్ యాక్టు రద్దు చేస్తా



విశాఖపట్నం: 'మన ఆస్తులు అమ్ముకోవాలన్నా జగన్ అనుమతి తీసుకోవాల్సి వస్తుంది. అందుకే.. ఎన్డీయే ప్రభుత్వం వచ్చిన 24 గంటల్లో ల్యాండ్ టైటిలింగ్ యాక్టు రద్దు చేస్తా' అని తెదేపా అధినేత చంద్రబాబు ప్రకటించారు. వైకాపా నాయకులకు విశాఖపై ప్రేమ లేదని, ఇక్కడి ఆస్తులపైనే ఉందన్నారు. మెడపై కత్తిపెట్టి ఇక్కడి ప్రజల ఆస్తులను రాయించుకున్నారని ఆరోపించారు. విశాఖ ప్రజలు తెలివైన వారని, అందుకే 2014లో ఎంతో ముందు చూపుతో విజయమ్మను ఓడించారని గుర్తు చేశారు. గురువారం రాత్రి విశాఖ సీతంపేటలో నిర్వహించిన ప్రజాగళం బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. సొంత చెల్లి చీర రంగు గురించి మాట్లాడే అన్నయ్య ఎవరైనా ఉంటారా? అని జగన్ను ఉద్దేశించి అన్నారు. గత ఎన్నికల్లో కోడికత్తి డ్రామాతో లబ్ధిపొందిన జగన్.. ఈ సారి గులకరాయి డ్రామాను తెరమీదికి తెచ్చారని మండిపడ్డారు. డ్రామాల రాయుడి నాటకాలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని ఎద్దేవా చేశారు. "నా జీవితంలో ఎప్పుడూ తప్పు చేయలేదు. అందుకే భయపడను. జైల్లో ఉన్నప్పుడు నన్ను చంపేందుకు ప్రయత్నించారు. అయినా, భయపడలేదు. అక్కడ కూడా ప్రజల కోసమే ఆలోచించా. వైకాపాకు ఎదురుతిరిగారన్న కారణంతో ఎంపీ రఘురామ కృష్ణ రాజును హింసించారు. సమైక్య రాష్ట్రంలో ముఠా రాజకీయాలను తిప్పికొట్టి.. రౌడీయిజంపై ఉక్కుపాదం మోపాం. అలాంటిది ఈ తాటాకు చప్పుళ్లకు భయపడతానా? వైకాపా అరాచకాలను అంతం చేయాలంటే ప్రతి ఒక్కరూ ఓటు వేసేందుకు ముందుకు రావాలి. కూటమి ప్రభుత్వాన్ని అధికారంలోకి తేవాలి. మీ ఓటు పిల్లల భవిష్యత్ కోసమని గుర్తుపెట్టుకోవాలి. జగన్ అధికారంలోకి వస్తే అమరావతి, పోలవరం నిర్మాణాలు ఆగిపోతాయి. గ్రామానికో రౌడీ పుట్టుకొస్తాడు. ఈ ఐదేళ్లు ఎవరైనా బాగుపడ్డారా? ప్రజల ఆదాయం పెరగాలి. ధరలు తగ్గాలి. కానీ, రాష్ట్రంలో భిన్న పరిస్థితులు తలెత్తాయి. ఎనిమిది సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచారు. మద్య నిషేధం అంటూ అధికారంలోకి వచ్చిన జగన్.. విపరీతంగా ధరలు పెంచేశారు. కలుషిత మద్యానికి దాదాపు 31 వేల మంది బలయ్యారు. విశాఖ నగరం గంజాయి, డ్రగ్స్కు హబ్గా మారిపోయింది. ఒకే మాటను పదేపదే చెబితే నిజమైపోతుందని జగన్ అనుకుంటున్నారు. రుషి కొండకు బోడిగుండు కొట్టేశారు. అక్కడ రూ.500 కోట్లు ఖర్చుపెట్టి ప్యాలెస్ కట్టేశాడు. అక్కడికి ఎవరినీ రానివ్వడం లేదు. ఈ చర్యలు చూస్తుంటే జగన్ అహంకారం అర్థమవుతోంది. కేంద్రంలో నరేంద్ర మోదీ మూడోసారి ప్రధాని అవుతారు. కేంద్రంలో మోదీ గ్యారంటీలు.. ఇక్కడ సూపర్ సిక్స్ ఉన్నాయి. డ్వాక్రా మహిళలకు రూ.10లక్షల వరకు వడ్డీలేని రుణాలు ఇచ్చి.. వారిని లక్షాధికారులను చేస్తా" అని చంద్రబాబు హామీ ఇచ్చారు.

## మొదలు కానున్న కేదార్ నాథ్ యాత్ర..
# రిజిస్టర్ చేసుకోకుండా వెళ్లొచ్చా..



మే 10 నుంచి ఉత్తరాఖండ్లో కేదార్నాథ్ ధామ్ యాత్ర ప్రారంభమవుతుంది. ఈ యాత్రలో పాల్గొనడానికి సరైన రిజిస్ట్రేషన్ ఖచ్చితంగా అవసరం. రిజిస్ట్రేషన్ లేకుండా కేదార్నాథ్ యాత్రకు వెళ్లాలని అనుకోవద్దు. శివుని అవతారంగా గౌరవించబడే కేదార్నాథ్ ధామ్, ఈ అక్షయ తృతీయ (మే 10) భక్తులకు గుడి తలుపులు తెరుస్తుంది. ఇలా కార్తీక పౌర్ణమి (నవంబర్ 15) వరకు తెరిచి ఉంటుందని అధికారులు భావిస్తున్నారు. గర్వాల్ హిమాలయాలలోని ఈ హిందూ దేవాలయం వాతావరణం మార్పుల కారణంగా పగటిపూట మూసివేయబడి ఉంటుంది. మీరు నమోదు చేసుకోకుండా కేదార్నాథ్ ధామ్ ని సందర్శించలేరు. రిజిస్ట్రేషన్ లేకుండా గౌరీకుండ్ దాటి కేదార్నాథ్ డ్యామ్ చేరుకోవడానికి మార్గం లేదు. అయితే, డెర్మ్ రోడ్లో అనేక రిజిస్ట్రేషన్ పాయింట్లు ఉన్నాయి. ఇక్కడ మీరు ఆఫ్లైన్లో నమోదు చేసుకోవచ్చు. మీరు ప్రైవేట్ వాహనంలో ప్రయాణిస్తున్నట్లయితే, మీరు రిషికేశ్లోని రిజిస్ట్రేషన్ కౌంటర్లో నమోదు చేసుకోవచ్చు. మీరు ప్రజా రవాణాను ఉపయోగిస్తుంటే, మీరు గౌరీకుండ్లో నమోదు చేసుకోవచ్చు. ఉత్తరాఖండ్ పోలీసులు గౌరీకుండ్లో చెక్పాయింట్ను ఏర్పాటు చేస్తారు. ప్రయాణీకులందరూ తమ రిజిస్ట్రేషన్ ఫారమ్లను కలిగి ఉంటేనే.. ప్రయాణానికి అనుమతించబడతారని తెలుసుకోండి. కేదార్నాథ్ ధామ్ కోసం రిజిస్ట్రేషన్ కంపల్సరీ. ఇది రాష్ట్ర ప్రభుత్వం యాత్రికుల సంఖ్యను ట్రాక్ చేయడానికి సహాయపడుతుంది. అదనంగా, మీరు మీ మొత్తం సమాచారాన్ని ప్రభుత్వానికి అందిస్తే, మీ పర్యటనలో సమస్య తలెత్తితే వారు మిమ్మల్ని, మీ కుటుంబ సభ్యులను సంప్రదించడానికి ఉపయోగ పడుతుంది. అధికారిక రాష్ట్ర ప్రభుత్వ రిజిస్ట్రేషన్ లింక్ registrationandtourist-care.uk.gov.in. కేదార్నాథ్ ధామ్ యాత్ర 2024 కోసం నమోదు చేసుకోవచ్చు. కేదార్నాథ్ ఆలయాన్ని కాలినడకన, లేదా విమాన మార్గాలలో చేరుకోవచ్చు.

## సీఎం జగన్ నేటి రేపటి ప్రచార షెడ్యూల్ ఇదే!

ఏపీలో సార్వత్రిక ఎన్నికల పోలింగ్కు సర్వం సిద్ధమవుతోంది. మరో 2 రోజుల్లో కీలకమైన ప్రచార ఘట్టానికి తెరపడనుంది. ఈ క్రమంలో.. అన్ని రాజకీయ పార్టీల నేతలు తమ ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి, సంక్షేమం, మంచి పనులు వివరిస్తూ ప్రచారంలో బిజీబిజీగా ముందుకెళ్తున్నారు. ఈ ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకే ఓటు వేసి మరోసారి ఆశీర్వాదించాలని కోరుతున్నారు. ఈ క్రమంలో.. ముఖ్యమంత్రి జగన్ రాష్ట్రాన్ని మొత్తం చుట్టేశారు. కాగా.. రేపు కూడా ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్నారు.సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ప్రచార సభల మే 10వ తేదీ (రేపటి) షెడ్యూల్ వైసీపీ విడుదల చేసింది.శుక్రవారం ఉదయం 10 గంటలకు గుంటూరు పార్లమెంట్ పరిధిలోని మంగళగిరి పాత బస్టాండ్ సెంటర్?లో జరిగే ప్రచార సభలో పాల్గొని తర్వాత మధ్యాహ్నం 12.30 గంటలకు చిత్తూరు పార్లమెంట్ పరిధిలోని నగరి నియోజకవర్గం పుత్తూరులో కార్వేటినగరం రోడ్ కాపు వీధి సర్కిల్?లో జరిగే సభలో ముఖ్యమంత్రి జగన్ పాల్గొంటారు. అక్కడి నుంచి వైఎస్సార్ కడప జిల్లాకు రానున్నారు. మధ్యాహ్నం 3 గంటలకు కడప నగరంలోని మద్రాస్ రోడ్ శ్రీ పొట్టి శ్రీరాములు సర్కిల్?లో జరిగే ప్రచార సభలో పాల్గొంటారు. మొత్తంగా రేపు 3 నియోజకవర్గాల్లో ప్రచారంలో పాల్గొననున్నారు.

# అమిత్ షా వీడియో మార్ఫింగ్ కేసులో హైకోర్టుకు టీపీసీసీ

హైదరాబాద్, : కేంద్ర హెూంమంత్రి అమిత్ షా వీడియో మార్ఫింగ్ కేసుకు సంబంధించి తెలంగాణ హైకోర్టును ఆశ్రయించింది. అమిత్ షా వీడియో మార్కింగ్ కేసులో ఢిల్లీ పోలీసుల వేధింపులపై కోర్టు దృష్టికి టీపీసీసీ తీసుకెళ్లింది. ఈ కేసుకు సంబంధించి కాంగ్రెస్ సోషల్ మీడియాకు చెందిన 29 మంది సెక్రటరీల నివాసాలకు ఢిల్లీ పోలీసులు వెళ్లారు. ఢిల్లీ పోలీసుల చర్యపై టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ హైకోర్టును ఆశ్రయించారు. రాత్రి వేళలో కాంగ్రెస్ సోషల్ మీడియా కార్యకర్తల ఇళ్లలోకి చొరబడి దాడులు చేస్తున్నారని పిటిషన్ దాఖలు చేశారు. మే 4న మండసాయి ప్రతాప్ ఇంటిపై తెల్లవారుజామున ఢిల్లీ పోలీసులు రైడ్ చేశారని.. కాంగ్రెస్ సోషల్ మీడియా కార్యకర్తలకు చెందిన మొబైల్ ఫోన్లు తీసుకెళ్లారని పిటిషన్‌లో తెలిపారు. పాస్వర్డ్ చెప్పాలని బలవంతంగా వేధిస్తున్నట్లు టీపీసీసీ పిటిషన్‌లో పేర్కొంది. ఢిల్లీ పోలీసుల చర్యలపై రాష్ట్ర డీజీపీకి కూడా ఢిల్లీ పోలీసులు సమాచారం ఇవ్వని పరిస్థితి. ఢిల్లీ పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోవద్దని హైకోర్టు ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ టీపీసీసీ పిటిషన్ దాఖలు చేసింది. కాగా.. అమిత్ షా ఫేక్ వీడియో కేసులో ఐదుగురిని హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. టీపీసీసీ సోషల్ మీడియా టీమ్ మెంబర్స్ పెండ్యాల వంశీకృష్ణ, మన్నె సతీష్, నవీన్, ఆస్మా తస్లీమ్, గీతలను అరెస్ట్ చేసి నాంపల్లి కోర్టులో హాజరుపర్చగా.. వారికి కోర్టు కండిషనల్ బెయిల్ మంజూరు చేసింది. తదుపరి ఆదేశాలు వచ్చేవరకు నిందితులు ప్రతీ సోమ, శుక్ర వారాలు కేసు ఇన్వెస్టిగేటివ్ ఆఫీసర్స్ ముందు హాజరు కావాలని కోర్టు ఆదేశించింది. మరోవైపు హైదరాబాద్ పోలీసుల అదుపులో ఉన్న ఐదుగురిని అరెస్ట్ చేయాలని ఢిల్లీ పోలీసులు చూస్తున్నట్లు తెలుస్తోంది.

# కొవిషీల్డ్ తో అరుదైన సైడ్ ఎఫెక్ట్స్.. అంగీకరించిన తయారీ సంస్థ



ఢిల్లీ: కరోనా వ్యాక్సిన్ కొవిషీల్డ్ తయారీ కంపెనీ ఆస్ట్రాజెనెకా బాంబు పేల్చింది. ఈ టీకా తీసుకున్న వారికి అరుదైన సైడ్ ఎఫెక్ట్స్ నిజమేనంటూ కోర్టుకు సమర్పించిన డాక్యుమెంట్లలో పేర్కొన్నట్టు యూకేకు చెందిన డైలీ టెలిగ్రాఫ్ న్యూస్ పేపర్ పేర్కొంది. టీకా తీసుకున్న వారిలో రక్తం గడ్డకట్టడం, ప్లేట్‌లెట్లు పడిపోవడం వంటి దుష్ప్రభావాలు తలెత్తాయని అంగీకరించింది. కరోనా తీవ్రస్థాయిలో ఉన్న సమయంలో ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీతో కలిసి బ్రిటిష్ ఫార్మాస్యూటికల్ దిగ్గజం ఆస్ట్రాజెనెకా ఈ వ్యాక్సిన్ (కొవిషీల్డ్)ను అభివృద్ధి చేసింది. ఇదే వ్యాక్సిన్‌ను మన దేశంలో సీరం ఇనిస్టిట్యూట్ తయారుచేసింది. దేశంలో అత్యధికంగా తీసుకున్న టీకా ఇదే. కాగా జనాలు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఈటీకా తీసుకున్న చాలా మందికి సైడ్ ఎఫెక్ట్స్ వచ్చాయి. ఈ టీకా ఒకరి మృతికి కారణం కావడంతోపాటు మరో 51 మంది తీవ్రంగా ఇబ్బంది పడినట్టు కేసు నమోదైంది. జరిగిన నష్టానికి 100 మిలియన్ పౌండ్లు (దాదాపు రూ. 1000 కోట్లు) పరిహారం కోరుతూ యూకే హైకోర్టులో దావా నమోదైంది. ఏప్రిల్ 2021లో ఈ టీకా తీసుకున్న తర్వాత రక్తం గడ్డకట్టడంతో తన మెదడు శాశ్వతంగా దెబ్బతిందని జామీ స్కాట్ అనే వ్యక్తి కోర్టుకెక్కాడు. ఈ కారణంగా తాను ఉద్యోగం చేయలేకపోయానని, తాను చనిపోబోతున్నట్టు వైద్యులు తన భార్యతో చెప్పారని పేర్కొన్నాడు. దీంతో అసలు విషయం బయట పడింది. కొవిషీల్డ్‌తో దుష్ప్రభావాలు నిజమేనని కోర్టుకు సమర్పించిన పేపర్లలో ఆస్ట్రాజెనెకా అంగీకరించింది. చాలా అరుదుగా ఇది టీటీఎస్ (థ్రాంబోసిస్ విత్ త్రాంబోసైటోపెనియా సిండ్రోమ్)కు కారణమవుతున్నట్టు తెలిపింది. దీనివల్ల రక్తం గడ్డకట్టడం, ప్లేట్‌లెట్ల కౌంట్ పడిపోవడం వంటి సమస్యలు తలెత్తుతాయి. కొవిషీల్డ్‌తో దుష్ప్రభావాలు నిజమేనని అంగీకరించిన ఆస్ట్రాజెనెకా.. టీకా సామర్థ్యంపై వస్తున్న వార్తలను మాత్రం ఖండించింది. ఈ వ్యాక్సిన్ ఇక నుంచి వినియోగానికి అనుమతి లేదని యురోపియన్ మెడిసిన్స్ ఏజెన్సీ ఆ సంస్థకు నోటీసు కూడా జారీ చేసింది.

# 21వ శతాబ్దపు ఆర్థిక శక్తిగా భారత్.. మోదీ, అంబానీ, అదానీ కీలక పాత్ర: సీఎన్ఎన్



వాషింగ్టన్: భారత్ 21వ శతాబ్దపు ఆర్థిక శక్తిగా అవతరించనుందని ప్రముఖ అంతర్జాతీయ పత్రిక 'సీఎన్ఎన్' పేర్కొంది. దేశ ఆర్థిక వ్యవస్థను రూపుదిద్దడంలో ప్రధానమంత్రి మోదీ , పారిశ్రామికవేత్తలు ముకేశ్ అంబానీ , గౌతమ్ అదానీ కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపింది. ఈ మేరకు బుధవారం ఓ సవివర కథనాన్ని ప్రచురించింది. "చైనాకు ప్రత్యామ్నాయంగా పెట్టుబడిదారులు భారత్‌ను చూస్తున్నారు. తద్వారా మెరుగైన వృద్ధితో పాటు సరఫరా వ్యవస్థల్లో నెలకొన్న ఇబ్బందులు తొలగుతాయని భావిస్తున్నారు. అభివృద్ధిని పరుగులు పెట్టించేందుకు మోదీ ప్రభుత్వం రోడ్లు, నౌకాశ్రయాలు, విమానాశ్రయాలు, రైల్వేల నిర్మాణాన్ని ప్రారంభించింది. అందుకోసం రూ.లక్షలాది కోట్లు వెచ్చిస్తోంది. రోజువారీ, వాణిజ్య కార్యకలాపాల్లో డిజిటల్ అనుసంధానతను ప్రోత్సహిస్తోంది. ఈ ప్రయాణంలో అంబానీ, అదానీ కీలక భాగస్వాములుగా మారారు. ఫలితంగా రాబోయే కొన్ని దశాబ్దాల్లో ఆర్థిక శక్తిగా భారత్ అవతరించడంలో ఈ ముగ్గురూ కీలక పాత్ర పోషిస్తున్నారు. "ఈ క్రమంలో దేశంలో అంబానీ, అదానీ పలుకుబడి పెరిగింది. ఈ ధోరణి ఇతర దేశాల పారిశ్రామికీకరణ సమయంలోనూ కనిపించింది. వీరిద్దరినీ జర్నలిస్టులు అమెరికా తొలి బిలియనీర్ జాన్ డీ రాక్‌ఫెల్లర్‌తో పోలుస్తున్నారు. ఉభయుల వ్యాపార ఆశయాలు భారత ప్రభుత్వ వాతావరణ లక్ష్యాలతో కలిశాయి. రాజకీయ నాయకులు, వ్యాపారవేత్తల మధ్య సాన్నిహిత్యం దేశ వృద్ధికి సహకరిస్తోందని కొందరు నిపుణులు చెబుతున్నారు" అని సీఎన్ఎన్ పేర్కొంది. భారత్ మరిన్ని పరిశ్రమలను, నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని సీఎన్ఎన్ అభిప్రాయపడింది. ప్రతి నెలా వేలాది మంది కొత్తగా శ్రామిక శక్తిలో కలుస్తున్నారని తెలిపింది. వీరందరికీ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రస్తుతం ఉన్న కంపెనీల సామర్థ్యం సరిపోదని విశ్లేషించింది. టాటా గ్రూప్ వంటి బడా వ్యాపార సంస్థలు సైతం భారత్‌లో ఉన్నాయని గుర్తుచేసింది.

# మోడీ మూడోసారి ప్రధాని అవుతారు.. భారత్ మూడో ఆర్థిక వ్యవస్థగా మారుతుంది: నిర్మలా సీతారామన్



ఢిల్లీ : ప్రధాని నరేంద్ర మోడీ మూడోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తారని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మే 9న అన్నారు. మోడీ అధికారంలోకి రాగానే మరుసటి లేదా ఆ తరువాత సంవత్సరాలలో భారత్ ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందని ఆమె పునరుద్ఘాటించారు. జార?ండ్ రాజధానిలో జరిగిన కార్యక్రమంలో సీతారామన్ మాట్లాడుతూ, మోడీ ప్రభుత్వం రాగానే ప్రపంచ ఆర్థిక వ్యవస్థల్లో ఐదో స్థానం నుండి మూడవ స్థానానికి చేరుకుంటుంది, దీనిని సాధించడానికి జార?ండ్ సహకారం అవసరమని అన్నారు. దేశ శ్రేయస్సు కోసం, అవినీతి రహిత పాలన అందించడానికి మాకు ఓటు వేయాలని ప్రజలను కోరారు. ఇంతకుముందు అంతర్జాతీయ ద్రవ్య నిధి భారత ఎఫ్వై 25 జీడీపీ

# చంద్రబాబు, పవన్ కు ప్రధాని మోదీ బిగ్ అలర్ట్..!!



అమరావతి : ఏపీలో ఎన్నికల సమరం కీలక దశకు చేరుకుంది. ప్రధాన పార్టీలు నువ్వా నేనా అన్నట్లుగా తల పడుతున్నాయి. కూటమి, వైసీపీ మధ్య హెూరా హెూరీ పోరు సాగుతోంది. ప్రధాని ఏపీలో ఎన్నికల ప్రచారం ముగిసింది. ఏపీలో ఎన్డీఏకు మద్దతుగా ప్రజా స్పందన ఉందని ప్రధాని అంచనా వేస్తున్నారు. అటు జగన్ తాను తిరిగి అధికారంలోకి రావటం ఖాయమని జగన్ ధీమాగా చెబుతున్నారు. ఇదే సమయంలో చంద్రబాబు, పవన్ కు ప్రధాని మోదీ కీలక సూచనలు చేసారు.

ప్రధాని మోదీ సూచనలు

విజయవాడ నగరంలో రోడ్ షో ముగిసిన తర్వాత ప్రధాని మోదీ పది నిమిషాలపాటు టీడీపీ అధినేత చందబాబు, జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్‌లతో సమావేశం అయ్యారు. రాష్ట్రంలో ఘన విజయాన్ని సాధించబోతున్నారంటూ వారిద్దరినీ అభినందించారు. తాను రాష్ట్రంలో ప్రజల్లో అవధుల్లేని ఉత్సాహాన్ని చూస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వాన్ని మార్చాలన్న బలమైన కోరిక ఉన్నప్పుడే ప్రజల్లో ఇంత దూకుడు కనిపిస్తుందని వ్యాఖ్యానించారు. కూటమి పట్ల వారి మొగ్గు స్పష్టంగా కనిపిస్తోందని చెప్పుకొచ్చారు. మామూలు విజయం కాదు... చాలా పెద్ద విజయాన్ని మీరు సాధించబోతున్నారని ప్రధాని చెప్పినట్లు సమాచారం. విజయవాడలో రోడ్‌షో బ్రహ్మాండంగా జరిగిందన్నారు. ప్రజల స్పందన చూస్తే ఎన్నికల ఫలితం ఎలా ఉండబోతోందో ముందే తెలిసిపోతోందని విశ్లేషించారు.

అప్రమత్తంగా ఉండండి

తాను రాష్ట్రంలో పాల్గొన్న సభలన్నీ బాగా జరిగాయని వివరించారు. ప్రజల్లో ఉన్న ఈ సానుకూలతను సంపూర్ణంగా అందుకోవడానికి పోలింగ్ రోజు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. పోలింగ్ శాతం బాగా పెరగాలన్నారు. ఎండలు మామూలుగా లేవని చెప్పారు. చాలా తీవ్రంగా ఉన్నాయన్నారు. ఈ పరిస్థితుల్లో కూడా పోలింగ్ బాగా జరిపించుకుంటేనే అనుకున్న ఫలితాలు సాధించుకోగలుగుతామని అప్రమత్తం చేసారు. ఉదయం ఏడు నుంచి పది గంటల్లోపు వీలైనంత ఎక్కువ ఓటింగ్ జరిగేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఓటర్లు బయటకు వచ్చి ఓటు వేసేలా యంత్రాంగాన్ని కదిలించాలన్నారు. రాలేని వారి కోసం ఏర్పాట్లు చేయండి. పోలింగ్ బూత్‌ల వద్ద మంచినీళ్లు, కాస్త నీడ ఉండేలా చూడాలని సూచించారు. బయటి ప్రాంతాల్లో ఉన్నవారు కూడా తప్పనిసరిగా వచ్చి ఓటు వేసేలా పిలుపివ్వాలన్నారు.

విజయం పై ధీమా

కూటమి కార్యకర్తలు, అభ్యర్థులను ఈ విషయంలో ఇప్పటి నుంచే అప్రమత్తం చేయాలని ప్రధాని మోదీ వారికి సూచించారు. వీటిని అనుసరిస్తామని చంద్రబాబు, పవన్ ఆయనతో చెప్పారు. రాష్ట్రంలో రాజకీయ పరిస్థితికి సంబంధించి తమ సొంత సర్వేల్లో వస్తున్న సమాచారాన్ని చంద్రబాబు ఆయనకు వివరించారు. కూటమి అఖండ విజయం సాధించబోతోందని, అధికార పార్టీ అభ్యర్థుల్లో కొందరు ఇప్పటికే కాడి కిందపడేశారని తెలిపారు. కూటమిలోని పార్టీల మధ్య ఓట్ల బదిలీ ఎలా ఉంటుందని మోదీ వారిని ఆరా తీశారు. ఆ ఇబ్బందేమీ లేదని, నూటికి నూరు శాతం ఓట్లు కూటమి అభ్యర్థులకు పడతాయని, ఆయా పార్టీల మద్దతుదారులు ఇతరులకు వేసే ఆలోచనలో లేరని పవన్ పేర్కొన్నారు.

# క్యాన్సర్ గుప్పెట్లో భారత్

## - ఈ వ్యాధి ప్రబలటానికి కారణాలేంటీ..?
## - రెండు దశాబ్దాల్లో రోగుల సంఖ్య పైపైకి.. ఆరోగ్య నిపుణుల హెచ్చరిక

**క్యాన్సర్ పరిశోధన, నివారణ, చికిత్స రంగంలో సైన్స్ అభివద్ధిని సాధించినా..భారీ సంఖ్యలో ప్రజలు ఆ వ్యాధి బారిన పడుతూనే ఉన్నారు. ఈ విషయాలు బెంగళూరులోని ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్, నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ ఇన్ఫర్మేటిక్స్ అండ్ రీసెర్ఫ్ బయటపడ్డాయి. ఈ నివేదిక ప్రకారం భారతదేశంలో క్యాన్సర్ కేసుల పెరుగుదలను ధ్రువీకరిస్తూ.. రాబోయే కాలంలో దాదాపు 12 శాతం పెరుగుతాయని అంచనా వేయటంతో..సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతోంది.**



ముంబయి :భారత్లో వైద్యం అందనంత ఖరీదైపోతోంది. గతంలో ఏ జబ్బు వచ్చినా..సర్కారు దవాఖానాకే వెళ్లేవారు. కానీ ఇపుడు ప్రయివేట్ వైద్యశాలలకు పాలకులు వత్తాసు పలుకుతున్నారు. ప్రభుత్వ వైద్యం అందించలేమన్నట్టుగా చేతులెత్తేస్తున్నారు. ఇలాంటి మరెన్నో కారణాలతో.. పిల్లలు, పెద్దలనే తేడా లేకుండా క్యాన్సర్ బారిన పడుతున్నారు. అపోలో హాస్పిటల్స్ గత నెలలో విడుదల చేసిన ఒక నివేదికలో 'ప్రపంచంలోనే భారత్ క్యాన్సర్ రాజధాని'గా మారిందని పేర్కొందంటే.. వ్యాధి ఏవిధంగా ప్రబలుతుందో పరిశీలిస్తేనే భయమేస్తోంది.

ప్రతి ముగ్గురిలో ఒకరికి ప్రీ-డయాబెటిక్..

ప్రస్తుతం భారతీయుల్లో ముగ్గురిలో ఒకరు ప్రీ-డయాబెటిక్తో బాధపడుతుండగా, ముగ్గురిలో ఇద్దరు ప్రీ-హైపర్టెన్సివ్తో బాధపడుతున్నారు. 10 మందిలో ఒకరు డిప్రెషన్ సమస్యతో జీవిస్తున్నారని నివేదిక పేర్కొన్నది. క్యాన్సర్, దయాబెటిస్, హైపర్టెన్షన్, హృదయ సంబంధ వ్యాధులు, మానసిక ఆరోగ్య రుగ్మతలు వంటి దీర్ఘకాలిక పరిస్థితులు ఇప్పుడు చాలా ఎక్కువగా ఉన్నాయని పేర్కొన్నది.

%౯%.దక్షిణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ప్రొఫెషనల్ ప్రఫుల్ రెడ్డి (49), ఊపిరితిత్తుల క్యాన్సర్తో బాధపడుతున్నాడు. రెండేండ్ల క్రితం క్యాన్సర్గా నిర్ధారణ అయినప్పటి నుంచి దాని వ్యాప్తిని ఆపడానికి టార్గెట్ థెరపీ, కీమోథెరపీ, రేడియేషన్ చేయించుకుంటున్నాడు. వాంతులు, తలనొప్పి, అల్సర్లు వంటి దుష్ప్రభావాలను ఎదుర్కొంటున్నాడు. వ్యాధి వ్యాప్తిని నిరోధించడానికి వైద్యులు మందులు ఇస్తున్నారు అయితే చికిత్సకు క్యాన్సర్ కణాలు కట్టడి కాకపోతే ఒక ఊపిరితిత్తుల మొత్తం లోబ్ను తొలగించాల్సి రావచ్చని వైద్యులు చెబుతున్నారని రెడ్డి పేర్కొన్నారు. - కర్నాటక రాష్ట్రంలోని బెంగళూరు నగరంలో, 12 ఏండ్ల అమ్మాయి దీప్తి కిడ్నీలను ప్రభావితం చేసే ఒక రకమైన క్యాన్సర్ విల్మ్స్ ట్యూమర్కు చికిత్స పొందుతోంది. 'ఆమె ప్రస్తుతం రేడియేషన్ థెరపీలో ఉంది, దీని వల్ల ఆమె చర్మం దెబ్బతినడం, జుట్టు రాలడం వంటి దుష్ప్రభావాలకు గురైందని ఆమెకు చికిత్స చేస్తున్న వైద్యుడు పేర్కొన్నారు.

చెస్ట్ క్యాన్సర్ ఎలా వేళ్లూనుకుంటుందంటే..

ఊపిరితిత్తుల క్యాన్సర్ యొక్క సగటు వయస్సు భారతదేశంలో 59, అయితే చైనాలో 68 యునైటెడ్ స్టేట్స్లో 70 కింగ్డమ్లో 75 సంవత్సరాలకు క్యాన్సర్ బారిన గురవుతున్నారు భారతదేశంలో ప్రతి సంవత్సరం ఒక మిలియన్ కొత్త క్యాన్సర్ కేసులు నిర్ధారణ అవుతున్నాయి, అందులో 4శాతం మంది పిల్లలే. దేశంలో ముఖ్యంగా ఆస్పత్రుల్లో పీడియాట్రిక్ ఆంకాలజీ సౌకర్యాల కొరత ఉందని వైద్యులు, ఇతర ఆరోగ్య నిపుణులు పేర్కొన్నారు.'చాలా ప్రయివేట్ ఆస్పత్రులు పీడియాట్రిక్ ఆంకాలజిస్టులకు శిక్షణనిచ్చాయి, అయితే ఇది వైద్య కళాశాలలు లేదా ప్రభుత్వ ఆస్పత్రులలో ఉండకపోవచ్చు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో కేవలం 41శాతం మాత్రమే పిల్లల ఆంకాలజీ విభాగాలను కలిగి ఉన్నాయని ముంబైలోని పిల్లల ఆస్పత్రిలో పీడియాట్రిక్ ఆంకాలజిస్, సీనియర్ కన్సల్టెంట్ రుచిరా మిశ్రా అన్నారు.క్యాన్సర్కు రెగ్యులర్ స్క్రీనింగ్ అవసరం. తల్లిదండ్రులు చికిత్సను భరించలేనందున వల్ల రెగ్యులగా చికిత్స అందక పోవడం వల్ల కూడా ఈ కేసులు పెరుగుతున్నాయని, ఆరోగ్య నిపుణులు తెలిపారు

నివారణ చర్యలకే ప్రాధాన్యం..

'క్యాన్సర్ పెరుగుతోందనడంలో సందేహం లేదు. ప్రతిఒక్కరూ నివారణ చర్యకు ప్రాధాన్యతను ఇవ్వాలి. ఉదాహరణకు ప్రభుత్వం మొదటి చర్యగా స్క్రీనింగ్ను ప్రోత్సహించాలి. ఆర్థిక రక్షణను అందించడానికి, క్యాన్సర్ కోసం స్క్రీనింగ్, నివారణ సేవలను విస్తరించడానికి పాలసీల అవసరం కూడా ఉంది,' అని ఫోర్టిస్ మెమోరియల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్లో మెడికల్ ఆంకాలజీ సీనియర్ డైరెక్టర్ నితేష్ రోహత్గి అన్నారు.

భారతదేశంలో నోటి, రొమ్ము, గర్భాశయ క్యాన్సర్ కోసం స్క్రీనింగ్ ప్రోగ్రామ్ ఉంది, అయితే జాతీయ డేటా ప్రకారం, కనీసం 70శాతం మంది మహిళలు పరీక్షించబడాలని డబ్ల్యూహెచ్ఓ సిఫార్సు చేసినప్పటికీ, స్క్రీనింగ్ రేట్ల 1 శాతం కంటే తక్కువగా ఉన్నాయి.

'నేను దీనిని అంటువ్యాధి అని పిలవడం ఇష్టం లేదు, అయితే 2020తో పోలిస్తే 2040 నాటికి క్యాన్సర్ కేసులు రెట్టింపు అవుతాయి. వ్యక్తిగతంగా, సామాజికంగా, ప్రభుత్వ స్థాయిలో చాలా వరకు వాటిని నివారించవచ్చు' అని ఢిల్లీలోని క్యాన్సర్ కేర్ డైరెక్టర్ అసిత్ అరోరా అన్నారు . మోదీ సర్కార్ తెచ్చిన పథకాలు రోగులకు ఏమాత్రం ఉపయోగపడలేదన్న వాదన వినిపిస్తోంది. పీఎం కేర్కు ఫండ్స్ అడిగితే.. ఆ వివరాలివ్వలేమని కేంద్రం బుకాయించింది. ఇక ఆయుష్మాన్ భారత్ పేరిట వైద్యం అందిస్తామన్నా..అది కాస్త ప్రయివేట్ ఆస్పత్రులకు, బీమా సంస్థలకు ప్రయోజనం చేకూరేలా మలిచింది. దీంతో దేశ ప్రజలు రోగాల బారిన పడుతుంటే..పెద్దలకు మేలు చేసే ప్రయోజనాల గురించే బీజేపీ సర్కార్ తర్జన భర్జనపడుతోందని ప్రజాసంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి.

అధ్యయనం ప్రకారం..

వార్షిక క్యాన్సర్ కేసుల సంఖ్య దాదాపు 2020లో దాదాపు 1.4 మిలియన్ల నుంచి 2025 నాటికి 1.57 మిలియన్లకు పెరుగుతుందని అధ్యయనం అంచనా వేసింది. రొమ్ము, గర్భాశయం, అండాశయ క్యాన్సర్ మహిళలపై ప్రభావితం చూపితే, పురుషులలో ఊపిరితిత్తుల, మరణాలు మరింత పెరుగుతాయని పబ్లిక్ హెల్త్ ఫౌండేషన్ ఆఫ్ ఇండినోటి క్యాన్సర్, ప్రోస్టేట్ క్యాన్సర్ బారిన పడుతున్నారు. రాబోయే రెండు దశాబ్దాలలో 'క్యాన్సర్ కేసులు, యా మాజీ అధ్యక్షుడు శ్రీనాథ్ రెడ్డి భావిస్తున్నారు' వద్ధాప్యం, అనారోగ్యకరమైన ఆహారం, క్యాన్సర్ కారకాలతో నిండిన వాయు కాలుష్యానికి గురికావడం, వాతావరణ మార్పు వల్ల కూడా ఈ కేసులు పెరుగుతు న్నాయి. అపోలో హాస్పిటల్స్ నివేదిక ప్రకారం ఇతర దేశాల కంటే భారతదేశంలోని కొన్ని క్యాన్సర్లు తక్కువ వయస్సున్న వారిపై ప్రభావం చూపుతున్నాయి.

# హర్యానాలో రాజకీయ సంక్షోభం

## - మెజారిటీ కోల్పోయిన బీజేపీ సర్కార్
## - ప్రభుత్వాన్ని రద్దు చేసి, ఎన్నికలు జరపాలని కాంగ్రెస్ డిమాండ్
## - కుర్చీ వదలబోనన్న సీఎం సైనీ



చండీఘర్ :హర్యానాలో రాజకీయ సంక్షోభం ఏర్పడిన నేపథ్యంలో బీజేపీ ప్రభుత్వాన్ని రద్దు చేసి, తిరిగి ఎన్నికలు నిర్వహించాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. బీజేపీ ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించిన ముగ్గురు స్వతంత్ర ఎమ్మెల్యేలు కాంగ్రెస్ శిబిరంలో చేరడంతో హర్యానా రాజకీయాలు వేడెక్కాయి. ప్రస్తుతం 88 మంది సభ్యులున్న రాష్ట్ర శాసనసభలో బీజేపీకి 43 మంది ఎమ్మెల్యేల మద్దతు మాత్రమే ఉంది. ప్రభుత్వం మైనారిటీలో పడినందున వెంటనే రాష్ట్రపతి పాలన విధించాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడు ఉదరు భాన్ బుధవారం విలేకరులతో మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వానికి ప్రభుత్వంలో కొనసాగే నైతిక హక్కు లేదని అన్నారు. ఇదిలావుండగా ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించిన ముగ్గురు స్వతంత్రులు రోతక్లో ప్రతిపక్ష నేత భూపేందర్ సింగ్ హూడాతో కలిసి విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు. ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించుకున్న విషయాన్ని రాష్ట్ర గవర్నరుకు తెలియజేశామని వారు చెప్పారు. బీజేపీకి మద్దతు ఇస్తున్న 43 మంది ఎమ్మెల్యేల్లో ఇద్దరు స్వతంత్రులు కూడా ఉన్నారు. అవసరమైతే ప్రభుత్వానికి వ్యూహాత్మక మద్దతు ఇస్తామని నలుగురు సభ్యులున్న జన్నాయక్ జనతా పార్టీ (జేజేపీ) చెబుతోందని బీజేపీ అంటోంది. అయితే తాము ప్రతిపక్ష నేత భూపేందర్ సింగ్ హూడాకే మద్దతు ఇస్తామని జేజేపీ నేత దుష్యంత్ చౌతాలా తేల్చి చెప్పడంతో బీజేపీ ఆశలు అడియాసలయ్యాయి. జేజేపీ మార్చిలోనే బీజేపీ ప్రభుత్వం నుండి బయటికి వచ్చింది. నాయబ్ సైనీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వాన్ని కూల్చేందుకు కాంగ్రెస్ ముందుకు వచ్చిన పక్షంలో తాము మద్దతు ఇస్తామని జేజేపీ స్పష్టం చేసింది. దీనిపై నిర్ణయం తీసుకోవాల్సింది కాంగ్రెస్ మాత్రమేనని దుష్యంత్ చౌతాలా చెప్పారు. రాష్ట్రానికి నాయకత్వం వహించే సామర్థ్యం నాయబ్కు లేదని అన్నారు. తాను బలహీనుడినని ఆయన అంగీకరించారని వ్యాఖ్యానించారు. ప్రభుత్వాన్ని రద్దు చేయాలని జేపీపీతో పాటు అభరు సింగ్ చౌతాలా నేతృత్వంలోని ఐఎన్ఎల్డీ, స్వతంత్ర ఎమ్మెల్యే బల్రాజ్ కుందు కూడా గవర్నర్కు లేఖలు రాయాలని ఉదరు భాన్ సూచించారు. ఇదిలావుండగా బీజేపీ ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించు కుంటున్నట్లు స్వతంత్ర ఎమ్మెల్యేలు తనకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదని స్పీకర్ జ్ఞాన్ చంద్ గుప్తా తెలిపారు. ప్రతిపక్షాల డిమాండ్పై నిర్ణయం తీసుకోలేమని చెప్పారు. ఇప్పటికి కూడా బీజేపీకి 40, కాంగ్రెస్కు 30, జేజేపీకి 10 మంది ఎమ్మెల్యేలు ఉన్నారని, ఆరుగురు స్వతంత్ర సభ్యులు ఉన్నారని వివరించారు. హెచ్ఎల్పీ, ఐఎన్ఎల్డీ పార్టీల నుండి ఒక్కొక్క సభ్యుడు ఉన్నారని అన్నారు. మరోవైపు తన ప్రభుత్వం కొనసాగుతుందని, ఎలాంటి సమస్యలు లేవని ముఖ్యమంత్రి నాయబ్ సైనీ ధీమా వ్యక్తం చేశారు. మొత్తంగా తమకు 47 మంది సభ్యుల మద్దతు ఉన్నదని రాష్ట్ర ప్రభుత్వ మీడియా కార్యదర్శి ప్రవీణ్ ఆగ్రే చెప్పుకొచ్చారు. అయితే శాసనసభలో ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టే అవకాశం ఇప్పట్లో లేదు. ఎందుకంటే ఫిబ్రవరి 23న సైనీ ప్రభుత్వంపై భూపేందర్ సింగ్ హూడా ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. తాజాగా తీర్మానాన్ని ప్రవేశపెట్టాలంటే ఆరు నెలల వ్యవధి అవసరం. అయితే ఇది బలపరీక్షకు సంబంధించిన అంశం కాదని, నైతికతకు సంబంధించినదని హూడా చెప్పారు.

## చివర దశకు చేరుకున్న పార్లమెంట్ ఎన్నికల ప్రచారం



హైదరాబాద్: పార్లమెంట్ ఎన్నికల ప్రచారం చివర దశకు చేరుకుంది. బీజేపీ అధిష్టానం అయితే తెలంగాణపై పూర్తి స్థాయిలో ఫోకస్ పెట్టింది. ప్రధాని మోదీ నుంచి కేంద్ర హెూ మంత్రి అమిత్ షా సహా బీజేపీ అగ్ర నేతలంతా తెలంగాణలో ఒకరి తర్వాత ఒకరు ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇక్కడ ఎలాగైనా పెద్ద మొత్తంలో ఎంపీ సీట్లను రాబట్టుకోవాలని బీజేపీ అధిష్టానం పట్టుదలతో ఉంది. ఈ క్రమంలోనే ఇప్పటికే పలు మార్లు తెలంగాణకు వచ్చి వెళ్లిన మోదీ, అమిత్ షాలు మరోసారి ప్రచారానికి రానున్నారు. ప్రచారానికి మరో మూడు రోజులు మాత్రమే సమయం ఉంది. తెలంగాణలో బీజేపీ అగ్రనేతల ప్రచారం జరుగనుంది. ఉదయం 9 గంటలకు భువనగిరిలో అమిత్ షా బహిరంగ సభ నిర్వహించనున్నారు. భువనగిరి బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్‌కు మద్దతుగా అమిత్ షా ప్రచారం నిర్వహించనున్నారు. ఉదయం 10 గంటలకు రఘునందనరావుకు మద్దతుగా నర్సాపూర్ సభలో మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్ పాల్గొననున్నారు. రేపు తెలంగాణకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రానున్నారు. నారాయణపేట, హైదరాబాద్ ఎల్బీ స్టేడియం సభల్లో పాల్గొననున్నారు. ఎల్లుండి మరోసారి తెలంగాణకు బీజేపీ అగ్రనేత అమిత్ షా రానున్నారు. వికారాబాద్, వనపర్తి బహిరంగ సభల్లో అమిత్ షా ప్రసంగించనున్నారు.

## డీబీటీ పథకాల అమలు.. సీఎస్‌కు ఈసీ కీలక ఆదేశాలు..




ఆంధ్రప్రదేశ్‌లో సార్వత్రిక ఎన్నికల సమయంలో డీబీటీ పథకాల అమలుపై ఎన్నికల కమిషన్ కీలక ఆదేశాలు జారీ చేసింది.. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డికి ఈసీ లేఖ రాసింది.. ఎన్నికల కోడ్ అమల్లోకి రాకముందే బటన్ నొక్కి వివిధ పథకాలకు నిధులు విడుదల చేశారన్న ఎన్నికల కమిషన్.. రెండు రోజుల్లో లబ్ధిదారుల ఖాతాలకు వెళ్లాల్సిన నిధులు ఇప్పటి వరకు పూర్తి స్థాయిలో చేరలేదని పేర్కొంది.. లబ్ధిదారుల ఖాతాలకు నిధుల జమలో జరిగిన జాప్యంపై వివరణతో కూడిన నివేదిక ఇవ్వాలని ఆదేశించింది.. ఖాతాలకు నిధులను జమ చేయడంలో జరిగిన జాప్యంపై రేపటిలోగా నివేదిక ఇవ్వాలని సీఎస్ కు ఈసీ ఆదేశాలు జారీ చేసింది.. మొత్తం ఆరు పథకాలకు ఎప్పుడెప్పుడు బటన్ నొక్కారనే విషయమై జాబితాను లేఖలో ప్రస్తావించిన ఈసీ. మొత్తంగా ఆరు పథకాలకు సంబంధించి రూ. 14,165.66 కోట్లకు బటన్ నొక్కారని పేర్కొంది.. అయితే, ప్రచారం పూర్తైన తర్వాత పోలింగ్‌కు ముందు 11, 12వ తేదీల్లో నిధుల విడుదలయ్యేలా చూశారన్న సమాచారం తమకు ఉందని లేఖలో వెల్లడించింది ఈసీ.. పోలింగ్ కు ముందు లబ్ధిదారుల ఖాతాలకు నిధుల విడుదల చేయడం కోడ్ ఉల్లంఘనే అవుతుందని తెలిపింది.. అయితే, ఎన్నికల కోడ్ ముగిశాక లబ్ధిదారుల ఖాతాలకు నిధులు జమ చేయాలని ఆదేశించింది ఎన్నికల కమిషన్. మరోవైపు.. ఆంధ్రప్రదేశ్‌లో సార్వత్రిక ఎన్నిలకు సంబంధించిన పోలింగ్ ముగిసిన తర్వాతే.. సంక్షేమ పథకాలకు సంబంధించిన సొమ్మును లబ్ధిదారుల ఖాతాల్లోకి ట్రాన్స్‌ఫర్ చేసుకోవాలని సూచించింది ఎన్నికల కమిషన్.. సంక్షేమ పథకాల్లో లబ్ధిదారులకు పోలింగ్ తేదీ తర్వాత నగదు జమ చేసుకోవచ్చని ఏపీ హైకోర్టుకు తెలిపింది ఎన్నికల సంఘం.. సంక్షేమ పథకాల లబ్ధిదారులకు నగదు జమ చేయకుండా.. ఎన్నికల కమిషన్ ఇచ్చిన ఆదేశాలు సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్ పై హైకోర్టులో విచారణ జరిగింది.. వైఎస్సార్ ఆసరా, జగనన్న చేయూత లబ్ధిదారులకు నగదు జమ చేయకుండా ఈసీ ఆదేశాలు ఇచ్చినట్టు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు పిటిషనర్.. అయితే దీనిపై స్పందించిన ఈసీ.. పోలింగ్ తేదీ తర్వాత నగదు ట్రాన్స్ ఫర్ చేసుకోవాలని కోర్టుకు తెలిపిన విషయం విదితమే.


### బీఆర్ఎస్ లేకుండా చేయాలని చూస్తున్నాడు..

## రేవంత్ రెడ్డిపై హరీష్ రావు ఫైర్




రేవంత్ రెడ్డి బీజేపీతో ములాఖాత్ అయి బీఆర్ఎస్ లేకుండా చేయాలనీ చూస్తున్నాడని మాజీ మంత్రి హరీశ్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. సిద్దిపేటలోని కొండా భూదేవి గార్డెన్స్ లో ముస్లిం మైనార్టీల సమావేశంలో హరీష్ రావు మాట్లాడుతూ.. బీజేపీతో పోరాడుతోంది బీఆర్ఎస్ మాత్రమే అన్నారు. మే 13 తరువాత బీజేపీ, కాంగ్రెస్ నాయకులు ఎవ్వరూ మీకు అందుబాటులో ఉండరన్నారు. బీజేపీతో బీఆర్ఎస్ పోరాటం వల్లనే కేసీఆర్ కూతురు జైలుకు వెళ్లాల్సి వచ్చిందన్నారు. బీజేపీతో మేము కలిసి ఉంటే కవిత అరెస్టు అయ్యేవారా అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి బీజేపీతో ములాఖాత్ అయి బీఆర్ఎస్ లేకుండా చేయాలనీ చూస్తున్నాడని మండిపడ్డారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, మోడీ తో కలిసివుండేది రేవంత్ రెడ్డి అన్నారు. బడేభాయ్ ఆగేభి తుమ్హారా ఆశీర్వాద్ చాహియే (ఇక ముందుకూడా నీ ఆశీర్వాదం కావాలి) అంటున్నాడని తెలిపారు. అంటే రేవంత్ ఉద్దేశం వచ్చే రోజుల్లో కూడా తనే(మోడీ)నే ఉంటాడనా అని ప్రశ్నించారు. మోడీ ఆశీర్వాదాలు ముందుముందు కావాలనే కదా అన్నారు. నేను ఆర్ఎస్ఎస్ లో పుట్టాను అని ఒకడు అంటారు, మరొకరేమో అదానికి వెళ్లి కౌగలించుకుంటాడు అన్నారు. రేవంత్ తన కుర్చీని కాపాడుకునేందుకు బీజేపీతో ఉన్నాడన్నారు. కాంగ్రెస్ పార్టీ బలహీనులను నిలబెట్టి బీఆర్ఎస్ కు ఓడించి బీజేపీని గెలిపించాలని చూస్తున్నాడని సంచలన వ్యాఖ్యలు చేశారు. మీరందరూ ఆలోచించి ఓటు వేయండి. ఈరోజు మెదక్ లో బీఆర్ఎస్ ఎట్టి పరిస్థిల్లోనైనా గెలవడం ఖాయమన్నారు.

## బీజేపీని గెలిపిస్తే.. ముస్లిం రిజర్వేషన్లు తీసేసి.. వారికి ఇస్తాం



హైదరాబాద్: 2024 ఎన్నికలు రాహుల్ గాంధీ వర్సెస్ నరేంద్ర మోడీ అని, ఇది అభివృద్ధికి ఓటు – జిహాద్‌కు ఓటు మధ్య పోటీ అని కేంద్ర హెూంమంత్రి అమిత్ షా గురువారం అన్నారు. తెలంగాణలోని యాదాద్రి భువనగిరి లోక్‌సభ నియోజకవర్గంలోని రాయగిరిలో ఎన్నికల ర్యాలీని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ 'చైనీస్ హామీ'కి వ్యతిరేకంగా ప్రధాని నరేంద్ర మోదీ 'భారతీయ హామీ'కి మధ్య ఎన్నికలు జరుగుతున్నాయన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, ఏఐఎంఐఎంల మధ్య ట్రయాంగిల్ బంధం ఉందని అభివర్ణించిన ఆయన, ఈ పార్టీలు రామనవమి ఊరేగింపు జరగనివ్వవని, సీఏఏను కూడా వ్యతిరేకిస్తున్నాయని అన్నారు. "ఈ వ్యక్తులు 'హైదరాబాద్ విమోచన దినోత్సవం' (సెప్టెంబర్ 17) జరుపుకోవడానికి అనుమతించరు. ఈ వ్యక్తులు సీఏఏని వ్యతిరేకిస్తున్నారు. ఇంతమంది షరియా, ఖురాన్ ఆధారంగా తెలంగాణను నడపాలని చూస్తున్నారు" అని అమిత్ షా అన్నారు. కశ్మీర్ ఎప్పటికీ భారత్‌లో అంతర్భాగమేనన్నారు. అక్కడ ఆర్టికల్ 370 రద్దు చేసి త్రివర్ణ పతాకం ఎగురవేశామన్నారు. "తెలంగాణ ప్రజలకు కశ్మీర్‌తో ఏం సంబంధం అని ఖర్గే ప్రశ్నించారు. ఖర్గే గారు కశ్మీర్ కోసం రాష్ట్ర వాసులు తమ ప్రాణాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారు" అని అమిత్ షా తెలిపారు. తెలంగాణలో ఈసారి బీజేపీ 10కిపైగా ఎంపీ స్థానాలను గెలుచుకుంటుందని అమిత్ షా ధీమా వ్యక్తం చేశారు. మూడు విడతల్లో ఇప్పటికే 200 సీట్లకుపైగా స్థానాల్లో గెలుస్తున్నామని, మొత్తం 400 స్థానాలు సాధిస్తామన్నారు. తెలంగాణలో డబుల్ డిజిట్ స్కోర్.. దేశంలో 400 సీట్లకు మార్గం సుగమం అవుతుందన్నారు. భువనగిరిలో బూర నర్సయ్య గౌడ్‌ను గెలిపిస్తే.. ముస్లిం రిజర్వేషన్లు తీసేసి.. ఎస్సీ, ఎస్టీలకు ఇస్తామని ప్రకటించారు.

# ఏపీ ఓటర్ల చూపు ఆ వైపేనా..






అమరావతి: ఆంధ్రప్రదేశ్ ఓటర్ల నాడీ ఎలా ఉంది.. అధికార వైసీపీపై వ్యతిరేకతకు కారణం ఏంటీ.? చంద్రబాబుకు ఒక్కసారిగా సానుభూతి ఎందుకు పెరిగింది. ఈ సారి రాష్ట్రంలో కూటమి పగ్గాలు చేపట్టనుందా..? ఇప్పుడు ఇవే ప్రశ్నలు రాజకీయ వర్గాల్లో జోరుగా సాగుతున్నాయి. పోలింగ్ తేదీ దగ్గర పడుతున్న కొద్ది ప్రజల ఆలోచన విధానం మారుతోంది. తెలుగుదేశం పార్టీ వైపు సానుకూలంగా ఉన్నారని విశ్వసనీయ సమాచారం.

### ఎందుకంటే..?

2019లో పరిస్థితి వేరు.. ఇప్పుడు వేరు. ఆ సమయంలో ఒక్క ఛాన్స్ అని ప్రజలను జగన్ అడిగారు. సరేలే అని అవకాశం ఇచ్చి ఉంటారు. ఛాన్స్ ఇస్తే ఏం చేశాడో ఆ జనమే చూశారు. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ప్రజా వేదిక కూల్చి తన మనస్తత్వాన్ని బయట పెట్టుకున్నాడు. తర్వాత విపక్ష నేతలను టార్గెట్ చేశాడు. తొలినాళ్లలో కరెంట్ సమస్య ఎక్కువగా ఉండేది. రహదారుల సమస్య గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఇప్పటికి రహదారుల మరమ్మతులు జరగలేదు. దాంతో ప్రజల ఇబ్బందులు అన్ని ఇన్ని కావు. మారుమూల ప్రాంతాల్లో కాదు.. పట్టణాలు, నగరాల్లో కూడా ఆశించిన స్థాయిలో రహదారుల మరమ్మతులు చేయలేదు. ఈ అంశం వైసీపీ ప్రభుత్వానికి మైనస్ అవనుందని తలపండిన రాజకీయ విశ్లేషకులు అభిప్రాయ పడ్డారు.

### లేని రాజధాని

రాష్ట్రం విడిపోయి పదేళ్లు అవుతోంది. ఇప్పటికీ ఆంధ్రప్రదేశ్‌కు రాజధాని లేదు. చంద్రబాబు అమరావతి రాజధాని నిర్మాణానికి అంకురార్పణ చేశారు. డెవలప్ జరిగే సమయంలో ప్రభుత్వం మారింది. అమరావతి రాజధాని నచ్చని జగన్ మూడు రాజధానుల పేరుతో డ్రామా చేసిన సంగతి తెలిసిందే. రాజధాని లేని రాష్ట్రంగా ఏపీ నిలిచింది. వైసీపీ కన్నా తెలుగుదేశం బెటర్ అని ఓటర్లలో అభిప్రాయం వ్యక్తమవుతోంది. మరోసారి తెలుగుదేశం పార్టీకి అవకాశం ఇస్తే రాజధాని నిర్మాణం పూర్తవుతుందని, చంద్రబాబు సంపద సృష్టిస్తారని క్షేత్రస్థాయిలో ప్రజల భావిస్తున్నారు. ఈ విషయాన్ని ఆనలిస్టులు సైతం అంగీకరిస్తున్నారు.

### నిరుద్యోగ సమస్య

గత ఐదేళ్ల నుంచి నిరుద్యోగ సమస్య పట్టి పీడిస్తోంది. వాలంటీర్లు తప్ప మిగతా కొలువుల నియామకం సరిగా లేదు. ఉద్యోగాల పేరుతో జగన్ తమను మోసం చేశాడని యువత భావిస్తోంది. గతంలో జగన్ వైపు ఉన్న యువకులు ఈ సారి చంద్రబాబు పక్షాన నిలబడే అవకాశం ఉంది. అలా జరిగితే ఓటు షేర్ భారీగా పెరిగి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి జయకేతనం ఎగరవేయడం ఖాయమని తెలుగుదేశం పార్టీ నేతలు అంటున్నారు.

### ఇసుక దోపిడి

ఆంధ్రప్రదేశ్‌లో తీరప్రాంతం ఎక్కువగా ఉంది. వాగుల్లో సారవంతమైన ఇసుక మేటలు కడుతోంది. ఇసుక ఉన్నప్పటికి భవన నిర్మాణాల కోసం వాడేందుకు ఆంక్షలు విధించారు. భవన నిర్మాణ కార్మికుల ఇబ్బందులను ఎదుర్కొన్నారు. కొందరు ఆత్మహత్య కూడా చేసుకున్నారు. వైసీపీ నేతలకు, ఆ పార్టీ అనుకూలంగా ఉండేవారికి ఇసుక రీచ్‌లు కేటాయించి అందినకాడికి దోచుకున్నారు. ఇసుక ధర ఆమాంతం పెంచేశారు. దీంతో ఇల్లు కట్టాలని అనుకునే మధ్య తరగతి వారు వెనకడుగు వేసే పరిస్థితి నెలకొంది.


### కొన్ని చోట్ల లేని టాయిలెట్స్

ఇప్పటికి కొన్ని జిల్లాల్లో ఇంటింటికి మరుగుదొడ్లు లేవు. ఇది ప్రధాన సమస్యగా మారింది. మరుగుదొడ్లు నిర్మించేందుకు ప్రభుత్వం రాయితీలు ప్రకటించలేదు. శ్రీకాకుళం జిల్లాలో ఆముదాల వలస, ఎట్చర్ల నియోజకవర్గాల్లో ఇప్పటికి టాయిలెట్స్ లేవు. మారుమూల ప్రాంతాలు, ఇతర చోట్ల కూడా ఇంటింటికి మరుగుదొడ్డి లేదు.

### కలిసొచ్చిన కూటమి అంశం

తెలుగుదేశం పార్టీతో జనసేన, బీజేపీ కలిసి వచ్చాయి. గత ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని ప్రజల్లో అసంతృప్తి ఉంది. కూటమి కలిసి రావడంతో ఈ సారి అవకాశం ఇవ్వాలని ఆలోచనలో ఉన్నారు. చంద్రబాబు, లోకేశ్, పవన్ కల్యాణ్, నరేంద్ర మోదీ, అమిత్ షా క్షేత్రస్థాయిలో ప్రజలను కలిశారు. జగన్ సర్కార్ చేసిన అవినీతిని ప్రతి సభ, సమావేశం, ర్యాలీ, రోడ్ షోలో ఎండగట్టారు. మేమంతా ఒక్కటి అని సంకేతం ఇవ్వడంతో అభివృద్ధి జరుగుతుందనే ఆశ జనాల్లో ఉంది. కూటమి వల్ల తమకు మేలు జరుగుతుందని, తమ బతుకులు బాగు పడతాయనే భావన ప్రజల్లో నెలకొంది.

# రిజర్వేషన్లపై రాద్ధాంతం.. రాజ్యాంగం ఏం చెబుతోంది..




దేశంలో సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో రోజుకో అంశం తెరమీదకు వస్తోంది. ప్రతిపక్షం ఒక అంశం తెరపైకి తీసుకొస్తే.. దానికి ధీటుగా అధికార పక్షం మరొక అంశాన్ని లేవనెత్తుతోంది. ఇటీవల కాలంలో ఎన్నికల ప్రచారం లో అభివృద్ధి అజెండా పక్కకు వెళ్లిపోయింది. అధికారంలోకి వస్తే ఏం చేస్తాం.. గతంలో ఏం చేశామనే ముచ్చట్లే లేవు. ఎన్నికల ప్రచారం మొత్తం రెండే రెండు అంశాల చుట్టూ తిరుగుతున్నాయి. అవే రిజర్వేషన్లు, రాజ్యాంగం. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మహిళల మెడల్లో పుస్తెల తాళ్లు సైతం ముస్లింలకు పంచిపెడతారని ప్రధాని మోదీ విమర్శించడంతో అసలు రాజకీయం మొదలైంది. అలాగే ముస్లిం రిజర్వేషన్లను అమలు చేయబోమని, వాటిని రద్దు చేస్తామని బీజేపీ అగ్రనేతలు బహిరంగంగా ప్రకటించారు. దీనికి ప్రతిగా మోదీ మరోసారి అధికారంలోకి వస్తే ఎస్సీ, ఎస్టీ, బీసీల రిజర్వేషన్లు తీసేస్తారని, రాజ్యాంగాన్ని మార్చేస్తారనే ప్రచారాన్ని కాంగ్రెస్ ఎత్తుకుంది. తాజాగా కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఎస్సీ, ఎస్టీ, ఒబిసి రిజర్వేషన్లను తగ్గించి ముస్లింలకు ఇస్తారంటూ బీజేపీ ప్రచారం చేస్తోంది. దీంతో ఎన్నికల ప్రచారం మొత్తం రాజ్యాంగం, రిజర్వేషన్ల కేంద్రంగా జరుగుతోంది. అసలు రిజర్వేషన్లపై రాజ్యాంగం ఏమి చెబుతోంది. మతాలవారీ రిజర్వేషన్లు ఇచ్చేందుకు అవకాశం ఉందా.. రిజర్వేషన్లు ఏ ప్రాతిపదికన ఇస్తారనే విషయాలు తెలుసుకుందాం.

### ముస్లింలకు రిజర్వేషన్లు..!

దేశంలో ఎస్సీ, ఎస్టీ, ఒబిసి రిజర్వేషన్లను లాక్కొని ముస్లింలకు ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ భావిస్తోందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఎన్నికల సభలో చెబుతున్నారు. కర్ణాటకలో కాంగ్రెస్ రాత్రికి రాత్రే ముస్లింలను ఒబిసిలుగా ప్రకటించి, 27 శాతం రిజర్వేషన్ల పరిధిలోకి తీసుకొచ్చిందంటున్నారు. తాజా బీహార్ మాజీ ముఖ్యమంత్రి లాలూ ప్రసాద్ ముస్లింలకు రిజర్వేషన్లకు అనుకూలమని ప్రకటించడం మరింత వివాదానికి దారితీసింది. బీజేపీ మాత్రం మత రిజర్వేషన్లకు తాము వ్యతిరేకమని, మతపరంగా రిజర్వేషన్లను రాజ్యాంగం అనుమతించదని అంటున్నారు.

### బ్రిటిషుల కాలం నుంచి..

దేశానికి స్వాతంత్ర్యం రావడానికి సుమారు 20 సంవత్సరాల ముందు రిజర్వేషన్ల విధానం అమలులో ఉంది. అంటరాని కులాల విముక్తి కోసం బ్రిటీష్ వారు షెడ్యూల్డ్ కులాలు పేరుతో షెడ్యూల్‌ను రూపొందించి అమలు చేశారు. స్వాతంత్ర్యానంతరం రూపొందించిన భారత రాజ్యాంగంలో కుల రిజర్వేషన్లు కల్పించి, షెడ్యూల్డ్ కులాలు-షెడ్యూల్డ్ తెగ (ఎస్సీ-ఎస్టీ)కింద ప్రత్యేక ప్రయోజనాలు కల్పించారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 341, 342లో రిజర్వేషన్లకు సంబంధించిన అంశాన్ని పొందుపర్చారు. అదే సమయంలో, ఆర్టికల్ 16 (4) వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్లను రాజ్యాంగం అనుమతిస్తుంది. షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు అంటే ఏమిటో రాజ్యాంగంలో ప్రస్తావన లేకపోయినా.. గవర్నర్ సలహా మేరకు రాష్ట్రపతి నిర్ణయం తీసుకుంటారని రాజ్యాంగంలో పేర్కొన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 15 (4) మరియు 15 (5) విద్యాపరంగా సామాజికంగా వెనుకబడిన తరగతులు లేదా ఎస్సీ, ఎస్టీల కోసం ప్రత్యేక నిబంధనలను చేర్చబడ్డాయి.

### పదేళ్లపాటు..

ప్రభుత్వ రంగ ఉద్యోగాలు, ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఎస్సీలకు 15 శాతం, ఎస్టీలకు 7.5 శాతం రిజర్వేషన్లు కల్పించాలని రాజ్యాంగ సభ నిర్ణయించింది. 10 ఏళ్లు మాత్రమే అమలు చేయాలని, ఆ తర్వాత సామాజిక పరిస్థితులను సమీక్షించి దానికి అనుగుణంగా నిర్ణయం తీసుకోవాలని రాజ్యాంగంలో పేర్కొన్నారు. అయితే ఏ ప్రభుత్వమూ దీనిని సమీక్షించలేదు. కానీ రిజర్వేషన్ల శాతం పెరుగుతూ వస్తున్నాయి. గరిష్టంగా 50 శాతానికి మించి రిజర్వేషన్లు ఉండకూడదనే నిబంధన ప్రకారం రిజర్వేషన్లు అమలవుతున్నాయి.

### మండల్ కమిషన్ నివేదిక తర్వాత..

1980లో మండల్ కమిషన్ నివేదిక తర్వాత రిజర్వేషన్ కోటాను 49.5 శాతానికి పెంచాలని సిఫార్సు చేసింది. కానీ ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ నేతృత్వంలోని ప్రభుత్వాలు ఈ సిఫార్సులను పట్టించుకోలేదు. ఆ తరువాత వీపీ సింగ్ ప్రభుత్వం 1990 సంవత్సరంలో మండల కమిషన్ సిఫార్సులను అమలు చేసింది. 3,743 కులాలను ఓబీసీలో చేర్చి 27 శాతం రిజర్వేషన్లు కల్పించారు. ఎస్సీ-ఎస్టీలకు ఇప్పటికే 22.5 శాతం రిజర్వేషన్లు అమలులో ఉన్నాయి. ఈ విధంగా రిజర్వేషన్లు 49.5 శాతానికి చేరాయి. మండల్ కమిషన్ స్వయంగా ముస్లిం సమాజంలోని కొన్ని కులాలను OBCలో చేర్చాలని సిఫార్సు చేసింది. దీంతో ముస్లింలలో కొంతమందిని ఓబీసీల్లో చేరుస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. 1992లో ఒబిసి రిజర్వేషన్లు సమర్థించబడ్డాయి. దీంతో ఈ రిజర్వేషన్లు కేంద్ర ప్రభుత్వ విద్యా సంస్థల్లో అమలులోకి వచ్చాయి. ఆర్థిక ప్రాతిపదికన రిజర్వేషన్లు ఇవ్వాలనే అంశాన్ని రాజ్యాంగ సభలో ప్రస్తావించినప్పటికీ.. దీనిపై ఏకాభిప్రాయం కుదరలేదు. కానీ అగ్రవర్ణాల్లో పేదలకు పది శాతం రిజర్వేషన్లు కలిస్తూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

### మత ప్రాతిపదికన రిజర్వేషన్లపై..

మత ప్రాతిపదికన రిజర్వేషన్ విషయానికొస్తే.. రాజ్యాంగంలో దీని గురించి ఎలాంటి నిబంధన పెట్టలేదని రాజ్యాంగ నిపుణులు చెబుతున్నారు. మైనార్టీ, వెనుకబడిన వర్గాల ప్రజలకు రాజ్యాంగంలో వేర్వేరుగా హక్కులు కల్పించబడ్డాయి. ఏ మతానికి చెందిన వారైనా దాని పరిధిలోకి వస్తే, వారు మైనార్టీ లేదా వెనుకబాటుతనం ఆధారంగా రిజర్వేషన్ల ప్రయోజనాన్ని పొందవచ్చు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 15, 16 ప్రకారం, కేవలం మతం ఆధారంగా ఎవరికీ రిజర్వేషన్లు ఇవ్వకూడదనే విషయాన్ని స్పష్టం చేస్తోంది.

### రాజ్యాంగం ప్రకారమే అంటూ..

మతం పేరుమీద రిజర్వేషన్లను రాజ్యాంగం అనమతించదని, భారత రాజ్యాంగం ప్రకారమే తాము నడుచుకుంటామని బీజేపీ ఎన్నికల ప్రచారంలో చెబుతోంది. మరోవైపు కాంగ్రెస్ మాత్రం ముస్లిం రిజర్వేషన్లను కొనసాగిస్తామని, మతం ప్రాతిపదికన కాకుండా ముస్లింలలో వెనుకబడిన వారికే రిజర్వేషన్లు ఇస్తామని కాంగ్రెస్ చెబుతోంది. దీంతో ఈ ఎన్నికల్లో రిజర్వేషన్లు, రాజ్యాంగం అంశాలు ప్రచార అస్త్రాలుగా మారాయి. ఓటర్లు ఎవరి వాదనను నమ్ముతున్నారనేది జూన్4న తేలనుంది.

# సీఎంగా రేవంత్ పనికిరారు



### 12 ఎంపీ సీట్లు ఇస్తే శాసించేది కేసీఆరే

## రాజకీయ కక్షతోనే కవిత అరెస్టు: కేటీఆర్

నాగర్‌కర్నూల్/గద్వాల/సైదాబాద్, : "ఆరు గ్యారెంటీల పేరిట ప్రజలను మోసగించిన రేవంత్‌రెడ్డి సీఎంగా పనికి రారు. ప్రజాస్వామ్యయుతమైన పదవిలో ఉండి పేగులు మెడలో వేసుకుంటా.. పొడుస్తా అని మాట్లాడటం ఎంతవరకు సమంజసం. జేబులో కత్తెర పెట్టుకొని తిరుగుతున్నానని చెప్పిన సీఎం రేవంత్‌రెడ్డికి జేబు దొంగలకు తేడా ఏముంది?లోక్‌సభ ఎన్నికల్లో రాష్ట్రం నుంచి 12 ఎంపీ స్థానాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించండి. ఆరు నెలల్లో రాష్ట్ర రాజకీయాలను శాసించేంది కేసీఆరే" అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. బుధవారం ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తి, అచ్చంపేట, జోగుళాంబ గద్వాల జిల్లా గద్వాలల్లో జరిగిన రోడ్‌షోల్లో పాల్గొని ప్రసంగించారు. ప్రభుత్వాన్ని నడపడమంటే పాన్ డబ్బా కాదనే విషయాన్ని రేవంత్‌రెడ్డి గ్రహించాలన్నారు. పచ్చి అబద్ధాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెసను, దేవుళ్ల పేరు చెప్పి ఓట్లు కొల్లగొట్టాలనుకుంటున్న బీజేపీకి తెలంగాణ ప్రజానీకం గట్టిగా గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. కేసీఆర్ యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని అత్యంత బ్రహ్మాండంగా నిర్మించారని, అయినా తాము దేవుళ్ల పేరు చెప్పి ఓట్లు అడగడం లేదన్నారు. పాలనాసౌలభ్యం కోసం చేసిన జిల్లాలను రేవంత్‌రెడ్డి తీసేసి పార్లమెంటుకో జిల్లా పెడుతా అంటున్నారని, అదే జరిగితే జిల్లాలో కొనసాగుతున్న మెడికల్ కాలేజీలు, జిల్లా ఆస్పత్రులు పోతాయని పేర్కొన్నారు. రూ.2 లక్షల రుణమాఫీని డిసెంబరు 9న మాఫీ చేస్తానని చెప్పిన ముఖ్యమంత్రి.. ఇప్పుడు ప్రమాణాలతో నెట్టుకొస్తున్నారని విమర్శించారు. బీజేపీతో తమ పార్టీకి లోపాయికారి ఒప్పందం ఉన్నదంటూ కాంగ్రెస్ నాయకులు చేస్తున్న ఆరోపణలు కేటీఆర్ తిప్పికొట్టారు. 'రాజకీయ కక్షసాధింపుతోనే అబద్ధపు మద్యం కుంభకోణం కేసులో తన సోదరి(కవిత)ని అరెస్టు జైల్లో పెట్టారు. ఇలాంటప్పుడు బీజేపీతో మా పార్టీకి ఒప్పందం ఎలా ఉంటుంది? బీజేపీతో మా పార్టీ ఎప్పుడూ పొత్తు పెట్టుకోదు. ఎలాంటి ఒప్పందాలూ చేసుకోదు' అని కేటీఆర్ స్పష్టం చేశారు.

### క్రిశాంక్ అరెస్టు అప్రజాస్వామికం

బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ క్రిషాంక్ అరెస్టు ప్రజాస్వామికమని, సీఎం రేవంత్ రెడ్డి అధికార దుర్వినియోగంతో తప్పుడు కేసు పెట్టించారని కేటీఆర్ అరోపించారు. చంచల్‌గూడ జైలులో రిమాండ్‌లో ఉన్న క్రిశాంక్‌ను బుధవారం కేటీఆర్ పరామర్శించారు. ఓయూలో మెస్ అంశానికి సంబంధించి క్రిశాంక్ పెట్టిన సర్క్యులర్ తప్పైతే తాను చంచల్‌గూడ జైలుకు వెళ్లడానికి సిద్ధమేనని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి పెట్టిన సర్క్యులర్ ఫేక్ అని తాము రుజువు చేస్తే ఆయన జైలులో కూర్చుంటారా? అంటూ సవాల్ విసిరారు. తన భర్త చేయని తప్పునకు రాష్ట్ర ప్రభుత్వం తప్పుడు కేసులు పెట్టి వేధిస్తోందని క్రిశాంక్ భార్య సుహాసిని ఆరోపించారు. జైలులో కేటీఆర్‌తో పాటు ఆమె కూడా క్రిశాంక్‌ను కలిసి మాట్లాడారు.

# ఏపీలో పథకాల డబ్బులు అప్పుడే-ఈసీ క్లారిటీ..!






ఏపీలో వైసీపీ ప్రభుత్వం ప్రస్తుతం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు మే నెలలో లబ్ధిదారులకు ఇవ్వాల్సిన నిధుల విడుదలపై ఎన్నికల సంఘం ఇవాళ క్లారిటీ ఇచ్చేసింది. ఇప్పటికే పథకాల నిధుల విడుదలకు ఈసీ బ్రేక్ వేయడంపై హైకోర్టులో పిటిషన్ దాఖలైన నేపథ్యంలో ప్రభుత్వానికి ఈసీ నుంచి క్లారిటీ లభించింది. అలాగే ఈ నిధుల విడుదల కోసం ఎదురుచూస్తున్న లబ్ధిదారులకు కూడా స్పష్టత వచ్చినట్లయింది. రాష్ట్రంలో ఎన్నికల నోటిఫికేషన్ రాక ముందే మేనెలలో విడుదల చేయాల్సిన సంక్షేమ పథకాల నిధులకు సీఎం జగన్ బటన్ నొక్కేశారు. అయితే ఈ నిధుల విడుదల మాత్రం చేయలేదు. ఈ నేపథ్యంలో ఎన్నికల వేళ నిధుల విడుదలకు సిద్ధమైన ప్రభుత్వానికి ఈసీ గతంలోనే షాకిచ్చింది. మేనెలలో విడుదల కావాల్సిన విద్యాదీవెన, రైతు భరోసా నిధుల్ని విడుదల చేయకుండా ఆదేశాలు ఇచ్చింది. దీనిపై లబ్ధిదారులు హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టులో సంక్షేమ పథకాల నిధుల విడుదలకు ఈసీ బ్రేక్ వేయడంపై విచారణ జరిగింది. ఈ సందర్భంగా ఈసీ వాదనలు వినిపిస్తూ ఏపీ ప్రభుత్వాన్ని సంక్షేమ పథకాల నిధులు వెంటనే విడుదల చేయాల్సిన అవసరం ఏంటో చెప్పాలని కోరినట్లు తెలిపింది. దీంతో హైకోర్టు కూడా ఈసీకి ఈ విషయంలో వివరణ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించింది. ఈ నేపథ్యంలో సంక్షేమ పథకాలను ఎన్నికలు ముగిసేలోపు విడుదల చేయొద్దంటూ తాజాగా ఈసీ మార్గదర్శకాలు పంపింది. ఎన్నికలు ముగిశాక పథకాల నిధులు విడుదల చేసుకోవచ్చని సూచించింది.

# జగన్ విదేశీ పర్యటనపై సీబీఐ నిర్ణయం ఇదే..!



ఏపీలో ఎన్నికల పోలింగ్ ముగిసిన తర్వాత కుటుంబంతో కలిసి విదేశీ పర్యటనకు వెళ్లేందుకు సీఎం జగన్ సిద్ధమవుతున్నారు.ఇందులో భాగంగా గతంలో అక్రమాస్తుల కేసులో సీబీఐ కోర్టు పెట్టిన షరతులను సడలించాలని పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ జరిపిన సీబీఐ కోర్టు.. సీబీఐ అభిప్రాయం కోరింది. దీంతో సీబీఐ ఇవాళ అఫిడవిట్ రూపంలో తన అభిప్రాయం కోర్టుకు సమర్పించింది. ఇందులో వైఎస్ జగన్ విదేశీ పర్యటనకు సీబీఐ అభ్యంతరం తెలిపింది. జగన్ విదేశీ టూర్ కు అనుమతి ఇవ్వొద్దని సీబీఐ కోర్టును కోరింది. ఇప్పటికే ఓసారి విదేశీ పర్యటనకు వెళ్లి వచ్చారని, ఇప్పుడు ఆయనపై నమోదైన అక్రమాస్తుల కేసులో విచారణ కీలక దశలో ఉన్న తరుణంలో విదేశాలకు వెళ్లేందుకు అనుమతించవద్దని సీబీఐ కోర్టును కోరింది. దీనిపై సీబీఐ కోర్టు తన నిర్ణయాన్ని ఈ నెల 14కు వాయిదా వేసింది. వాస్తవానికి రాష్ట్రంలో ఎన్నికల పోలింగ్ పూర్తయ్యాక మే 17న కుటుంబంతో కలిసి లండన్ వెళ్లేందుకు జగన్ ప్లాన్ చేసుకున్నారు. లండన్ లో చదువుకుంటున్న కుమార్తె వద్దకు వెళ్లి.. అక్కడి నుంచి ఫ్రాన్స్, స్విట్జర్లాండ్ వెళ్లేందుకు జగన్ షెడ్యూల్ సిద్ధం చేసుకున్నారు. అయితే సీబీఐ మాత్రం భిన్నంగా ఆలోచిస్తోంది. ఇప్పటికే అక్రమాస్తుల కేసులో విచారణ ఆలస్యమవుతుండటంపై నేరుగా సీబీఐ కోర్టు తాజాగా సీరియస్ అయింది. ఇలాంటి తరుణంలో మరోసారి విదేశీ పర్యటనకు.. అదీ 15 రోజుల పాటు అనుమతి ఇవ్వడం సరికాదని భావిస్తోంది. అయితే సీబీఐ కోర్టు దీనిపై తుది నిర్ణయం తీసుకోనుంది.

# జగన్‌కు జై కొట్టిన ఎన్టీఆర్ ఫ్యాన్స్..భారీ ర్యాలీతో హల్ చల్






ఏపీ రాజకీయాల్లో జూనియర్ ఎన్టీఆర్ మరోసారి వార్తల్లో నిలిచారు. ఎన్టీఆర్ రాజకీయాలకు దూరంగా ఉన్నప్పటికీ .. రాజకీయాలు మాత్రం ఆయన్ను వదలడం లేదు. 2019 ఎన్నికల్లో టీడీపీ ఘోరంగా ఓడిపోయిన తరువాత పార్టీ పగ్గాలు జూనియర్ ఎన్టీఆర్‌కు అప్పగించాలనే డిమాండ్ వినిపించింది. గోరంట్ల బుచ్చయ్య చౌదరి వంటి సీనియర్ నేతలు సైతం చంద్రబాబు పార్టీ అధ్యక్షుడుగా తప్పుకుని జూనియర్ ఎన్టీఆర్ పార్టీకి బాధ్యతలు ఇవ్వాలని సలహా ఇచ్చారు. చంద్రబాబు మాత్రం నారా లోకేష్ పార్టీకి భవిష్యత్తు నాయకుడు అని తేల్చేశారు. అయినప్పటికీ ఎక్కడో ఒక చోట టీడీపీలో జూనియర్ ఎన్టీఆర్ పేరు వినిపిస్తూనే ఉంది. ఇటీవల టీడీపీ సభలో జూనియర్ ఎన్టీఆర్ ఫ్లెక్సీకి అభిమానులు పాలాభిషేకం చేయడం సంచలనంగా మారింది. చిత్తూరు జిల్లాలో సైతం టీడీపీ ర్యాలీలో జూనియర్ ఎన్టీఆర్ ఫ్లెక్సీలకు అభిమానులు పాలాభిషేకం చేశారు. అభిమానులు అక్కడితో ఆగకుండా టీడీపీ నేతల ముందే జై ఎన్టీఆర్ అంటూ నినాదాలు చేశారు. ఇక గుడివాడ ఎమ్మెల్యే కొడాలి నాని నామినేషన్ కార్యక్రమానికి కూడా ఎన్టీఆర్ అభిమానులు భారీగా హాజరైయ్యారు. కొడాలి నానికి మద్దతుగా ఎన్టీఆర్ అభిమానులు భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. అభిమానులు ఎన్టీఆర్ ఫ్లెక్సీలు, ఫొటోలతో కూడిన జెండాలతో కొడాలి నాని నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. తాజాగా సీఎం జగన్ సభలో కూడా ఎన్టీఆర్ అభిమానులు హల్ చల్ చేశారు. కర్నూల్ బహిరంగ సభలో పాల్గొన్న జగన్ అక్కడ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ బహిరంగ సభలో ఎన్టీఆర్ అభిమానులు ఆయన ఫొటో ఉన్న జెండాలతో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రభాస్ అభిమానుల సైతం సీఎం సభలో సందడి చేశారు. జగన్, ప్రభాస్ ఫొటోలతో కూడిన జెండాలతో సభకు వచ్చి వైసీపీకి మద్దతుగా నిలిచారు. మెజార్టీ ఎన్టీఆర్ అభిమానులు వైసీపీకి మద్దతు తెలుపుతున్నారు. 2009 ఎన్నికల సమయంలో తన తాత స్థాపించిన తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం ప్రచారం కూడా నిర్వహించారాయన. ఎన్నికల ప్రచారంలో ప్రత్యర్థులకు చెమటలు పట్టించారు. కాకపోతే ఆ ఎన్నికల్లో తెలుగుదేశం ఓడిపోవడం.. ఆ తరువాత టీడీపీలో చోటు చేసుకున్న అంతర్గత కలహాలతో ఎన్టీఆర్ రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు. దీనికి తోడు టీడీపీ అధినేత చంద్రబాబు అరెస్ట్ అయిన సందర్భంలో ఎన్టీఆర్ స్పందించకపోవడంతో ఆయనపై పార్టీ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీంతో అప్పటి నుంచి ఆయన కెరీర్ మీదనే దృష్టిని సారించారు. ప్రస్తుతం ఎన్టీఆర్ కొరటాల శివ దర్శకత్వంలో 'దేవర' అనే సినిమాలో నటిస్తున్నారు.

## మోసాలతో యుద్ధం చేస్తున్నాం..
# అన్నీ స్థానాల్లో గెలవాలి



మోసాలతో యుద్ధం చేస్తున్నాం.. వాలంటీర్లు ఇంటికే రావాలన్న, పెద్దవాళ్ల బతుకు మరాలన్నా, వైద్యం, వ్యవసాయం మెరుగుపడాలన్నా.. ఫ్యాన్ గుర్తు ఉన్న రెండు బటన్లు నొక్కాలి.. 175 ఎమ్మెల్యే, 25 ఎంపీ స్థానాలు గెలవాలని పిలుపునిచ్చారు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి. కర్నూలులో ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఆయన.. ఈ సందర్భంగా మాట్లాడారు. మేనిఫెస్టో ను చెత్తబుట్టలో వేసే సంప్రదాయాన్ని మార్చేశాము.. 99 శాతం మేనిఫెస్టో అమలు చేశాం.. 59 నెలల కాలంలో 2 లక్షల 70 వేల కోట్లు అక్క, చెల్లెమ్మలు ఖాతాలకు పంపించాం అని తెలిపారు. వివక్ష, లంచాలకు తావు లేదు.. ప్రభుత్వ స్కూళ్లలో డిజిటల్ బోధన, ట్యాబ్లు, బైలింగువల్ టెక్స్ట్ పుస్తకాలు.. ఇలా గతంలో ఎన్నడూ లేని విధంగా చేశాం అన్నారు.. అమ్మ ఒడి, గోరుముద్ద, విద్య దీవెన, వసతి దీవెన.. గతంలో ఎప్పుడైనా చూశారా? అని ప్రశ్నించారు. ఒకటో తేదీ తొలి పొద్దుకే పెన్షన్ చేతిలో పెడుతున్న పెద్దకొడుకు

# అదానీ, అంబానీ నుంచి ఎంత ముట్టింది

**ఐదేళ్లుగా విమర్శలు.. ఇప్పుడు మౌనమేల?**
**ఎన్నికల సమయంలోనే ఈ మార్పు ఏమిటి?**
**టెంపోల్లో ఎంత నల్లధనం అందింది?**
**కాంగ్రెస్‌పై ప్రధాని మోదీ ప్రశ్నల వర్షం**
**పదేళ్లలో ప్రతీ రంగాన్ని అభివృద్ధి చేశాం**
**మూడు దశల ఎన్నికల్లో బీజేపీదే హవా**
**గెలిచే సీట్ల కోసం కాంగ్రెస్ భూతద్దంతో వెతుకుతోంది.. ఇకపై మైక్రోస్కోప్ అవసరం**
**ఇండీ గెలిస్తే ఐదేళ్లలో ఐదుగురు ప్రధానులు**
**అయోధ్య రామమందిరానికి తాళం వేయాలని కాంగ్రెస్ యోచన**
**కాంగ్రెస్, బీఆర్ఎస్‌లది అవినీతి బంధం**
**హైదరాబాద్‌ను మజ్లిస్‌కు లీజుకిచ్చారు**
**వేములవాడ, వరంగల్ బీజేపీ సభల్లో ప్రధాని**



వేములవాడ, వరంగల్, సిరిసిల్ల, : గడచిన ఐదేళ్లుగా అదానీ, అంబానీలపై విమర్శలు గుప్పించిన కాంగ్రెస్.. ఎన్నికల ప్రక్రియ మొదలు కాగానే ఎందుకు మౌనం దాల్చిందో స్పష్టం చేయాలని ప్రధాని నరేంద్రమోదీ డిమాండ్ చేశారు. ఈ ఎన్నికలకు అదానీ, అంబానీల నుంచి ఎంత ముట్టిందో చెప్పాలన్నారు. 'ఐదేళ్లుగా విమర్శిస్తూ వచ్చి, ఎన్నికల ప్రక్రియ ఆరంభం కాగానే అదానీ, అంబానీలపై రాత్రికి రాత్రే విమర్శలు ఎందుకు ఆగిపోయాయి? తెలంగాణ గడ్డపై నుంచి ప్రశ్నిస్తున్నా... టెంపోల్లో ఎంత నల్లధనం మీకు చేరింది?' అని కాంగ్రెసను మోదీ నిలదీశారు. దాల్ మే కుచ్ కాలా హై అని వ్యాఖ్యానించారు. బుధవారం వేములవాడ, వరంగల్‌లలో బీజేపీ జనసభ పేరుతో నిర్వహించిన బహిరంగసభల్లో మోదీ ప్రసంగించారు. గడచిన పదేళ్లలో ఎన్‌డీఏ ప్రభుత్వం ప్రతీ రంగాన్ని అభివృద్ధి చేస్తూ వస్తోందన్నారు. 'వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు సాగురంగాన్ని ఆధునీకరిస్తున్నాం. నానో యూరియా, డ్రోన్ల వినియోగాన్ని ప్రోత్సహిస్తున్నాం. కిసాన్ సమ్మాన్ నిధి, ఫసల్ బీమా అమలు చేస్తున్నాం. ప్రతీ ఇంటికీ అభివృద్ధి ఫలాలు అందేలా కృషిచేస్తున్నాం. టెక్స్‌టైల్ పార్కులు అభివృద్ధి చేస్తున్నాం. మీ ఒక్క ఓటుతో... ఐదో అతిపెద్ద ఆర్థిక శక్తిగా భారత్ ఎదిగింది. 370 ఆర్టికల్ రద్దు చేశాం. రక్షణ రంగంలో ఉత్పత్తులను దిగుమతి చేసుకునే స్థాయి నుంచి ఎగుమతి చేసే స్థాయికి ఎదిగాం. ఇవన్నీ చేసింది నేను కాదు.. మీరిచ్చిన ఓటు బలం' అని ప్రధాని మోదీ స్పష్టం చేశారు.

### విజయపథంలో బీజేపీ

లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ విజయపథంలో దూసుకుపోతోందని, మూడో దశలో ఇది స్పష్టమైందని మోదీ తెలిపారు. కాంగ్రెస్, ఇండీ (ఇండియా) కూటమి ఫ్యూజు ఊడిపోయిందని ఎద్దేవా చేశారు. ఈ మూడు దఫాల్లో ఎక్కడ గెలిచే అవకాశం ఉందో తెలుసుకోవడానికి కాంగ్రెస్ నాయకులు భూతద్దం పెట్టి వెతుకుతున్నారని, ఇక నాలుగో దశలో ఆ పార్టీకి భూతద్దం కూడా సరిపోదు.. మైక్రోస్కోప్ అవసరం అని పేర్కొన్నారు. ఇండీకూటమి ఐదేళ్లు, ఐదుగురు పీఎంలు ఫార్ములాతో వస్తోందని.. కూటమిలోని ప్రతీ పార్టీ నుంచి ఏటా ఒకరు ప్రధానిగా ఉండాలని వారు నిర్ణయించుకున్నట్లు ప్రచారం జరుగుతోందన్నారు. ఏడాదికో ప్రధాని ఉంటే పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించుకోండి అని హెచ్చరించారు. మీ పిల్లల భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలన్నా, వికసిత్ భారత్, వికసిత్ తెలంగాణ లక్ష్యం నెరవేరాలన్నా ఫిర్ ఏక్ బార్ మోదీ సర్కార్ కావాలని మోదీ పిలుపునిచ్చారు.

### మతపరమైన రిజర్వేషన్లు రాజ్యాంగం వ్యతిరేకం

మతపరమైన రిజర్వేషన్లు రాజ్యాంగం వ్యతిరేకమని మోదీ పేర్కొన్నారు. ఎస్సీ ఎస్టీ, బీసీల రిజర్వేషన్‌లు లాక్కుని ముస్లింలకు ఇవ్వాలని కాంగ్రెస్ ప్రయత్నిస్తోందన్నారు. తెలంగాణలో మాదిగలకు రిజర్వేషన్‌లు ఇవ్వడానికి కూడా కాంగ్రెస్ వ్యతిరేకంగా ఉందని, రిజర్వేషన్‌లను రద్దుచేస్తే చూస్తూ ఊరుకుంటారా? అని ప్రశ్నించారు. ఎస్సీ వర్గీకరణ చేసి తీరుతామని, ఈ మేరకు మంద కృష్ణ మాదిగకు, మాదిగ సమాజానికి ఇచ్చిన మాట మర్చిపోనని మోదీ తెలిపారు.

### కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒకే తాను ముక్కలు

బీఆర్ఎస్, కాంగ్రెసలు కుటుంబ పార్టీలని, ఆ రెండు పార్టీలను కలిపేది అవినీతి, బుజ్జగింపు రాజకీయాలు, జీరో గవర్నెన్స్ (పాలనా శూన్యత) అని విమర్శించారు. ఈ రెండు పార్టీలు ఒకే తాను ముక్కలు.. నాణేనికి బొమ్మా బొరుసు.. వీరి నుంచి తెలంగాణను కాపాడుకోవాల్సిన అవశ్యకత ఉందని అన్నారు. బీజేపీకి మాత్రం దేశం తర్వాతే కుటుంబమని తెలిపారు. అవినీతిలో కాంగ్రెస్, బీఆర్ఎసలది ఫెవికాల్ బంధమని.. బహిరంగంగా ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటారు కానీ తెరవెనుక మాత్రం వారిది అవినీతి సిండికేట్ అని పేర్కొన్నారు. పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్.. ఓటుకు నోటు కేసుపై ఎందుకు దర్యాప్తు కొనసాంచలేదు? కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిపై ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఆరోపణలు చేసిన కాంగ్రెస్, ఇప్పుడు అధికారంలోకి వచ్చిన తర్వాత హడావుడి తప్ప ఏం చేసింది? అని మోదీ నిలదీశారు. కాళేశ్వరం వ్యవహారంలో బీఆర్ఎసను కాంగ్రెస్ రక్షిస్తోందన్నారు. దేశవ్యాప్తంగా సూపర్‌హిట్ అయిన ట్రిపుల్ ఆర్ సినిమాకు రూ.వెయ్యి కోట్ల కలెక్షన్ వచ్చిందని, కానీ, తెలంగాణలో జరుగుతున్న డబుల్ ఆర్ ట్యాక్స్ వసూళ్లు నాలుగైదు నెలల్లోనే దీనిని మించిపోయాయని మోదీ ఎద్దేవా చేశారు. డబుల్ ఆర్‌లో ఒక ఆర్ తెలంగాణను దోచుకుంటూ ఢిల్లీలోని మరో ఆర్‌కు కప్పం కడుతోందన్నారు. వరంగల్‌లో ఏర్పాటు చేస్తున్న టెక్స్‌టైల్ పార్కు నుంచి కూడా డబుల్ ఆర్ ట్యాక్స్ కోసం కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని మోదీ ఆరోపించారు. అబద్ధాలు చెప్పడంలో కాంగ్రెస్ మాస్టర్ అని మోదీ విమర్శించారు. ఆ పార్టీ అగ్రనేత జన్మదినం సందర్భంగా రైతుల రుణమాఫీ చేస్తామని మొన్నటి అసెంబ్లీ ఎన్నికల ముందు ప్రచారం చేసి, ఇప్పుడు పంద్రాగస్టు అని చెబుతున్నారని పేర్కొన్నారు. సనాతన ధర్మాన్ని విమర్శించే వాళ్లు, రుణమాఫీని పంద్రాగస్టు నాటికి అమలు చేస్తామని వేములవాడ రాజన్నపై ఒట్టుపెట్టుకుంటున్నారని మోదీ విమర్శించారు. హైదరాబాద్‌ను కాంగ్రెస్, బీఆర్ఎసలు ఎంఐఎంకు లీజుకిచ్చాయని విమర్శించారు.

### తెలంగాణ తలుపులతో రామమందిరానికి శోభ

సంస్కృతీ సంప్రదాయాలకు, భక్తిశ్రద్ధలకు తెలంగాణ నిలయమని ప్రధాని మోదీ కొనియాడారు. అయోధ్య రామమందిరానికి తెలంగాణ నుంచి వచ్చిన తలుపులు ప్రత్యేక శోభనిస్తున్నాయన్నారు. రామమందిరం పూర్తికావడం మనందరికీ సంతోషం కలిగిస్తుంటే, కాంగ్రెసకు మాత్రం ఈర్ష్య కలిగిస్తోందని విమర్శించారు. 'సుప్రీంకోర్టు తీర్పు ద్వారా రామమందిరం నిర్మించాం. అధికారంలోకి వస్తే అదే కోర్టు తీర్పును పునస్సమీక్షించాలని కాంగ్రెస్ భావిస్తోంది. రామమందిరానికి తాళం వేయాలని యోచిస్తోంది' అని ఆరోపించారు. రామమందిరాన్ని కాపాడుకుందాం.. కాంగ్రెసకు గుణపాఠం చెబుదాం అని పిలుపునిచ్చారు. మాజీ ప్రధాని పీవీ నరసింహారావుకు చెందిన మూడు తరాల కుటుంబసభ్యులను కలుసుకోవడం తనకు సంతోషం కలిగించిందని మోదీ చెప్పారు. పీవీని కాంగ్రెస్ అవమానించిందని, కానీ, తమ ప్రభుత్వం పీవీని భారతరత్నతో గౌరవించిందన్నారు. చివరగా.. మీరు నా వ్యక్తిగత పని ఒకటి చేసి పెడతారా? అంటూ బీజేపీ కార్యకర్తలను ప్రశ్నించిన మోదీ, తాను నమస్కారం చేసినట్లు ఇంటింటికీ వెళ్లి చెప్పాలని కోరారు.

### మందకృష్ణకు ఆలింగనం

వరంగల్ సభలో మోదీ వేదికపైకి వెళ్లిన తర్వాత అక్కడనిల్చొని ఉన్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ వద్దకు వెళ్లి ఆయనను ఆలింగనం చేసుకున్నారు. దీంతో సభ ఒక్కసారిగా మోదీ నినాదాలతో మార్మోగింది. మోదీ ప్రసంగాన్ని ప్రారంభిస్తూ.. తన కర్మభూమి అహ్మదాబాద్‌తోపాటు ఇక్కడ వరంగల్‌లో కూడా భద్రకాళి ఉన్నారని పేర్కొంటూ.. భద్రకాళికి ప్రణామాలని చెప్పారు.

### జనసందోహాన్ని చూసి మోదీ ఫిదా

వేములవాడలో ఉదయం పదిన్నరకు మోదీ వేదిక వద్దకు చేరుకోగా అప్పటికే ఆ ప్రాంగణం కిక్కిరిసిపోయింది. అయినా కూడా బయటి నుంచి జనం తరలివస్తూనే ఉన్నారు. ఈ జనసందోహాన్ని చూసి మోదీ ఫిదా అయ్యారు. 'గుజరాత్‌లో ఏళ్లపాటు పార్టీ కార్యక్రమాల్లో పాల్గొన్నా. మూడుసార్లు సీఎంగా చేశా. కానీ, ఎప్పుడు కూడా ఉదయం పది గంటలకే జనం ఇంతగా తరలిరావటం చూడలేదు. ఈ విధంగా సభ నిర్వహణ నాకు గుజరాత్‌లో కూడా సా?ధ్యం కాలేదు. మీరు నా పట్ల చూపిన అభిమానానికి శిరస్సు వంచి నమస్కరిస్తున్నా' అని పేర్కొన్నారు. సభను విజయవంతంగా నిర్వహించినందుకు కరీంనగర్ ఎంపీ అభ్యర్థి బండి సంజయ్‌ని మోదీ ప్రత్యేకంగా అభినందించారు. వేములవాడలో మోదీ ప్రత్యేక పూజలు

# హర్యానాలో రాజకీయ సంక్షోభం

**మెజారిటీ కోల్పోయిన బీజేపీ సర్కార్-**
**ప్రభుత్వాన్ని రద్దు చేసి, ఎన్నికలు జరపాలని కాంగ్రెస్ డిమాండ్**

**కుర్చీ వదలబోనన్న సీఎం సైనీ**

చండీఘర్ :హర్యానాలో రాజకీయ సంక్షోభం ఏర్పడిన నేపథ్యంలో బీజేపీ ప్రభుత్వాన్ని రద్దు చేసి, తిరిగి ఎన్నికలు నిర్వహించాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. బీజేపీ ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించిన ముగ్గురు స్వతంత్ర ఎమ్మెల్యేలు కాంగ్రెస్ శిబిరంలో చేరడంతో హర్యానా రాజకీయాలు వేడెక్కాయి. ప్రస్తుతం 88 మంది సభ్యులున్న రాష్ట్ర శాసనసభలో బీజేపీకి 43 మంది ఎమ్మెల్యేల మద్దతు మాత్రమే ఉంది. ప్రభుత్వం మైనారిటీలో పడినందున వెంటనే రాష్ట్రపతి పాలన విధించాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడు ఉదరు భాన్ బుధవారం విలేకరులతో మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వానికి ప్రభుత్వంలో కొనసాగే నైతిక హక్కు లేదని అన్నారు. ఇదిలావుండగా ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించిన ముగ్గురు స్వతంత్రులు రోతక్లో ప్రతిపక్ష నేత భూపేందర్ సింగ్ హూడాతో కలిసి విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు. ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించుకున్న విషయాన్ని రాష్ట్ర గవర్నరుకు తెలియజేశామని వారు చెప్పారు. బీజేపీకి మద్దతు ఇస్తున్న 43 మంది ఎమ్మెల్యేల్లో ఇద్దరు స్వతంత్రులు కూడా ఉన్నారు. అవసరమైతే ప్రభుత్వానికి వ్యూహాత్మక మద్దతు ఇస్తామని నలుగురు సభ్యులున్న జన్నాయక్ జనతా పార్టీ (జేజేపీ) చెబుతోందని



బీజేపీ అంటోంది. అయితే తాము ప్రతిపక్ష నేత భూపేందర్ సింగ్ హూడాకే మద్దతు ఇస్తామని జేజేపీ నేత దుష్యంత్ చౌతాలా తేల్చి చెప్పడంతో బీజేపీ ఆశలు అడియాసలయ్యాయి. జేజేపీ మార్చిలోనే బీజేపీ ప్రభుత్వం నుండి బయటికి వచ్చింది. నాయబ్ సైనీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వాన్ని కూల్చేందుకు కాంగ్రెస్ ముందుకు వచ్చిన పక్షంలో తాము మద్దతు ఇస్తామని జేజేపీ స్పష్టం చేసింది. దీనిపై నిర్ణయం తీసుకోవాల్సింది కాంగ్రెస్ మాత్రమేనని దుష్యంత్ చౌతాలా చెప్పారు. రాష్ట్రానికి నాయకత్వం వహించే సామర్థ్యం నాయబ్కు లేదని అన్నారు. తాను బలహీనుడినని ఆయన అంగీకరించారని వ్యాఖ్యానించారు. ప్రభుత్వాన్ని రద్దు చేయాలని జేపీపీతో పాటు అభరు సింగ్ చౌతాలా నేతృత్వంలోని ఐఎన్ఎల్డీ, స్వతంత్ర ఎమ్మెల్యే బల్రాజ్ కుందు కూడా గవర్నర్కు లేఖలు రాయాలని ఉదరు భాన్ సూచించారు. ఇదిలావుండగా బీజేపీ ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించు కుంటున్నట్లు స్వతంత్ర ఎమ్మెల్యేలు తనకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదని స్పీకర్ జ్ఞాన్ చంద్ గుప్తా తెలిపారు. ప్రతిపక్షాల డిమాండ్పై నిర్ణయం తీసుకోలేమని చెప్పారు. ఇప్పటికి కూడా బీజేపీకి 40, కాంగ్రెస్కు 30, జేజేపీకి 10 మంది ఎమ్మెల్యేలు ఉన్నారని, ఆరుగురు స్వతంత్ర సభ్యులు ఉన్నారని వివరించారు. హెచ్ఎల్పీ, ఐఎన్ఎల్డీ పార్టీల నుండి ఒక్కొక్క సభ్యుడు ఉన్నారని అన్నారు. మరోవైపు తన ప్రభుత్వం కొనసాగుతుందని, ఎలాంటి సమస్యలు లేవని ముఖ్యమంత్రి నాయబ్ సైనీ ధీమా వ్యక్తం చేశారు. మొత్తంగా తమకు 47 మంది సభ్యుల మద్దతు ఉన్నదని రాష్ట్ర ప్రభుత్వ మీడియా కార్యదర్శి ప్రవీణ్ ఆగ్రే చెప్పుకొచ్చారు. అయితే శాసనసభలో ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టే అవకాశం ఇప్పట్లో లేదు. ఎందుకంటే ఫిబ్రవరి 23న సైనీ ప్రభుత్వంపై భూపేందర్ సింగ్ హూడా ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. తాజాగా తీర్మానాన్ని ప్రవేశపెట్టాలంటే ఆరు నెలల వ్యవధి అవసరం. అయితే ఇది బలపరీక్షకు సంబంధించిన అంశం కాదని, నైతికతకు సంబంధించినదని హూడా చెప్పారు.


# మోడీ పాలనలో బ్రిటీష్ రాజ్ లాంటి పరిస్థితులు

ప్రజాస్వామ్యాన్ని పటిష్టం చేసే సంస్థలన్నీ నిర్వీర్యం : ప్రియాంక గాంధీలక్నో : ప్రధాని మోదీ హయాంలో దేశంలో బ్రిటిష్ రాజ్ తరహా పరిస్థితులు నెలకొంటున్నాయనీ, ప్రభుత్వ విధానాలతో కోటీశ్వరులకే మేలు జరుగుతున్నదని కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ ఆరోపించారు. కేంద్రంపై తీవ్ర స్థాయిలో ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. మోడీ ప్రభుత్వ విధానాలు పేదలను దృష్టిలో ఉంచుకుని రూపొందించటం లేదనీ, కోటీశ్వరులకు మేలు చేసేలా తయారైందని చెప్పారు. నేడు భారత్లో అసమానత పరిస్థితి దారుణంగా ఉన్నదని అంతర్జాతీయ నివేదికలు చెబుతున్నాయని ఆమె గుర్తు చేశారు. తన సోదరుడు, కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ పోటీ చేస్తున్న యూపీలోని రారుబరేలీ నియోజకవర్గంలో కాంగ్రెస్ కార్యకర్తలను ఉద్దేశించి 'ప్రజాస్వామ్యాన్ని పటిష్టం చేసే అన్ని సంస్థలు.. మీడియా, పార్లమెంటు వంటివి నిర్వీర్యమవుతున్నాయి. మహాత్మాగాంధీ, పండిట్ నెహ్రూ ప్రజల హక్కులను బలోపేతం చేసేందుకు బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాడారు. ప్రజల హక్కులను హరించే స్వతంత్ర భారత ప్రభుత్వం ఏర్పడే రోజు వస్తుందని వారికి తెలియదు' అని ఆమె కేంద్రంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కోట్లాది ప్రజల జీవితాలను మార్చే రిజర్వేషన్ లాంటి వ్యవస్థను కల్పించే రాజ్యాంగాన్ని మార్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. భాష, ప్రవర్తన, చర్యలు నాసిరకంగా ఉన్న వ్యక్తి నేడు ప్రధాని కుర్చీపై కూర్చోవటం దేశ దౌర్భాగ్యమని ఆమె అన్నారు. 'మేము ఎల్లప్పుడూ అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తాం. అభివృద్ధి చెందిన, సంపన్నమైన రారుబరేలీ గురించి కలలు కన్నాం. మాకు అవకాశం వచ్చినప్పుడు, మేము రారుబరేలీలో ఉపాధి, అభివృద్ధి అవకాశాలను సృష్టించాం. కానీ మోడీ ప్రభుత్వం



మేము ప్రారంభించిన అనేక ప్రాజెక్టులను మూసివేసింది' అని ప్రియాంక గాంధీ అన్నారు. రారుబరేలి లోక్సభ నియోజకవర్గానికి ఈనెల 20న పోలింగ్ జరగనున్నది. 2019 లోక్సభ ఎన్నికల్లో కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ ఇక్కడ నుంచి 5,34,918 ఓట్లతో గెలుపొందారు. ఆమె సమీప ప్రత్యర్థి దినేష్ ప్రతాప్ సింగ్ 3,67,740 ఓట్లను సాధించి బలమైన పోటీనిచ్చారు. రాహుల్ గాంధీ 2004 నుంచి 2019 వరకు లోక్సభలో పొరుగున ఉన్న అమేథీ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించారు. 2019లో ఆయన బీజేపీ అభ్యర్థి స్మృతి ఇరానీ చేతిలో ఓటమిని చవి చూశారు.

## పోలింగ్ డే వెదర్ రిపోర్ట్ ఇదే.. పార్టీ నేతలు, ఎన్నికల అధికారుల్లో ఆందోళన...





హైదరాబాద్ : : ఎన్నికల సమయం దగ్గర పడుతుండడంతో అభ్యర్థుల్లో టెన్షన్ మొదలైంది. ఓటర్ తీర్పు ఏ విధంగా ఉంటుందో అన్న అసక్తి అంతట కనిపిస్తోంది. ఎన్నికలకు అధికారులు అన్ని ఏర్పట్లు చేస్తున్నారు. ఇప్పటికే ఎన్నికల విధుల్లో ఉండే ఉద్యోగులు, సిబ్బంది, పోలీస్ సిబ్బంది అందరూ పోస్టల్ బ్యాలెట్ పోలింగ్?లో పాల్గొంటున్నారు. దాదాపు 525 మంది అభ్యర్థులు 17 పార్లమెంట్ ఎన్నికల్లో తమ భవిష్యత్తు కోసం వెయిట్ చేస్తున్నారు. కానీ సమ్మర్ కావడంతో వాతావరణం ఇబ్బందిగా మారే ఛాన్స్ ఉందని.. ఇది పోలింగ్?పై ప్రభావం చూపుతుందని అధికారులు, అభ్యర్థులు టెన్షన్ పడుతున్నారు. సమ్మర్ ఎఫెక్ట్ పోలింగ్?పై పడకుండా ఉండేందుకు ఎన్నికల అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. నీరు, టెంట్, కుర్చీలు, ఎండ ప్రభావం ఎక్కువగా ఉన్న చోట సేద తీరడానికి కావాల్సిన ఏర్పాట్లు చేస్తున్నారు. దీంతో పాటు రాజకీయ పార్టీల వినతి మేరకు పోలింగ్ సమయాన్ని కూడా పెంచింది ఎన్నికల కమిషన్. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో మినహా రాష్ట్రం మొత్తం ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6వరకు పోలింగ్ కొనసాగుతుంది. ఎండ ప్రభావంతో బయటకి రాలేని వారు సాయంత్రం ఎక్కువగా పోలింగ్ కేంద్రాలకు చేరుకొని ఓటు వేస్తారని ఆశిస్తుంది ఈసీ. ఇదంతా బాగున్న వాతావరణం పూర్తిస్థాయిలో డిఫరెంట్?గా ఉండే ఛాన్స్ ఉందని వాతావరణ శాఖ అధికారులు అంటున్నారు. ఉత్తర, దక్షిణ ద్రోణి ప్రభావంతో ఈ మధ్యే రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షపాతం నమోదు అయింది. సిటీలో ఎక్కువగా 8 సెంటిమీటర్ల వర్షపాతం నమోదైంది. రానున్న 3,4 రోజులు ఈదురు గాలుల ప్రభావం ఉంటుంది అని వెదర్ రిపోర్ట్ చెబుతుంది. వచ్చే నాలుగు రోజులు వాతావరణం చల్లగా ఉండి.. అక్కడక్కడ మోస్తరు వర్షం పడే అవకాశం ఉంది. పోలింగ్ డే రోజు మాత్రం పొడి వాతావరణంతో సా యంత్రానికి చల్లటి గాలులతో రాష్ట్ర వ్యాప్తంగా అక్కడక్కడ చిరు జల్లులు పడే ఛాన్స్ ఉందని వాతావరణ శాఖ అధికారులు అంటున్నారు. వేడి ప్రభావం ఎక్కువగా ఉంది అని ఓటర్?లకు ఇబ్బంది కలుగకుండా ఏర్పాట్లు చేసిన ఎన్నికల సంఘం అధి కారులు.. వాతావరణంలో మార్పులతో ఏమౌతుందో అన్న ఆలోచనలో పడ్డారు.

## జేపీ నడ్డాకి సమన్లు.. సెంట్రల్ వర్సెస్ స్టేట్ వార్?లో భాగమా..?



ఢిల్లీ : జేపీ నడ్డాకు సమన్లు పంపారు బెంగళూరు పోలీసులు. మే5న బీజేపీ ట్విట్టర్ ఖాతాలో ఓ పోస్టును పెట్టారు. ముస్లింలకు ఆ ట్వీట్ వ్యతిరేకంగా ఉందంటూ బెంగళూరు పోలీసులు.. ట్విట్టర్ ఎక్స్‌కు తెలిపారు. వెంటనే ఆ ట్వీట్‌ను తొలగించాలని కోరారు. అంతేకాదు.. అదేరోజు ట్వీట్ మీద విచారణకు ఆదేశించింది డీజీపీ ఆఫీస్. దీంతో బెంగళూరు లోని హై గ్రౌండ్స్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. అంతేకాదు.. ముస్లింలకు వ్యతిరేతకంగా ఉన్న ట్వీట్‌పై వివరణ ఇవ్వాలంటూ బీజేపీ చీఫ్ జేపీ నడ్డాకు, బీజేపీ ఐటీ సెల్ చీఫ్ అమిత్ మాళవియా, బీజేపీ స్టేట్ ప్రెసిడెంట్ బీవై విజయేంద్రకు సమన్లు జారీచేశారు బెంగళూరు పోలీసులు. వారం రోజుల్లో తమ ముందు హాజరై వివరణ ఇవ్వాలని ఆదేశాలు జారీచేశారు. అసలు బెంగళూరు పోలీసులు నడ్డాకు సమన్లు జారీ ఎందుకు చేశారు? ఇది కాంగ్రెస్ స్టేట్స్ వార్‌గా మారిందా? ఆ మధ్య బీజేపీ జాతీయ నేత.. కేంద్ర హెూంమంత్రి అమిత్‌షా ముస్లిం రిజర్వేషన్లపై మాట్లాడితే.. దేశంలో ఉన్న రిజర్వేషన్లు అన్నీ తొలగిస్తాం అన్న విధంగా మార్ఫింగ్ చేసిన వీడియో సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టింది. తెలంగాణ కాంగ్రెస్ ట్విట్టర్ హ్యాండిల్ నుంచి ఆ పోస్టు రావడంతో సీఎం రేవంత్, తెలంగాణ సోషల్ మీడియా టీమ్‌పై బీజేపీ ఫిర్యాదుమేరకు కేసు పెట్టారు ఢిల్లీ పోలీసులు. అంతేకాదు రేవంత్‌ముందు తమ హాజరు కావాలంటూ నోటీసులు ఇచ్చారు. దీనికి ప్రతిగానే ఇప్పుడు నడ్డాపై కేసు పెట్టారంటూ కామెంట్స్ వస్తున్నాయి. బీజేపీ, కాంగ్రెస్ రెండు పార్టీలూ.. అటూ, ఇటూ మార్ఫింగ్ వీడియోలు పోస్టు చేయడం వల్లే ఇరుక్కున్నారు. మొదట బీజేపీ కేసు పెడితే.. ఆతర్వాత కాంగ్రెస్ రివేంజ్ కేసు పెట్టినట్లు కనిపిస్తోంది. ఈ సోషల్ మీడియా వార్ ఇప్పుడు పోలీస్ వార్‌గా మారింది. బీజేపీ ఢిల్లీ పోలీసుల ద్వారా రేవంత్‌పై కేసు పెడితే.. ఇప్పుడు బెంగళూరు పోలీసుల ద్వారా బీజేపీ చీఫ్ పైనే కేసు పెట్టింది కాంగ్రెస్. ఈ వార్ ఎంతవరకు దారి తీస్తుందో చూడాలి.

## లోక్‌సభ ఎన్నికల్లో జోక్యానికి అమెరికా ప్రయత్నం.. పన్నూన్ హత్య కుట్ర కేసులో భారత్‌కు రష్యా మద్దతు



ఢిల్లీ : తమ దేశంలో సిక్కు వేర్పాటువాద నాయకుడు, ఖలిస్థానీ ఉగ్రవాది గురుపత్వంత్ సింగ్ పన్నూన్ పై జరిగిన హత్యాయత్నం కుట్రలో భారత గూఢచార సంస్థ 'రా' ప్రమేయం ఉందంటూ అగ్రాజ్యం అమెరికా ఆరోపించిన విషయం తెలిసిందే. ఈ ఆరోపణలపై మాస్కో ( తాజాగా స్పందించింది. ఈ మేరకు భారత్‌కు మద్దతిస్తూ.. అమెరికా ఆరోపణలు తీవ్రంగా ఖండించింది. ఈ కేసులో భారత పౌరుల ప్రమేయంపై వాషింగ్టన్ నమ్మదగిన సాక్ష్యాలను ఇంతవరకూ అందించలేదని పేర్కొంది. ఈ మేరకు రష్యా విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి మారియా జఖరోవా మాట్లాడుతూ.. 'ఇప్పటి వరకూ మాకు అందిన సమాచారం ప్రకారం.. పన్నూన్‌పై హత్య కుట్ర వెనుక భారత్ ప్రమేయం గురించి వాషింగ్టన్ నమ్మదగిన సాక్ష్యాలను ఇంతవరకూ అందించలేదు. సాక్ష్యం లేనప్పుడు ఈ అంశంపై ఊహాగానాలు ఆమోదయోగ్యం కాదు' అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అగ్రరాజ్యంపై ఆయన తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. భారతదేశ పార్లమెంటరీ ఎన్నికల్లో జోక్యం చేసుకునేందుకు అమెరికా ప్రయత్నిస్తోందని ఆరోపించారు. భారతదేశ జాతీయ మనస్తత్వం, చరిత్రపై అమెరికాకు సరైన అవగాహన లేదన్నారు. మత స్వేచ్ఛకు సంబంధించి అమెరికా నిరాధార ఆరోపణలు చేస్తోందన్నారు. భారత్‌లోని అంతర్గత రాజకీయ పరిస్థితులను అసమతుల్యత చేయడానికి, లోక్‌సభ ఎన్నికలను క్లిష్టతరం చేసేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపించారు.

## కాంగ్రెస్, బిఆర్ఎస్, మజ్లిస్ పార్టీలది 'ట్రయాంగిల్' బంధం - అమిత్ షా

హైదరాబాద్ : : కాంగ్రెస్, బిఆర్ఎస్, మజ్లిస్ పార్టీలది ట్రయాంగిల్ బంధం అన్నారు కేంద్రమంత్రి అమిత్ షా . లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా బీజేపీ భువనగిరి లోక్?సభ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్?కు మద్దతుగా యాదాద్రి భువనగిరి జిల్లాలో నిర్వహించిన బీజేపీ ఎన్నికల ప్రచారంలో అమిత్ షా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ ఎన్నికలు ఓట్? ఫర్? జిహాద్?, ఓట్? ఫర్? అభివృద్ధి మధ్య జరుగుతున్న ఎన్నికలని అమిత్ షా అన్నారు. కుటుంబ అభివృద్ధి, దేశవ్యాప్తంగా జరుగుతున్న అభివృద్ధికి మధ్య జరుగుతున్న పోరు అని , రాహుల్? పిల్ల చేష్టల హామీలు, మోదీ గ్యారంటీ మధ్య జరుగుతున్న ఎన్నికలని పేర్కొన్నారు. తెలంగాణ(%వశ్రీఖఅస్త్రుఖు%)లో బీజేపీ 2019 ఎన్నికల్లో నాలుగు సీట్లు గెలిచింది. కానీ ఈసారి 10 సీట్లు గెలవబోతున్నామని తెలిపారు. మూడు విడతల్లో ఇప్పటికే 200 సీట్లు గెలిచామని, మిగిలిన దశల్లో మొత్తం 400 సీట్లు గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ముస్లింలకు 4% రిజర్వేషన్ ఇవ్వడంతో షెడ్యూల్ కులాలు, తెగల వారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు అమిత్ షా చెప్పారు. ఈ నేపథ్యంలో బీజేపీకి రాష్ట్రంలో పది సీట్లు ఇస్తే ముస్లింల రిజర్వేషన్ తొలగించి ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలకు ఇస్తామని అన్నారు. అంతేకాదు రాష్ట్రంలో రాహుల్ బాబా ఇచ్చిన రుణమాఫీ హామీ ఇప్పటివరకు అమలు కాలేదని అన్నారు. కాంగ్రెస్ వాగ్దానాలు ఎప్పటికీ అమలు చేయదని, కానీ ప్రధాని మోదీ చెప్పింది తప్పక అమలు చేస్తారని హెూ మంత్రి పేర్కొన్నారు. రాహుల్ గాంధీ గ్యారంటీలు చెల్లే పరిస్థితి లేదు. రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ అమలు కాలేదు. రైతులకు ఏటా రూ.15 వేల ఆర్థికసాయం అమలు చేయలేదు. రైతు కూలీలకు ఏటా రూ.12 వేల ఆర్థిక సాయం నెరవేర్చలేదు. వరి, గోధుమలకు రూ.500 బోనస్ హామీ అమలు చేయలేదు. రైతులకు పూచీ లేకుండా రూ.5 లక్షల రుణ హామీ నెరవేరలేదు. ప్రతి మండలంలో అంతర్జాతీయ పాఠశాల హామీ నెరవేర్చలేదు. కాంగ్రెస్ చేసిన వాగ్దానాలను ఎన్నటికీ నెరవేర్చదు అన్నారు. ఆర్టికల్ 370ని తొలగించి కశ్మీర్‌లో త్రివర్ణ పతాకం ఎగరేలా చేశామని షా అన్నారు. మోదీ ఉగ్రవాదం, తీవ్రవాదం వంటి వాటిని రూపుమాపి మావోయిస్టు సిద్ధాంతాలు లేకుండా చేస్తున్నారని హెూమంత్రి పేర్కొన్నారు. అసలు తెలంగాణలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఓవైసీని నిలువరించగలవా అని షా ప్రశ్నించారు. ఈ క్రమంలో ఏబీసీ అనే పదాలకు కొత్త అర్థాలు చెప్పారు. ఏ అంటే అసదుద్దీన్, బీ అంటే బీఆర్ఎస్, సీ అంటే కాంగ్రెస్ అని అమిత్ షా వెల్లడించారు

# భూమి ఇవ్వకపోతే.. చంపేయండి

ఢిల్లీ : తమ కలల ప్రాజెక్టు 'నియోమ్' కు ఎవరు అడ్డుపడ్డా ప్రాణాలతో విడిచిపెట్టొద్దని సౌదీ అరేబియా ఆదేశాలు జారీ చేసినట్లు తెలుస్తోంది. దీని నిర్మాణానికి అవసరమైన భూసేకరణకు సహకరించకపోతే అస్సలు కనికరించవద్దని చెప్పినట్లు సమాచారం. ఈ విషయాన్ని ఆ దేశ దళాల్లో పనిచేసిన కర్నల్ రభిహ్ ఎలెన్జీ బీబీసీ సంస్థకు వెల్లడించారు. ఆయన గతేడాది యూకేకు శరణుకోరి వచ్చారు. తాజాగా నియోమ్ స్మార్ట్ సిటీ నిర్మాణం విషయంలో సౌదీ పాలకులు ఎంత కఠినంగా వ్యవహరిస్తున్నారో వెల్లడించారు.

అసలేమిటీ నియోమ్..

సౌదీ అరేబియాలో పెట్రోల్ నిల్వలు గణనీయంగా తగ్గిపోతున్నాయి. ప్రపంచం కూడా చమురు నుంచి గ్రీన్ ఎనర్జీ వైపు వేగంగా మళ్లుతోంది. ఈ నేపథ్యంలో భవిష్యత్తులో సౌదీ ఆదాయానికి గండిపడే అవకాశాలున్నాయి. దీనిని దృష్టిలో పెట్టుకొని అక్కడి పాలకులు దేశాన్ని పర్యాటక ప్రదేశం, గ్లోబల్ హబ్‌గా తీర్చి దిద్దేలా చేపట్టిందే 'నియోమ్' స్మార్ట్ సిటీ. సౌదీ యువరాజు మహమ్మద్ బిన్ సల్మాన్ మానసపుత్రికగా ఈ ప్రాజెక్టును భావిస్తున్నారు. దీనికి 500 బిలియన్ డాలర్ల బడ్జెట్‌ను కేటాయించారు. ఎర్ర సముద్ర తీరంలో మొత్తం 26,500 చదరపు కిలోమీటర్ల పరిధిలో 10 రకాల రీజియన్లను నిర్మించనున్నారు. వీటిల్లో ఫ్లోటింగ్ పోర్ట్, స్కై రిసార్ట్‌లు, సర్వాట్ పర్వతాలపై నిర్మాణాలు, మిర్రర్డ్ సిటీ వంటివి ఉన్నాయి. ఈ మొత్తంలో 'ది లైన్' పేరిట చేపట్టేది అత్యంత కీలకమైన నిర్మాణం. 2026 నాటికి నియోమ్‌లో 4.5 లక్షల మంది జనాభా ఉంటారని అంచనావేస్తున్నారు. 2030 నాటికి ఇక్కడి జనాభా 20 లక్షలకు చేరుకోవచ్చు. ఇక ది లైన్ ప్రాజెక్టును 100 మీటర్ల ఎత్తులో 200 మీటర్ల వెడల్పుతో 170 కిలోమీటర్ల పొడవునా నిర్మించనున్నారు. ఇందులో దాదాపు 90 లక్షల మంది నివసించవచ్చని చెబుతున్నారు. ఇక్కడ త్రీడీ కమ్యూనికేషన్లు ఉంటాయి. ప్రజలు కేవలం ఐదు నిమిషాలు నడిస్తే వారికి నిత్యావసరాలు దొరికేస్తాయి. కృత్రిమ మేధతో అందే సేవలు ఇక్కడ లభిస్తాయి. దీని నిర్మాణంలో అద్దాల వినియోగం చాలా ఎక్కువగా ఉండనుంది. ఈ నగరంలో ప్రపంచంలోనే అతిపెద్ద గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి కేంద్రం ఏర్పాటు చేయనున్నారు. 100 శాతం పునరుత్పాదక ఇంధనం వినియోగించనున్నారు. జీరో ఉద్గారాలు,



పాజిటివ్ కార్బన్ వాతావరణం ఉండేట్లు చూస్తారు. వర్చువల్ ఫార్మింగ్, గ్రీన్ హౌసెస్‌ల ద్వారా ఇక్కడ వాడే ఆహారాన్ని స్థానికంగా ఉత్పత్తి చేయనున్నారు. స్థానిక సర్వత్ పర్వతాలపై నిర్మిస్తున్న ట్రోజెనాలో 2029 ఆసియా వింటర్ గేమ్స్ నిర్వహించనున్నారు.

'ది లైన్' ప్రాజెక్టు కోసం..

వాస్తవానికి ది లైన్ ప్రాజెక్టు 2030 నాటికి కేవలం 2.4 కిలోమీటర్ల మేరకే నిర్మాణం పూర్తవుతుందనే అంచనాలున్నాయి. దీని పనుల్లో ప్రముఖ కంపెనీలు పాల్గొంటున్నాయి. ఈ ప్రాజెక్టుకు చాలా భూసేకరణ అవసరం. దీంతో మూడు గ్రామాలను ఖాళీ చేసేందుకు 2020లో సౌదీ బలగాలు తీవ్రంగా యత్నించి విజయం సాధించాయి. ఇక్కడి ప్రజలు హువైటీ తెగకు చెందినవారు. అప్పట్లో అబ్దుల్ రహీం అల్ హువైటీ అనే వ్యక్తి తన భూమిలోకి అధికారులను రానీయలేదు. దీంతో అతడిని మర్నాడే దళాలు కాల్చేశాయి. ఆ తర్వాత జరిగిన ఆందోళనలకు సంబంధించి మొత్తం 47 మంది గ్రామస్థులను ఉగ్ర నేరాలపై అరెస్టు చేశారు. వీరిలో ఐదుగురికి మరణశిక్ష విధించారు. హువైటీ అంతిమ సంస్కారాల్లో పాల్గొన్నందుకే డజన్ల మందిని అరెస్టు చేశారు. తాజాగా ఈ విషయాలు బహిర్గతం చేసిన కర్నల్ ఎలెన్జీ కూడా భయపడుతున్నారు. ఇటీవల ఓ సౌదీ ఇంటెలిజెన్స్ ఆఫీసర్ తనను లండన్‌లోని దౌత్యకార్యాలయానికి రమ్మని ఆహ్వానించినట్లు పేర్కొన్నారు. తాను దానికి నిరాకరించినట్లు చెప్పారు. నియోమ్ ప్రాజెక్టుకు ఎవరు అడ్డు వచ్చినా ఎంబీఎస్ ఏమాత్రం సహించే పరిస్థితి లేదని వెల్లడించారు.


# కాంగ్రెస్ చరిత్రలోనే తొలిసారిగా అతి తక్కువ సీట్లలో పోటీ.. కారణం ఏంటంటే?

ఢిల్లీ : భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత సుదీర్ఘకాలం దేశాన్ని పరిపాలించిన కాంగ్రెస్ పార్టీ తొలిసారిగా చరిత్రలోనే అతి తక్కువ స్థానాల్లో పోటీ చేస్తోంది. వందేళ్లకు పైగా చరిత్ర కల్గిన ఆ రాజకీయ పార్టీ 2024 సార్వత్రిక ఎన్నికల్లో 543 స్థానాల లోక్‌సభలో కేవలం 328 సీట్లలో మాత్రమే పోటీకి పరిమితమైంది. దేశంలో ఆ పార్టీ ప్రాభవం కోల్పోతుంది అని చెప్పేందుకు ఇంతకు మించిన సంకేతం ఇంకేమీ ఉండదని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. సంకీర్ణాల యుగంలోనూ కాంగ్రెస్ పార్టీ 400 సీట్లకు తగ్గకుండా పోటీ చేస్తూ వచ్చింది. గత (2019) సార్వత్రిక ఎన్నికల్లో 421 స్థానాల్లో పోటీ చేసిన కాంగ్రెస్, 2014లో 464, 2009లో 440 సీట్లలో పోటీ చేసింది. 1989 %-% 1999 మధ్యకాలంలోనూ కాంగ్రెస్ పార్టీ 450 సీట్లకు పైగా స్థానాల్లో పోటీ చేసింది. కానీ ఈసారి ఇంత అత్యల్ప సంఖ్యలో పోటీ చేయడానికి కారణం పెద్ద రాష్ట్రాల్లో మిత్రపక్షాలకు పెద్దన్న హెూదా ఇవ్వడమేనని స్పష్టమవుతోంది. ఉత్తర్ ప్రదేశ్ (80), పశ్చిమ బెంగాల్ (42), బిహార్ (40), తమిళనాడు (39) రాష్ట్రాల్లో మొత్తం 201 లోక్‌సభ స్థానాలుండగా.. ఆయా రాష్ట్రాల్లో విపక్ష కూటమిలో ఉన్న స్థానిక ప్రాంతీయ పార్టీలే అత్యధిక స్థానాల్లో పోటీ చేస్తున్నాయి. భారతీయ జనతా పార్టీ (%దీజీూ%)ని గద్దె దించడమే లక్ష్యంగా ప్రాంతీయ పార్టీలకు సింహభాగం త్యాగం చేసిన కాంగ్రెస్ పార్టీ తనకు తాను 328 స్థానాలకు పరిమితం చేసుకుంది. దేశవ్యాప్తంగా 400కు పైగా స్థానాల్లో పోటీ చేసినప్పుడే మెజారిటీ మార్కు చేరుకోలేకపోయిన కాంగ్రెస్, ఇప్పుడు తాను పోటీ చేస్తున్న స్థానాలనే ఇంతగా కుదించుకున్న తర్వాత గెలిచేది ఎన్ని అన్న సందేహాలు తలెత్తుతున్నాయి.

మెజారిటీ మార్కుకు దూరంగా..

ఇందిరాగాంధీ హత్యానంతరం జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో తప్ప, ఆ తర్వాత జరిగిన ఏ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ సొంతంగా ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసే మెజారిటీ సీట్లు సాధించలేకపోయింది. రాజీవ్ గాంధీ హత్యానంతరం మూడు పర్యాయాలు కాంగ్రెస్ అధికార పీఠాన్ని చేపట్టినప్పటికీ.. ఏదీ కూడా సొంత మెజారిటీతో ఏర్పడ్డ ప్రభుత్వం కాదు. 1984 సార్వత్రిక ఎన్నికల్లో 414 సీట్లతో అద్వితీయ విజయాన్ని అందుకున్న కాంగ్రెస్, 1989లో రాజీవ్ గాంధీ నేతృత్వంలో 197 సీట్లకు పరిమితమైంది. 1991లో 244 సీట్లతో పీవీ నరసింహారావు మైనారిటీ ప్రభుత్వాన్ని ఐదేళ్లపాటు నడిపారు. 1996లో 140, 1998లో 141, 1999లో 114, 2004లో 145, 2009లో 206 సీట్లు సాధించిన కాంగ్రెస్.. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి అవసరమైన మ్యాజిక్ ఫిగర్ 272 మార్కును 1984 తర్వాత ఏ ఎన్నికల్లోనూ అందుకోలేకపోయింది. 2004-2014 మధ్యకాలంలో పదేళ్లపాటు సంకీర్ణ ప్రభుత్వాన్ని నడిపిన కాంగ్రెస్, 2014 ఎన్నికల్లో 44 సీట్లకు, 2019 ఎన్నికల్లో 52 సీట్లకు పరిమితమైంది. అంటే గత 4 దశాబ్దాలుగా కాంగ్రెస్ మేజిక్ ఫిగర్‌ను చేరుకోలేకపోగా, భారతీయ జనతా పార్టీ (%దీజీూ%) 4 దశాబ్దాల క్రితం 2 సీట్లతో తన ప్రస్థానాన్ని ప్రారంభించి 2019 నాటికి సొంతంగా 303 సీట్లు సాధించే స్థాయికి ఎదిగింది.

వ్యూహాత్మక వెనుకడుగు?




సాధారణంగా ఏ రాజకీయ పార్టీ కూడా తక్కువ స్థానాలకే పరిమితమై పోటీ చేయాలని కోరుకోదు. ఒకవేళ ఎవరైనా అలా చేశారంటే.. కచ్చితంగా దాని వెనుక ఒక వ్యూహం దాగుంటుంది. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ కూడా వ్యూహాత్మకంగా వెనుకడుగు వేసినట్టు ఆ పార్టీ నేతలు విశ్లేషిస్తున్నారు. దేశవ్యాప్తంగా 543 స్థానాల్లో సుమారుగా 200 స్థానాల్లో భారతీయ జనతా పార్టీ ఆయా రాష్ట్రాల్లోని ప్రాంతీయ పార్టీలతో నేరుగా తలపడుతోంది. ప్రాంతీయ పార్టీలు బలంగా ఉన్న చోట బీజేపీ విజయావకాశాలు అంత ఎక్కువగా లేవు. ఎక్కడైనా కాంగ్రెస్ పార్టీతో ముఖాముఖి పోరు ఉంటుందో అక్కడ బీజేపీ విజయావకాశాలు ఎక్కువగా ఉంటున్నాయి. ఈ పరిస్థితులను బేరీజు వేసుకున్న కాంగ్రెస్ పార్టీ.. ఎలాగైనా సరే నరేంద్ర మోదీని గద్దె దించాలని కంకణం కట్టుకుంది. ఈ క్రమంలో ఆయా రాష్ట్రాల్లో బలంగా ఉన్న ప్రాంతీయ పార్టీలు సింహభాగం సీట్లలో పోటీ చేసేలా పొత్తులు కుదుర్చుకుంది. మరోమాటలో చెప్పాలంటే అంతకు మించి కాంగ్రెస్ ముందు మరో ప్రత్యామ్నాయం కూడా లేదు. ఒకవేళ సీట్ల విషయంలో పంతానికి పోయి ఎవరికివారుగా పోటీ చేస్తే%ొ% మిత్రపక్షాల మధ్య చీలే ప్రతీ ఓటు బీజేపీ విజయానికి దోహదం చేస్తుంది. అందుకే తమకు ఇష్టం లేకున్నా సరే.. చరిత్రలోనే అతి తక్కువ స్థానాలకు పరిమితమై పోటీ చేస్తోంది. ఉదాహరణకు ఉత్తర్‌ప్రదేశ్ విషయానికొస్తే.. ఈ రాష్ట్రంలో మొత్తం 80 పార్లమెంట్ స్థానాలుండగా.. 2019లో 67 స్థానాల్లో కాంగ్రెస్ పోటీ చేసింది. వాటిలో 63 చోట్ల డిపాజిట్లు కోల్పోగా.. కేవలం సోనియా గాంధీ మాత్రమే గెలుపొందారు. నాడు ఏఐసీసీ అధ్యక్షుడిగా ఉన్న రాహుల్ గాంధీకి తన సొంత నియోజకవర్గం అమేఠీలో ఘోర పరాభవం ఎదురైంది. అందుకే ఈ సారి మిత్రపక్షం సమాజ్‌వాదీకి 63 స్థానాల్లో పోటీ చేసే అవకాశమిచ్చి, కాంగ్రెస్ కేవలం 17 సీట్లకే పరిమితమైంది. గత ఎన్నికలతో పోల్చితే ఈ ఒక్క రాష్ట్రంలోనే 50 సీట్లు తగ్గాయి. పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో 2019లో 41 సీట్లలో పోటీ చేయగా, ఈ సారి కేవలం 12 స్థానాల్లో మాత్రమే పోటీలో ఉంది. మహారాష్ట్రలో గతంలో 25 స్థానాల్లో పోటీ చేయగా, ఈసారి 17కు పరిమితమైంది. దేశ రాజధాని ఢిల్లీలో సైతం 4 స్థానాలు వదులుకుని, 3 స్థానాలకే పరిమితమైంది. కేవలం కర్ణాటక, ఒడిశా రాష్ట్రాల్లో మాత్రమే గతం కంటే కాస్త ఎక్కువ సీట్లలో పోటీ చేస్తోంది.

నేతల వలసలు కూడా కారణమే..

కాంగ్రెస్ పార్టీలో అంతర్గతంగా నెలకొన్న పరిస్థితుల కారణంగా పలువురు సీనియర్ నేతలు పార్టీని వీడి ఇతర పార్టీల్లోకి వలస పోయారు. వారిలో ఎక్కువ మంది రాజకీయ ప్రత్యర్థి బీజేపీలో చేరారు. కొన్ని తరాలుగా కాంగ్రెస్ పార్టీ కోసం జీవితాలను ధారపోసిన కుటుంబాలకు చెందిన నేతలు సైతం కాంగ్రెస్ భవిష్యత్తు లేదని గ్రహించి పార్టీకి గుడ్ బై చెప్పారు. ముఖ్యంగా నాయకత్వ లేమి ఆ పార్టీని వేధిస్తోంది. కొత్త తరానికి, యువ నాయకత్వానికి ప్రాధాన్యత ఇస్తామంటూ కాంగ్రెస్ ప్లీనరీ సమావేశాల్లో తీర్మానాలు చేయడమే తప్ప.. ఆచరణలో ఏమాత్రం అమలు చేయడం లేదు. ఏఐసీసీ అధ్యక్ష పదవికి కురువృద్ధుడు మల్లికార్జున ఖర్గేను ఎంపిక చేయడమే ఆ పార్టీ హామీలకు, ఆచరణకు మధ్య వ్యత్యాసాన్ని బట్టబయలు చేస్తోంది. నేతల వలసలతో పాటు కాంగ్రెస్ పార్టీ ప్రజలకు దూరమవడం వెనుక మరో కారణంగా ఆ పార్టీ నాయకత్వానికి ప్రజలు ఎన్నికల సమయంలో మాత్రమే గుర్తుకురావడమేనని కొందరు విశ్లేషకులు చెబుతున్నారు. వీరికి భిన్నంగా బీజేపీ నేతలు ఓడిపోయినా సరే నిత్యం ప్రజల్లో ఉండేందుకు ప్రయత్నిస్తున్నారు. ఆ పార్టీ నేతలు, కార్యకర్తలు వీలైనంతమేర ప్రజలతో మమేకమవుతున్నారు. కాంగ్రెస్ నేతలు మాత్రం ఎన్నికల సమయంలో హడావుడి చేస్తూ యాత్రలు, సభలు నిర్వహిస్తున్నారు. ఇలాంటి స్వయంకృతాపరాధాలు ప్రత్యర్థులకు వరాలుగా మారుతున్నాయి.

## ఆ 48 గంటలు అప్రమత్తంగా ఉండాలి.. నాలుగో విడత పోలింగ్?పై సీఈసీ ఆదేశాలు..




అమరావతి : దేశవ్యాప్తంగా నాలుగో దశ సార్వత్రిక ఎన్నికలకు గడుగు దగ్గర పడింది. ఎన్నికలకు 48 గంటల ముందు అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని కేంద్ర ఎన్నికల సంఘం సూచించింది. ఏపీలో పలు జిల్లాల్లో సున్నితమైన ప్రాంతాలు ఉన్నాయని.. అలాంటి చోట కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేయాలని సీఈసీ ఆదేశాలు జారీ చేసింది. పోలింగ్ కేంద్రానికి వచ్చే ఓటర్లకు ఎండదెబ్బ తగలకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని సీఈసీ రాజీవకుమార్ సూచించారు. ఈనెల 13 న నాలుగవ దశలో ఎన్నికల జరిగే రాష్ట్రాల అధికారులతో కేంద్ర ఎన్నికల కమిషనర్ రాజకుమార్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. 14 రాష్ట్రాలు, 2 కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఈ నెల 13న ఎన్నికలు జరుగనున్నాయి. ఎన్నికల ఏర్పాట్లపై కేంద్ర పరిశీలకులు, ప్రత్యేక పరిశీలకులు, ప్రధాన ఎన్నికల అధికారులు, జిల్లా ఎన్నికల అధికారులకు రాజీవ్ కుమార్ పలు సూచనలు చేశారు. ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా నిర్వహించేందుకు చేస్తున్న ఏర్పాట్లను ఆయన సమీక్షించారు. నాల్గవ దశలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణా, తదితర 14 రాష్ట్రాలతో పాటు పలు కేంద్ర పాలిత ప్రాంతాలకు ఈనెల 13 న ఎన్నికలు జరుగనున్నట్లు తెలిపారు. అయితే వీటన్నింటిలో ప్రత్యేకించి ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాలను ఎంతో సున్నితమైనవిగా ఎన్నికల సంఘం గుర్తించిందన్నారు. ఈ రాష్ట్రాల్లో ఎన్నికల నిర్వహణ విషయంలో ఎన్నికల యంత్రాంగం అంతా ఎంతో అప్రమత్తంగా ఉండాలన్నారు. మే 13న ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో ఎన్నికల నిర్వహణకు ముందు 48 గంటలు ఎంతో కీలకమైనవన్నారు. 24 గంటలు ఎంతో అప్రమత్తంగా ఉండాలని.. హింసకు ఏ మాత్రం అవకాశం లేకుండా శాంతి భద్రతలను పరిరక్షించాలని సూచించారు. ప్రత్యేకించి నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో కేంద్ర బలగాలతో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలన్నారు. ఓటర్లను ప్రభావితంచేసే నగదు, ఇతర ఉచితాల పంపిణీపై గట్టి నిఘా ఉంచాలన్నారు. ప్రత్యేకించి సాధారణ, పోలీస్, వ్యయ పరిశీలకులు ఎంతో అప్రమత్తంగా ఉండాలని, ఎటు వంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా చూడాలన్నారు.

అత్యంత సునిశితమైన రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్..

నాలుగో దశ ఎన్నికలు జరుగుతున్న రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ అత్యంత సునిశితమైన రాష్ట్రంగా ఎన్నికల సంఘం ప్రకటించింది. ప్రత్యేకించి ఆంధ్రప్రదేశ్?లో కొన్ని జిల్లాలు సమస్యాత్మకంమైనవిగా గుర్తించడమైందని, ముఖ్యంగా ప్రత్యేక పరిశీలకులు ఆయా జిల్లాలో తరచుగా పర్యటిస్తూ ఎటు వంటి అవాంచనీయ సంఘటనలకు అవకాశం లేకుండా చూడాలన్నారు. ఆయా జిల్లాలు, నియోజక వర్గాలకు సంబంధించిన తాజా సమాచారాన్ని ఎప్పటి కప్పుడు తమకు నేరుగా తెలియపర్చాలని కేంద్ర ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ తెలిపారు. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన వెంటనే ఆంధ్రప్రదేశ్లో పలు జిల్లాల్లో హింసాత్మక ఘటనలు చోటు చేసుకోవడంతో తిరిగి అలాంటి ఘటనలు పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రస్తుతం ఎండలు, వడగాల్పులు ఎక్కువగా ఉన్న నేపథ్యంలో ఓటర్లు ఏమాత్రము ఎండ బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. క్యూలైన్లు అన్ని షామియానాలతో కవర్ అయ్యేలా చూడాలని, ఓటర్లు కూర్చునేందుకు క్యూలైన్లలో బెంచ్?లను ఏర్పాటు చేయాలని, ప్రత్యేకించి త్రాగునీరు, ఓ.ఆర్.ఎస్, ప్రథమ చికిత్స సేవలను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఓటు వేయడం సామాజిక బాధ్యత అనే విషయాన్ని ఎస్.ఎం.ఎస్., షోషల్ మీడియా ద్వారా ఓటర్లను చైతన్య పరుస్తూ ఓటింగ్ శాతాన్ని పెద్ద ఎత్తున పెంచాలని ఆదేశించారు.

## రోహిత్ శర్మ ముంబై ఇండియన్స్‌ను వీడటం పక్కా!



ఐపీఎల్ 2024లో ప్లే ఆఫ్స్ రేసు నుంచి నిష్క్రమించిన తొలి జట్టుగా ముంబై ఇండియన్స్ నిలిచింది. ఇప్పటివరకు ఆడిన 12 మ్యాచ్‌లలో 4 విజయాలు, 8 ఓటములతో అధికారికంగా ఎలిమినేట్ అయింది. ఐదుసార్లు ఐపీఎల్ ట్రోఫీ అందించిన రోహిత్ శర్మపై వేటు వేసి.. హార్దిక్ పాండ్యాకు బాధ్యతలు అప్పగించినందుకు ముంబై మేనేజ్మెంట్ భారీ మూల్యమే చెల్లించుకుంది. ఈ సీజన్‌లో కేవలం బ్యాటర్‌గానే బరిలోకి దిగుతున్న రోహిత్.. పరుగులు చేస్తున్నా భారీ స్కోర్లు మాత్రం చేయడం లేదు. ఈ క్రమంలో వచ్చే ఏడాది ముంబై జట్టుకు హిట్‌మ్యాన్ ఆడే అవకాశాలు చాలా తక్కువని అందరూ అభిప్రాయపడుతున్నారు. ఈ విషయంపై పాకిస్తాన్ మాజీ పేసర్ వసీమ్ అక్రమ్ స్పందించాడు. ఐపీఎల్ 2025లో ముంబై ఇండియన్స్‌కు రోహిత్ శర్మ ఆడే అవకాశాలు చాలా తక్కువ అని వసీమ్ అక్రమ్ అన్నాడు. స్పోర్ట్స్ కీడాతో వసీమ్ అక్రమ్ మాట్లాడుతూ 'నా మనసులో ఒకటి మెదులుతోంది. రోహిత్ శర్మ వచ్చే సీజన్‌లో ముంబై ఇండియన్స్‌లో ఉండడు. అతడిని కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టులో చూడాలని నాకు ఉంది. ఓపెనర్‌గా రోహిత్.. కెప్టెన్‌గా శ్రేయాస్ అయ్యర్, మెంటార్‌గా గౌతమ్ గంభీర్.. ఇలా ఊహించుకుంటేనే చాలా బాగుంది. కోల్‌కతా బలమైన బ్యాటింగ్ లైనప్‌ను కలిగి ఉంది. ఈడెన్ గార్డెన్స్‌లో రోహిత్ బాగా బ్యాటింగ్ చేస్తాడు. అతడు ఆటగాడు అనడంలో సందేహం లేదు. అందుకే కోల్‌కతా తరపున రోహిత్‌ను చూడాలని ఉంది' అని అన్నాడు. ఐపీఎల్ 2025లో కేకేఆర్ అద్భుతమైన ప్రదర్శన చేస్తోందని వసీమ్ అక్రమ్ ప్రశంసించాడు. 'ఈ సీజన్‌లో కేకేఆర్ అద్భుతమైన ప్రదర్శన చేస్తోంది. గౌతమ్ గంభీర్ మెంటార్‌గా వచ్చిన తర్వాత ఆట మెరుగైంది. మైదానంలో బయట కూర్చుని ఆటగాళ్లతో గౌతీ నిత్యం మాట్లాడతాడు. అయితే ఒక్కసారి మ్యాచ్ ఆరంభం అయితే.. కెప్టెన్‌కే అన్నీ వదిలేస్తాడు. కెప్టెన్‌గా శ్రేయస్ అయ్యర్ జట్టును సరైన దారిలో నడపిస్తున్నాడు. బ్యాటింగ్ ఆర్డర్‌లోనూ వివిధ స్థానాల్లో వస్తూ పరుగులు చేస్తున్నాడు. జట్టు గురించి జాగ్రత్తలు తీసుకోవడానికి గౌతమ్ ఉన్నాడనే భరోసా శ్రేయస్‌కు ఉంది' అని అక్రమ్ చెప్పుకొచ్చాడు.

## ఈ తరం అత్యుత్తమ బ్యాటర్ అతను!



టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీపై మాజీ ఆల్‌రౌండర్ యువరాజ్ సింగ్ ప్రశంసల జల్లు కురిపించాడు. ఈ తరం అత్యుత్తమ బ్యాట్స్‌మన్ అతనేనని కొనియాడాడు. టీ20 ప్రపంచకప్ 2024 నేపథ్యంలో ఓ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. 'విరాట్ కోహ్లీ మూడు ఫార్మాట్లలో ఈ జెనరేషన్ అత్యుత్తమ బ్యాటర్. ఈ తరంలో అతను అన్నీ రికార్డులను బద్దలు కొట్టాడు. అతని కెరీర్‌లో ఏదైనా లోటు ఉందా? అంటే అది వరల్డ్ కప్ మెడల్. ఇప్పటికే ఒకటి గెలిచినా.. దానికి కోహ్లీ సంతృప్తిగా లేడు. వరల్డ్ కప్ మెడల్ అందుకోవడానికి అతను పూర్తి అర్హుడు. 2014 టీ20 ప్రపంచకప్‌లో కోహ్లీ అసాధారణ ప్రదర్శన కనబర్చాడు. అతని కెరీర్‌లోనే అతను అప్పుడు అత్యుత్తమ ఫామ్‌లో ఉన్నాడు. అతను బంతిని అద్భుతంగా బాదాడు. ఫైనల్లో అతనితో నేను చిన్న భాగస్వామ్యంలో భాగమయ్యాను. ఆ తర్వాత ధోనీతో కలిసి బ్యాటింగ్ కొనసాగించాడు.'అని యువరాజ్ సింగ్ చెప్పుకొచ్చాడు. యువరాజ్ సింగ్‌ను టీ20 ప్రపంచకప్ 2024 బ్రాండ్ అంబాసిడర్‌గా అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్(ఐసీసీ) నియమించింది. ఇప్పటికే జమైకన్ పరుగుల చిరుత ఉసేన్ బోల్ట్, యూనివర్సల్ బాస్ క్రిస్ గేల్‌ను ప్రచారకర్తలుగా నియమించిన ఐసీసీ.. మూడో బ్రాండ్ అంబాసిడర్‌గా యువరాజ్ సింగ్‌ను ఎంపిక చేసింది. అగ్రరాజ్యం అమెరికాతో పాటు వెస్టిండీస్ వేదికగా జూన్ 1 నుంచి 29 వరకు టీ20 ప్రపంచకప్ 2024 జరగనుంది. అమెరికాలో క్రికెట్‌కు ప్రాచుర్యం కల్పించాలనే సంకల్పంతో ఐసీసీ.. అగ్రరాజ్యం వేదికగా ప్రపంచకప్ నిర్వహిస్తోంది. న్యూయార్క్‌తో పాటు అమెరికాలోని ప్రధాన నగరాల్లో క్రికెట్ మ్యాచ్‌లు జరగనున్నాయి. జూన్ 5న ఐర్లాండ్‌తో జరిగే మ్యాచ్‌తో టీమిండియా తమ ప్రపంచకప్ క్యాంపైన్‌ను ప్రారంభించనుంది.

### వారికి నిరాశే.. గుజరాత్ టైటాన్స్‌తో ఆడే

## చెన్నై సూపర్ కింగ్స్ తుది జట్టు ఇదే!



ఐపీఎల్ 2024 సీజన్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ చెన్నై సూపర్ కింగ్స్.. మరో రసవత్తరపోరుకు సిద్ధమైంది. అహ్మదాబాద్ వేదికగా శుక్రవారం జరిగే మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్‌తో సీఎస్‌కే అమీతుమీ తేల్చుకోనుంది. చెన్నై సూపర్ కింగ్స్‌తో పాటు గుజరాత్ టైటాన్స్‌కు ఇది చావోరేవో మ్యాచ్. ప్లే ఆఫ్స్ చేరాలంటే ఇరు జట్లకు ఈ విజయం కీలకం. ప్రస్తుతం చెన్నై సూపర్ కింగ్స్ 6 విజయాలతో పాయింట్స్ టేబుల్‌లో నాలుగో స్థానంలో ఉంది. గుజరాత్ టైటాన్స్‌ను ఓడించి ప్లే ఆఫ్స్ అవకాశాలను మెరుగుపరుచుకోవాలని ఆ జట్టు భావిస్తోంది. అయితే సీఎస్‌కేను గాయాల బెడదతో పాటు ఆటగాళ్ల అనారోగ్యం వేధిస్తోంది. ఇప్పటికే స్టార్ పేసర్ మతీష పతీరణ తొడ కండరాల గాయంతో జట్టు నుంచి తప్పుకున్నాడు. బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు ఆదేశాలతో ముస్తాఫిజుర్ అహ్మద్ స్వదేశం పయనమయ్యాడు.మరికొంత మంది కీలక ఆటగాళ్లు అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈ క్రమంలోనే సీఎస్‌కేకు తుది జట్టు ఎంపిక సవాల్‌గా మారింది. అయితే పంజాబ్ కింగ్స్‌తో బరిలోకి దిగిన జట్టునే కొనసాగించే అవకాశం ఉంది. దాంతో రచిన్ రవీంద్రతో పాటు జట్టులో చోటు కోసం ఆశిస్తున్న యువ ఆటగాళ్లకు నిరాశే ఎదురవ్వనుంది. ముఖ్యంగా రాజవర్దనే హంగార్గేకర్, దీపక్ చాహర్‌లు బెంచ్‌కు పరిమితం కానున్నారు. ఓపెనర్లుగా రుతురాజ్ గైక్వాడ్, అజింక్యా రహానే కొనసాగనుండగా.. మిడిలార్డర్‌లో డారిల్ మిచెల్, రవీంద్ర జడేజా, శివమ్ దూబే, మొయిన్ అలీ ఆడనున్నారు. మిచెల్ సాంట్నర్ స్పెషలిస్ట్ స్పిన్నర్‌గా బరిలోకి దిగనున్నాడు. గత మ్యాచ్‌లో సంచలన బౌలింగ్‌తో ఆకట్టుకున్న సిమర్జీత్ సింగ్‌ను కూడా తుది జట్టులో కొనసాగించే అవకాశం ఉంది. అయితే అతన్ని ఇంపాక్ట్ ప్లేయర్‌గా ఆడించనున్నారు. శార్దూల్ ఠాకూర్, తుషార్ దేశ్‌పాండే, రిచర్డ్ గ్లీసన్ పేస్ బాధ్యతలు పంచుకోనున్నారు. రవీంద్ర జడేజా, ధోనీ ఫినిషర్లుగా ఆడనున్నారు. గుజరాత్ టైటాన్స్‌తో సీఎస్‌కే తుది జట్టు(అంచనా) రుతురాజ్ గైక్వాడ్, అజింక్యా రహానే, డారిల్ మిచెల్, శివమ్ దూబే, మోయిన్ అలీ, రవీంద్ర జడేజా, మిచెల్ సాంట్నర్, శార్దూల్ ఠాకూర్, మహేంద్ర సింగ్ ధోనీ, తుషార్ దేశ్‌పాండే, రిచర్డ్ గ్లీసన్ ఇంపాక్ట్ ప్లేయర్: సిమర్జీత్ సింగ్

## సన్ రైజర్స్ మ్యాచ్‌కు గుజరాత్ స్పెషల్ జెర్సీ.. ఎందుకంటే..?




ఐపీఎల్ లో భాగంగా మే 16 న సన్ రైజర్స్ తో గుజరాత్ టైటాన్స్ తలపడనుంది. హైదరాబాద్ లోని ఉప్పల్ ఈ మ్యాచ్ కు ఆతిధ్యమిస్తుంది. ప్లే ఆఫ్ కు వెళ్లాలంటే ఈ మ్యాచ్ ఇరు జట్లకు కీలకం. ప్లే ఆఫ్ రేస్ లో సన్ రైజర్స్ ముందు వరుసలో ఉంటే.. గుజరాత్ వెనకపడింది. ఈ మ్యాచ్ గెలిచి ప్లే ఆఫ్ బెర్త్ ను కన్ఫర్మ్ చేసుకోవాలని కమ్మిన్స్ సేన భావిస్తుంటే.. గెలిచి ప్లే ఆఫ్ రేస్ లో నిలవాలని గుజరాత్ భావిస్తుంది. ఈ మ్యాచ్‌లో గిల్ సేన సరికొత్త జెర్సీలో మైదానంలోకి దిగబోతుంది. ప్రస్తుతం గుజరాత్ కొత్త జెర్సీ క్రికెట్ అభిమానులను తెగ ఆకట్టుకుంటోంది. క్యాన్సర్ రోగులను ఆదుకునేందుకు ఇది తమ ప్రత్యేక ప్రచారమని తెలుస్తుంది. లావెండర్ రంగు జెర్సీలో గుజరాత్ ఆటగాళ్లు నేడు మ్యాచ్ ఆడబోతున్నారు. లావెండర్ సాధారణంగా అన్నవాహిక క్యాన్సర్‌కు రంగు. కానీ ఇప్పుడు ఇది అన్ని రకాల క్యాన్సర్‌లకు ఉపయోగిస్తున్నారు. లావెండర్ జెర్సీని ధరించి గతంలో ఢిల్లీ డేర్‌డేవిల్స్ జట్టు కూడా ఆడింది. 2015 సీజన్‌లో మాజీ భారత స్టార్ ఆల్‌రౌండర్ యువరాజ్ సింగ్ నేతృత్వంలో ఈ జెర్సీలో మ్యాచ్ ఆడింది. స్వయంగా క్యాన్సర్‌ను జయించిన యువరాజ్ సింగ్ చొరవతో ఢిల్లీ జట్టు లావెండర్ జెర్సీ ధరించి క్యాన్సర్‌పై ప్రచారం నిర్వహించింది. లీగ్ దశలో హోమ్ గ్రౌండ్‌లో చివరి మ్యాచ్ ఆడుతున్న గుజరాత్ టైటాన్స్.. సరికొత్త జెర్సీలో మెరిసింది.

## ముంబై జట్టులో ముదిరిన 'పాండ్యా' వివాదం.. తిలక్ వర్మతోనే మొదలు!



ఈ ఐపీఎల్ సీజన్ హార్దిక్ పాండ్యాకు ఏమాత్రం కలిసిరాలేదు. అసలు రోహిత్ శర్మ స్థానంలో ముంబై ఇండియన్స్ కెప్టెన్‌గా అతడిని నియమించినప్పటి నుంచే విమర్శలు వస్తున్నాయి. ఐదు ఐపీఎల్ టైటిల్స్‌ని తెచ్చిపెట్టిన రోహిత్‌ని కాదని, పాండ్యాను కెప్టెన్‌గా ఎందుకు నియమించారంటూ అభిమానులు ట్రోల్స్ చేస్తూ వస్తున్నారు. ఇది చాలదన్నట్టు.. పాండ్యా అత్యంత పేలవంగా ప్రదర్శన కనబరచడం అతనికి మరింత మైనస్‌గా మారింది. కెప్టెన్‌గా, ఆటగాడిగా విఫలమవ్వడంతో.. అతనిపై మరింత వ్యతిరేకత పెరిగేలా చేసింది. ఇలాంటి తరుణంలో.. ముంబై జట్టులో ఉన్న అసంతృప్తులు బయటపడుతున్నాయి. ఓ ఆంగ్ల పత్రిక వెల్లడించిన కథనం ప్రకారం.. గతంలో మాదిరిగా ముంబై జట్టు డ్రెస్సింగ్ రూమ్‌లో ఇప్పుడు సందడి వాతావరణం ఏమాత్రం లేదని, హార్దిక్ పాండ్యా నాయకత్వం కూడా ఇబ్బందికరంగా ఉందని కొందరు సీనియర్ ఆటగాళ్లు కోచింగ్ సిబ్బందికి ఫిర్యాదు చేశారట. రీసెంట్‌గా రోహిత్, సూర్య, బుమ్రా లాంటి సీనియర్లతో పాటు మరికొందరు జట్టు ఆటగాళ్లు.. కోచింగ్ సిబ్బందితో సమావేశం అయ్యారని తెలిసింది. ఈ క్రమంలోనే.. ఒక్కొక్కరు పాండ్యా కెప్టెన్సీ శైలిపై తమ అసంతృప్తులు వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. అంతేకాదండోయ్.. ఈ సీజన్‌లో అద్భుత ప్రదర్శన కనబరుస్తున్న తిలక్ వర్మ , హార్దిక్ మధ్య వాగ్వాదం కూడా చోటు చేసుకుందని సమాచారం. ఓ మ్యాచ్ ఓటమికి తనని తప్పు పట్టినట్టు పాండ్యా చేసిన వ్యాఖ్యలే అందుకు కారణమని తేలింది. ఇటీవల ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో.. ముంబై ఇండియన్స్ దాదాపు గెలుపు అంచుల దాకా వెళ్లి ఓటమి పాలైంది. ఆ మ్యాచ్‌లో తిలక్ వర్మనే హయ్యెస్ట్ స్కోరర్‌గా నిలిచాడు. కెప్టెన్ హార్దిక్‌తో పాటు ఇతర ఆటగాళ్లంతా ఆ మ్యాచ్‌లో విఫలమవ్వగా.. తిలక్ ఒక్కడే ఒంటరి పోరాటంతో జట్టుని నడిపించాడు. కానీ.. చివరికి మ్యాచ్ ఓడిపోవడంతో అతని పోరాటం వృథా అయ్యింది. అయితే.. తిలక్ ఆడిన తీరుని మెచ్చుకోవాల్సింది పోయి, మ్యాచ్ పరిస్థితిపై అతనికి అవగాహన లేకపోవడమే ఓటమికి కారణమని పాండ్యా వ్యాఖ్యానించాడు. అక్షర్ బౌలింగ్‌లో తిలక్ దూకుడుగా ఆడి ఉంటే బాగుండేదన్నాడు. దీంతో నొచ్చుకున్న తిలక్.. డ్రెస్సింగ్ రూమ్‌లో హార్దిక్‌ని నిలదీశాడని, అప్పుడు ఇద్దరి మధ్య వాగ్వాగం జరిగిందని వార్తలొచ్చాయి. మరోవైపు.. హార్దిక్ పాండ్యా నాయకత్వంతో జట్టు సభ్యులు ఏమాత్రం సంతృప్తిగా లేరనే వాదనలను బలం చేకూరిస్తూ ఓ అధికారి సంచలన వ్యాఖ్యలు చేశారు. రోహిత్ నాయకత్వంలో ముంబై జట్టు పదేళ్లు ఆడిందని.. అందుకే కొత్త మార్పుకు ఇంకా అలవాటు పడలేదని పేర్కొన్నారు. అయితే.. నాయకత్వ మార్పు జరిగినప్పుడు ఇలాంటి పరిణామాలు చోటు చేసుకోవడం సర్వసాధారణమేనని ఆయన చెప్పుకొచ్చాడు. దీన్ని బట్టి.. ముంబై జట్టులో లుకలుకలు ఉన్నాయన్న మాట నిజమేనని అర్థం చేసుకోవచ్చు.

## టీ20 ర్యాంకింగ్స్‌లో టాప్‌లో సూర్యకుమార్ యాదవ్..!



టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో బ్యాట్స్‌మెన్ ర్యాంకింగ్స్ లో భారత పేలుడు బ్యాట్స్‌మెన్ సూర్యకుమార్ యాదవ్ తన ఆధిపత్యాన్ని కొనసాగిస్తున్నాడు. బంగ్లాదేశ్ ఫాస్ట్ బౌలర్ తస్కిన్ అహ్మద్, స్పిన్నర్ మహేదీ హసన్ తాజా ఐసిసి పురుషుల టీ20 ర్యాంకింగ్స్‌లో గణనీయమైన స్థానాలను సాధించారు. టీ20 బ్యాట్స్‌మెన్‌లలో సూర్యకుమార్ 861 పాయింట్లతో అగ్రస్థానంలో కొనసాగుతుండగా, ఇంగ్లండ్ బ్యాట్స్‌మెన్ ఫిల్ సాల్ట్ 802 పాయింట్లతో రెండో స్థానంలో కొనసాగుతున్నాడు. ఐపీఎల్ 2024లో ముంబై ఇండియన్స్‌లో భాగమైన సూర్యకుమార్ యాదవ్ అద్భుతమైన ప్రదర్శనతో రాణిస్తున్నాడు. వరుసగా హాఫ్ సెంచరీ, సెంచరీలతో బౌలర్లను వణికిస్తున్నాడు. కాగా బంగ్లాదేశ్‌కు చెందిన అనుభవజ్ఞుడైన బ్యాట్స్‌మెన్ మహ్మదుల్లా అదే జాబితాలో రెండు స్థానాలు ఎగబాకి 81వ స్థానానికి చేరుకున్నాడు. జింబాబ్వేతో జరిగిన మూడు మ్యాచ్‌లలో తస్కిన్ కేవలం 8.83 సగటు సగటుతో ఆరు వికెట్లు పడగొట్టాడు. ఇప్పుడు టీ20 బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో ఆరు స్థానాలు ఎగబాకి 26వ స్థానానికి చేరుకున్నాడు. ఇది అతని కెరీర్‌లో అత్యధిక రేటింగ్. జింబాబ్వేతో జరిగిన రెండు మ్యాచ్‌ల్లో మూడు వికెట్లు పడగొట్టిన 29 ఏళ్ల మహేదీ కూడా అదే జాబితాలో ఆరు స్థానాలు ఎగబాకి 22వ స్థానానికి చేరుకున్నాడు. జింబాబ్వేకు చెందిన రైట్ ఆర్మ్ ఫాస్ట్ బౌలర్ బ్లెస్సింగ్ ముజారబానీ బంగ్లాదేశ్‌పై ఇప్పటివరకు నాలుగు వికెట్లు పడగొట్టడంతో టి20 బౌలర్ల జాబితాలో ఐదు స్థానాలు ఎగబాకి 69వ స్థానానికి చేరుకున్నాడు. కుడిచేతి వాటం బ్యాట్స్‌మెన్ తౌహీద్ హృదయ్ జింబాబ్వేపై 127 పరుగులు, రెండు అజేయ ఇన్నింగ్స్‌లతో టీ20ఐ ర్యాంకింగ్స్‌లో టాప్ 100 వెలుపల నుండి 90వ స్థానానికి చేరుకున్నాడు. ఇకపోతే ఐపీఎల్ తర్వాత జూన్ 1 నుంచి టీ20 ప్రపంచ కప్ ప్రారంభంకానుంది. ఈ టోర్నీలో ఈసారి 20 జట్టు తలపడుతున్నాయి. ఇప్పటికే అన్ని దేశాలు తమ జట్ల ఆటగాళ్లను ప్రకటించారు. ఐపీఎల్ తర్వాత అన్ని దేశాల జట్లు అమెరికా, వెస్టిండీస్ సంయుక్తంగా నిర్వహిస్తున్న టీ20 ప్రపంచ కప్ టోర్నీలో పాల్గొననున్నాయి.

## రైజర్స్.. మజాకా!

### లక్ష్యం166 (9.4 ఓవర్లలోనే ఛేదన)

### హెడ్, అభిషేక్ విధ్వంసం

### 10 వికెట్లతో లఖ్‌నవూపై ఘన విజయం



హైదరాబాద్: పవర్ హిట్టింగ్‌తో ప్రత్యర్థులకు వణుకు పుట్టిస్తున్న సన్‌రైజర్స్ హైదరాబాద్.. ఉప్పల్‌లో మరోసారి పరుగుల మోత మోగించింది. కీలక మ్యాచ్‌లో ఓపెనర్లు ట్రావిస్ హెడ్ (30 బంతుల్లో 8 ఫోర్లు, 8 సిక్స్‌లతో 89 నాటౌట్), అభిషేక్ శర్మ (28 బంతుల్లో 8 ఫోర్లు, 6 సిక్స్‌లతో 75 నాటౌట్) ఊచకోతతో.. 166 పరుగుల లక్ష్యాన్ని కేవలం 58 బంతుల్లోనే ఛేదించిన సన్‌రైజర్స్ ప్లేఆఫ్స్ అవకాశాలను మరింతగా మెరుగుపరచుకొంది. బుధవారం జరిగిన ఈ మ్యాచ్‌లో హైదరాబాద్ 10 వికెట్ల తేడాతో లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ (ఎల్ఎసజీ)ను మట్టికరిపించింది. తొలుత లఖ్‌నవూ నిర్ణీత 20 ఓవర్లలో 165/4 స్కోరు చేసింది. ఆయుష్ బదోని (30 బంతుల్లో 9 ఫోర్లతో 55 నాటౌట్), నికోలస్ పూరన్ (26 బంతుల్లో 6 ఫోర్లు, సిక్స్‌తో 48 నాటౌట్), కెప్టెన్ కేఎల్ రాహుల్ (29) రాణించారు. పొదుపుగా బౌలింగ్ చేసిన భువనేశ్వర్ (4-0-12-2) రెండు వికెట్లు పడగొట్టాడు. లక్ష్య ఛేదనలో సన్‌రైజర్స్ 9.4 ఓవర్లలో వికెట్ కోల్పోకుండా 167 పరుగులు చేసి అలవోకగా నెగ్గింది. ఐపీఎల్‌లో లఖ్‌నవూపై ఆరెంజ్ ఆర్మీకి ఇదే తొలి గెలుపు కావడం విశేషం. మొత్తం 14 పాయింట్లతో సన్‌రైజర్స్ మూడో స్థానానికి దూసుకెళ్లింది. హెడ్‌కు 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' దక్కింది. వికెట్ పడకుండా..: ఛేదనలో హెడ్, అభిషేక్ పోటీపడి మరీ షాట్లు ఆడడంతో.. వార్ వన్‌సైడ్ అయింది. లఖ్‌నవూ బౌలర్లపై నిర్దాక్షిణ్యంగా విరుచుకుపడిన వీరు.. ఫోర్లు, సిక్స్‌లతో స్టేడియాన్ని హోరెత్తించారు. దీంతో హైదరాబాద్ 62 బంతులు మిగిలుండగానే విజయాన్ని అందుకొంది. రెండో ఓవర్‌లో యశ్ బౌలింగ్‌లో అభిషేక్ నాలుగు ఫోర్లతో విధ్వంసానికి తెరతీయగా.. ఆ తర్వాతి ఓవర్‌లో హెడ్ 6,4,6,6తో ఏకంగా 22 పరుగులు పిండుకొన్నాడు. బిష్ణోయ్ బౌలింగ్‌లో అభిషేక్ సిక్స్ బాదగా.. హెడ్ 4,6తో జోరు చూపాడు. ఇక, 5వ ఓవర్‌లో నవీనుల్ బౌలింగ్‌లో శివాలెత్తిన హెడ్ సిక్స్, 4 ఫోర్లతో 23 పరుగులు రాబట్టాడు. ఈ క్రమంలో 16 బంతుల్లోనే అర్ధ శతకం పూర్తి చేసుకొన్నాడు. శర్మ కూడా మరో రెండు సిక్స్‌లు బాదడంతో.. పవర్‌ప్లేలో సన్‌రైజర్స్ 107/0తో పటిష్ట స్థితిలో నిలిచింది. మధ్య ఓవర్లలో కూడా వీరిద్దరూ ఎడాపెడా షాట్లతో విరుచుకుపడడంతో లఖ్‌నవూ బౌలర్లకు దిక్కుతోచలేదు. సిక్స్‌తో అభిషేక్ కూడా హాఫ్ సెంచరీ పూర్తి చేసుకోగా.. 9వ ఓవర్‌లోనే టీమ్ స్కోరు 150 దాటింది. అదే జోరులో శర్మ భారీ సిక్స్‌తో మ్యాచ్‌ను ముగించాడు. ఆదుకొన్న బదోని-పూరన్: సన్‌రైజర్స్ బౌలర్ల దెబ్బకు టాపార్డర్ విఫలమైనా.. ఆయుష్ బదోని ధనాధన్ అర్ధ శతకంతో లఖ్‌నవూ మెరుగ్గానే ముగించింది. పూరన్‌తో కలసి డెత్ ఓవర్లలో చెలరేగిన బదోని.. ఐదో వికెట్‌కు 52 బంతుల్లో 99 పరుగుల అభేద్య భాగస్వామ్యంతో జట్టుకు పోరాడగలిగే స్కోరును అందించాడు. పవర్‌ప్లేలోనే ఓపెనర్ డికాక్ (2), స్టొయినిస్ (3)ను భువనేశ్వర్ అవుట్ చేయడంతో.. లఖ్‌నవూ స్కోరు నత్తనడకన సాగింది. హైదరాబాద్ ఫీల్డర్లు కూడా బౌలర్లకు చక్కని సహకారం అందించారు. బౌండ్రీ రోప్ వద్ద నితీష్ అందుకొన్న అద్భుత క్యాచ్‌తో డికాక్ వెనుదిరగగా.. సన్వీర్ సింగ్ డైవింగ్ క్యాచ్‌తో స్టొయినిస్ పెవిలియన్ చేరాడు. దీంతో తొలి ఆరు ఓవర్లు ముగిసేసరికి లఖ్‌నవూ 27/2తో ఈ సీజన్‌లోనే అత్యల్ప పవర్‌ప్లే స్కోరు నమోదు చేసింది. అయితే, కెప్టెన్ రాహుల్‌కు జత కలసిన క్రునాల్ పాండ్యా (24) రెండో వికెట్‌కు 36 పరుగుల భాగస్వామ్యంతో ఆదుకొనే ప్రయత్నం చేశాడు. 8వ ఓవర్‌లో ఉనాద్కట్ బౌలింగ్‌లో రెండు వరుస సిక్స్‌లు బాదిన క్రునాల్.. స్తబ్ధుగా ఉన్న స్కోరు బోర్డులో ఊపుతెచ్చాడు. మరోవైపు ఫోర్‌తో గేర్ మార్చేందుకు యత్నిస్తున్న రాహుల్‌ను కమిన్స్ పెవిలియన్ చేర్చి దెబ్బకొట్టాడు. ఎదురుదాడి చేస్తున్న క్రునాల్‌ను కమిన్స్ రనౌట్ చేయడంతో 11.2 ఓవర్లలో లఖ్‌నవూ 66/4తో కష్టాల్లో పడింది. ఈ దశలో పూరన్, బదోని పరిస్థితిని చక్కదిద్దే బాధ్యత తీసుకొన్నారు. నటరాజన్ వేసిన 14వ ఓవర్‌లో మూడు ఫోర్లు కొట్టిన బదోని 17 పరుగులు రాబట్టాడు. ఆ తర్వాతి ఓవర్‌లో విజయ్‌కాంత్ బౌలింగ్‌లో పూరన్ సిక్స్‌తో బ్యాట్‌కు పని చెప్పడంతో టీమ్ స్కోరు సెంచరీ మార్క్ దాటింది. ఇక, డెత్ ఓవర్లలో వీరిద్దరూ జోరు పెంచారు. 19వ ఓవర్‌లో బదోని 2 ఫోర్లతో ఫిఫ్టీ పూర్తి చేసుకోగా.. చివరో ఓవర్‌లో పూరన్ మూడు బౌండ్రీలతో టీమ్ స్కోరును 160 మార్క్ దాటించాడు.



### స్కోరుబోర్డు

లఖ్‌నవూ: రాహుల్ (సి) నటరాజన్ (బి) కమిన్స్ 29, డికాక్ (సి) నితీశ్ (బి) భువనేశ్వర్ 2, స్టొయినిస్ (సి) సన్వీర్ (బి) భువనేశ్వర్ 3, క్రునాల్ (రనౌట్) 24, పూరన్ (నాటౌట్) 48, బదోని (నాటౌట్) 55, ఎక్స్‌ట్రాలు: 4బీ మొత్తం: 20 ఓవర్లలో 165/4బీ వికెట్ల పతనం: 1-13, 2-21, 3-57, 4-66బీ బౌలింగ్: భువనేశ్వర్ 4-0-12-2, కమిన్స్ 4-0-47-1, షాబాజ్ 2-0-9-0, విజయ్‌కాంత్ 4-0-27-0, ఉనాద్కట్ 2-0-19-0, నటరాజన్ 4-0-50-0.

సన్‌రైజర్స్: అభిషేక్ (నాటౌట్) 75, హెడ్ (నాటౌట్) 89, ఎక్స్‌ట్రాలు: 3బీ మొత్తం: 9.4 ఓవర్లలో 167/0బీ బౌలింగ్: కృష్ణప్ప 2-0-29-0, యశ్ ఠాకూర్ 2.4-0-47-0, రవి బిష్ణోయ్ 2-0-34-0, నవీనుల్ 2-0-37-0, బదోని 1-0-19-0.

### పాయింట్ల పట్టిక

| జట్టు | ఆ | గె | ఓ | ఫ.తే | పా | నె.రరే |
|---|---|---|---|---|---|---|
| కోల్‌కతా | 11 | 8 | 3 | 0 | 16 | 1.453 |
| రాజస్థాన్ | 11 | 8 | 3 | 0 | 16 | 0.476 |
| హైదరాబాద్ | 12 | 7 | 5 | 0 | 14 | 0.406 |
| చెన్నై | 11 | 6 | 5 | 0 | 12 | 0.700 |
| ఢిల్లీ | 12 | 6 | 6 | 0 | 12 | -0.316 |
| లఖ్‌నవూ | 12 | 6 | 6 | 0 | 12 | -0.769 |
| బెంగళూరు | 11 | 4 | 7 | 0 | 8 | -0.049 |
| పంజాబ్ | 11 | 4 | 7 | 0 | 8 | -0.187 |
| ముంబై | 12 | 4 | 8 | 0 | 8 | -0.212 |
| గుజరాత్ | 11 | 4 | 7 | 0 | 8 | -1.320 |

1 ఐపీఎల్‌లో ఇదే అత్యంత వేగవంతమైన ఛేదన మిగిలి ఉన్న బంతుల (62) పరంగా ఐపీఎల్‌లో ఇదే అత్యధిక విజయం. 2022లో పంజాబ్‌పై ఢిల్లీ 57 బంతులుండగానే గెలిచింది. సన్‌రైజర్స్ చేసిన 167 పరుగులే ఐపీఎల్‌లో ఏ జట్టుకైనా తొలి 10 ఓవర్లలో అత్యధిక స్కోరు. ఈ సీజన్‌లోనే హైదరాబాద్ .. ఢిల్లీపై 158/4, ముంబైపై 148/2 స్కోర్లు చేసింది. 2 పవర్‌ప్లేలో అత్యధిక అర్ధ శతకాలు బాదిన రెండో బ్యాటర్‌గా హెడ్ (4). 6 హాఫ్ సెంచరీలతో వార్నర్ టాప్‌లో ఉన్నాడు.